అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్



8 పేజీలు | శనివారం 8 మార్చి 2025 | www.navatelangana.com



3వ పేజీలో...

మహిళ సాధికారతే లక్ష్యంగా

ప్రభుత్వం కృషి

- భూగర్భం నుండి అంతరిక్ష రంగం వరకు
- అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి
- మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, సమాన వేతనాలు ఉండాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నా ప్రజాసేవకు

మా నాన్నే స్ఫూర్తి

6వ పేజీలో...

- జనగామ జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూప







మహిళ సాధికారతే లక్ష్యం

6వ పేజీలో...

- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం
- మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలి
- మహిళా శక్తి అభ్యున్నతికి ప్రభుత్వం శ్రీకారం
- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

స్వయంకృషితో ముందుకు సాగాలి

మహిళలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదిగినప్పుడే సమాజానికి ఆదర్శం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

6వ పేజీలో...



స్వావలంబన దిశగా మహిళా మణులు

స్వశక్తితో ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పాటు


అన్ని రంగాల్లో ఎదుగుటకు 33 శాతం రిజర్వేషన్

మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం చేయూత

చైతన్య దీపికలుగా మహిళా సంఘాలు

నవతెలంగాణ-వరంగల్

ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు స్వావలంబనా దిశగా అన్ని రంగాల్లో తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొనుటలో ముందంజలో ఉండడం విశేషం. గతం నుండి స్త్రీలు ఇంటికే పరిమితమైన సందర్భాల్లో ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధి ఉద్యోగ, సామాజిక పారిశ్రామిక రంగాల్లో చైతన్య దీపికలుగా ఆదర్శ ప్రాయులుగా సమాజంలో నిలుస్తున్నారు. వీరికి తోడుగా ప్రభుత్వం కూడా చేయూతను అందించే దిశగా ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఉద్యోగ అవకాశాలలో 33శాతం రిజర్వేషన్లు,మహిళలు పారిశ్రా మికంగా అభివృద్ధి చెందే దిశగా మహిళలు సత్తాను చాటుతూ వివిధ విభాగాల్లో ఉపాధిని పొందుతున్నారు. తమ కాళ్లపై తాము నిలబడే శక్తిగా ప్రస్తుత సమాజంలో మగవారికి దీటుగా అన్ని విషయాలలో సమానంగా ముందుకు దూసుకుపోతుండడం గమనార్హం. మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుటకు ప్రభుత్వం రుణాలు అందజేసి పారిశ్రామిక రంగంలో అభివృద్ధి అయ్యేందుకు దోహదా పడుతుంది. అమ్మ ఆదర్శ కమిటీల్లో కూడా చైర్మన్‌లుగా మహిళలే ప్రభుత్వ పాఠశాలకు అండదండలుగా నిర్వహిస్తుండడం కూడా మహిళా సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో కూడా మహిళలు అన్నిట్లో పోటీ పడుతుండడం సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో కూడా తన సత్తాను చాటుతుండడం మహిళల అభ్యున్నతికి సోపానాలుగా నిలుస్తున్నాయి.



ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలి



మహిళలు ధైర్యంగా, డైనమిక్‌గా ఉండాలి. విజయానికి షార్ట్‌కట్స్ లేవు. తెలివితేటల జాగ్రత్తగా వాడుకోవాలి. విజయ పథాన్ని ఎంజాయ్ చేయాలి. మహిళలు ఎంత స్థాయికి ఎదిగిన తల్లితండ్రులను మరువవద్దు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారతీయ యువత ఉంది. భారతీయ సంప్రదాయాలను, కట్టుబాట్లను గౌరవించాలి.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

విజయం మానసిక స్థితి



మహిళలు ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపడం అవసరం. అన్ని రంగాలలో చొరవ చూపి అభివృద్ధి చెందాలి. పోలీస్ శిక్షణలో మహిళా కాని స్టేబుల్స్‌కు సమస్య ఎదురై నప్పుడు ధైర్యంగా ఉండి సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచించాలని, మానసికంగా కృంగి పోవద్దని చెప్పుతాం. మానసిక స్థితి బాగున్నపుడే విజయం వరిస్తది. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

: (పోలీస్ కళాశాల ప్రిన్సిపల్ పూజ)

మహిళలు పారి శ్రమికంగా ఎదగాలి



వరంగల్ మహ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందే దిశగా ముందుకు తీసుకవెళ్తున్నాం. మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుని ఉపాది పొందుటకు మహిళా శక్తి గ్రూప్ యూనిట్ లు వ్యక్తిగత యూనిట్‌ల ఏర్పాటుకు సంబంధించి ప్రతి సిఒ-7 గ్రూప్ యూనిట్‌లను 20 వ్యక్తిగత యూనిట్ లను ఏర్పాటు చేయడంతో పాటు గ్రూప్ యూనిట్‌ల ఏర్పాటుకు రూ.20లక్షల రుణం వ్యక్తిగత యూనిట్ లకు రూ. 5-7 లక్షల వరకు రుణం అందజేసేలా ప్రయత్నం చేస్తున్నాం. స్వచ్ఛ సర్వేక్షన్ 2024కు సంబంధించి సిటీ జన్ ఫీడ్ బ్యాక్ అంశంలో ఎస్‌హెచ్‌జీలను భాగస్వాములను చేసి వారి అభిప్రాయాలు తీసుకుంటున్నాం.

(బల్దియా కమిషనర్ అశ్విని తానాజి వాకడే)

'ఓ మగువా! నీ త్యాగం మరువలేనిది'

ప్రపంచాన్ని సుందరంగా మార్చే స్ఫూర్తి నువ్వే, ఓ మగువా! నీ త్యాగం, నీ ప్రేమ, నీ తపన అసమానమైనవి. ప్రతి ఏడాది మార్చి 8న జరుపుకునే మహిళా దినోత్సవం కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదుబీ అది నీ గొప్పతనాన్ని గౌరవించే ఓ సందర్భం..

నీ త్యాగం... మరువలేనిది

అమ్మగా, భార్యగా, చెల్లిగా, కూతురుగా నువ్వు పోషించే ప్రతి పాత్ర వెనుక నీ అంతులేని త్యాగం ఉంటుంది, ఓ తల్లి తన పిల్లల కోసం రాత్రింబవళ్లు కష్ట పడుతుంది, ఓ భార్య కుటుంబాన్ని ఏకతాటిపై నిలపడానికి ఎల్లవేళలా కష్ట చేస్తుంది,ఓ చెల్లి అన్న దమ్ములకు తోడుగా నిలుస్తుంది, ఇలా ప్రతి ఒక్క రూపంలో నువ్వు సమాజానికి వెలకట్టలేని సేవ అందిస్తావు.



విద్య, ఉద్యోగాల్లో నువ్వు ముందుండాలి:

ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మహిళలు అవకాశాల కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. కానీ, నువ్వు నిన్నటి పరిస్థితులకు తలొగ్గకుండా, నేటి సమాజాన్ని మారుస్తూ ముందుకు సాగుతున్నావు. నిస్సహాయతలోనూ ధైర్యాన్ని చూపిస్తున్నావు. విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో దూసుకుపోతున్నావు. నువ్వు సాధిస్తున్న విజయాలు నీ కష్టికి నిదర్శనం.

సమాజంలో మార్పుకు నువ్వే కేంద్రబిందువు:

ఓ మగువా! నువ్వు మార్పును సృష్టించగలవు. నీ మాటలకు ఆ శక్తి ఉంది. నీ ఆలోచనలకు చైతన్యం ఉంది. సమానత్వం కోసం పోరాడే ధైర్యం నీలో ఉంది. కుటుంబంలో నువ్వు మార్పు తీసుకురాగలిగితే, సమాజాన్ని కూడా మార్చగలవు.

మహిళా దినోత్సవ సందేశం

ఈ మహిళా దినోత్సవం రోజు, నీ త్యాగాన్ని గౌరవిద్దాం,

సమానత్వం, గౌరవం, స్వేచ్ఛతో నిండి ఉన్న సమాజం కోసం కష్టి చేద్దాం. ఈ ప్రపంచాన్ని మరింత అందంగా తీర్చిదిద్దే నువ్వు ఎప్పటికీ వెలుగుగా నిలువాలి, అన్నిట్లో గెలవాలి.

"ఆత్మవిశ్వాసమే నీ ఆయుధం, సంకల్ప బలమే నీ గమ్యం!

ఆత్మగౌరవంతో నువ్వు వేసే ప్రతీ అడుగు నవ భారత నిర్మాణానికి నాంది కావాలి..

హ్యాపీ ఉమెన్స్ డే!

జి.అజయ్ కుమార్, కాలమిస్ట్

సవాళ్లను ఎదుర్కొంటూ ఎదగాలి

నవతెలంగాణ-నయీంనగర్

నేటి సమాజంలో మహిళలు పురుషులకు సమా నంగా అన్ని రంగాలను అభివృద్ధి సాధించడం జరుగుతుందని ప్రభుత్వ పింగిలి మహిళా కళాశాల లో మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ రేణుక అన్నారు. ఆమె మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నవతెలంగాణతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. నేను ఎదుర్కొన్న ప్రతి సవాలు ఎదగడానికి ఒక అవకాశం అని, ప్రతి విజయం అడ్డంకులను ఛేదించడానికి ఒక అడుగు అని గ్రహించి ముందు అడుగు వేసాను. దానికి ఫలితంగానే, విద్యా రంగంలో నేను చేసిన కృషికి ఫలితంగా అకాడెమిక్ ఎక్సలెన్స్ అవార్డు-2025, అంతర్జాతీయ పరిశోధక పురస్కారం-2025, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2023 లను పొందాను. విద్యార్థులు ఎల్లప్పుడూ వారి సామర్థ్యాన్ని విశ్వసించేలా ప్రేరేపించడం , శక్తివంతంగా చేయడం, పరిశోధన, బోధన, మార్గదర్శకత్వం ద్వారా, మహిళలు సమాజాన్ని నడిపించడానికి, ఆవిష్కరణలు చేయడానికి , సమాజాన్ని మార్చడానికి ప్రోత్సహించబడే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తాను అని అన్నారు.



అనాథ వృద్ధులకు ఆదర్శం యాకూబి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో వందల మందికి సేవలందిస్తున్న యాకూబ్ సేవలు అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆమె వృద్ధులను చేరదీసి వారికి సేవలందిస్తున్న తీరు చెప్పలేదని యాకూబీ సేవలను పలువురు అభినందిస్తున్నారు.

2007లో తన భర్త ఎండి చోటే పంజాబ్‌కు వెళ్లిన క్రమంలో అక్కడ అనాథ వృద్ధులకు సేవలందిస్తున్న తీరును చూసి ఆకర్షితులై అక్కడి సేవలకు మంత్రముగ్ధుడయ్యాడు. ఓ వృద్ధుడు రిక్షా తొక్కుకుంటూ కొంతమంది వృద్ధులకు నిత్యం ఆదుకుంటున్న ఆ తీరును చూసి చలించిపోయాడు. ఎండి చోటు పంజాబ్ వెళ్లి వచ్చిన అనంతరం తన భార్యతో పంజాబ్ విషయాలను చర్చించాడు. చెప్పిన దానికంటే రెట్టింపు స్థాయిలో ప్రేమానురాగాలతో అనాథలను అక్కున చేర్చుకుని ఊహించని





దానికన్నా ఎక్కువ సంఖ్యలో రెట్టింపులో సేవ మార్గంలో పని చేసి పలువురి మన్ననలు పొందారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ఎండి చోటు 1994లో దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన యాకూబీని వివాహం చేసుకున్నారు. వృద్ధులకు సేవలిందస్తూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ మంత్రులు, ఎమ్మెల్యేలతో అనేక ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

సహృదయ సేవా కార్యక్రమాన్ని ఇద్దరితో ప్రారంభించిన సేవా కార్యక్రమం నేడు 800మందితో 5బ్రాంచీల్లో వృద్ధులకు అందిస్తున్న సేవలు నేడు మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచాయి. జీవనోపాధి కోసం ప్రారంభించిన వాటర్ ప్లాంట్ ద్వారా వచ్చే ఆదారంతో వృద్ధులకు సేవా కారక్రమాలు నిర్వహించే వారు. సేవాకార్యక్రమాలు పెంచుతూ వచ్చారు.

కరోనా సమయంలో సేవలు

కరోనా సమయంలో అనేక మందిని దహన సంస్కారాలు దగ్గరుండి జరిపి మహిళ లోకానికి మార్పు సంపాదించారు. ఇలాంటి మహిళను ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ కుటుంబంలోని వృద్ధులకు సేవలు అందిస్తే ఎంతో బాగుంటుందని పలువురు అభినందిస్తున్నారు.

ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



మహిళలు తల్లిదండ్రుల వలే అత్తామామలను చూసుకోవాలి. ప్రతి ఇంటిలోని మహిళ తల్లిదండ్రుల మాదిరిగా అత్త మామను చూసుకోవాలి. పుట్టినరోజు ప్రేమానురాగాలతో పెరిగిన మహిళలు పెద్దయ్యాక కుటుంబ బాధ్యతలు పెరి గాయని తల్లిదండ్రులను అత్త మామలను చిన్న చూపు చూ డొద్దు. అనాథ వద్ధులుగా మిగిలి వారి బాధను చెప్పలేక ఎంతో మంది ఆదరణ లేక మధ్యంతరంగా కుమిలి పోతున్నారు.అలాంటి వృద్ధులు అనాథలకు మిగలకుండా ఉండేందుకు ప్రతి మహిళ కుటుంబంలో తల్లిదండ్రులు మాదిరిగా అత్తమామలను చూసుకోవాలి.

సహృదయ అనాథ ఆశ్రమ నిర్వాహకురాలు

ఎండి యాకుబి

మానవ సమాజానికి మూలం "మహిళ"

కాటాపూర్ (ఎంఎం) 7వ సెంటర్ అంగన్వాడీ టీచర్ సరిత



నవతెలంగాణ -తాడ్వాయి

మానవ సమాజానికి మూలం మహిళ అని, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని, మహిళా అంటే అమల కాదు సబల అని కాటాపూర్ అంగన్వాడీ 7వ సెంటర్ టీచర్, సరిత అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె "నవతెలంగాణ" తో మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివద్ధి సాధించడం జరుగుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి రంగంలోనూ మహిళలు పోటీగా దీటుగా ఎదిగి రాణించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో స్వయం సమద్ధి సాధించాలని, మగవారితో ఏమాత్రం తీసుకోకుండా పోటీ ఇవ్వాలని అన్నారు. మొదటిగా తన ప్రస్థానం గృహిణిగా ఇంటిని చక్క దిద్దుతూనే ఉన్నత చదువులు చదివి ఐసిడిఎస్ సంస్థలో బెస్ట్ అంగన్వాడీ టీచర్‌గా దినదినం అభివృద్ధి చెందుతున్నానని అన్నారు. నాకు 1995 లో వివాహం జరిగిందని, 16 సంవత్సరాల క్రితం నా భర్త నా కుమార్తె చిన్ననాడే మృతి చెందారని తెలిపారు. అప్పటినుండి ఒక బాధ్యతగా తీసుకొని ముందుకు సాగానని చెప్పారు. మొదట ఐకెపిలో 2022లో బుక్ కీపర్ గా విధులు నిర్వర్తించాలని ఆ తర్వాత సిఆర్పి గా చేశానని, అనంతరం "మారి" స్వచ్ఛంద సంస్థ లో కూడా విధులు నిర్వర్తించాను అన్నారు. 2010 లో ఐకెపి మండల సమైక్య అకౌంటెంట్గా విధులు చేశానన్నారు. అనంతరం ఇప్పటి రాష్ట్ర మంత్రి సీతక్క సహకారంతో పొందానని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు యూనియన్‌లో 2015లో సెక్టార్ లీడర్గా ఏగ్రీవంగా ఎన్నికయ్యాను అన్నారు. 2019లో మండల కోశాధికారిగా 2020 కిలో జిల్లా స్థాయి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఆదర్శ భావాలతో అంగన్వాడీ టీచర్లకు అండ్ హెల్పర్లకు, గ్రామంలోని పేదవారికి సాహసహకారాల అందిస్తూ పంచలంచలుగా జిల్లా కమిటీ సభ్యురాలుగా ఎదిగానని తెలిపారు. ముందు ముందు భవిష్యత్తులో మహిళలు అగ్ర భాగాన ఉండడం ఖాయమని ఆ దిశగా మహిళల్లోకం ఆలోచించి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని అన్నారు.

మహిళ సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

నవతెలంగాణ - ములుగు

అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచిందనీ, భూగర్భం నుండి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలన్నారు. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉందనీ,మహిళలు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఐఏఎస్లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలనీ,కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదనీ, ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలని,లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలన్నారు. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలనీ, లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం ఉంటుందనీ, శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు

భూగర్భం నుండి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి

మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, సమాన వేతనాలు ఉండాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ఉన్నాయన్నారు. వాటన్నిటినీ అధిగమించి మహిళలు ముందంజ వేస్తున్నారని, మహిళల ప్రతికూలతలను దష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలనీ, ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని, మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తామన్నారు. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉందనీ, మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయని,అని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందనీ అన్నారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నమని, అదానీ అంబానీలకి ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని అన్నారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామన్నారు. ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించామని, 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. 22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించామని, మహిళా తన కళ్ళ మీద తన నిలబడాలని, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో విమాత్మక శక్తిగా ఎదగాలన్నారు.రాజ్యాలు సొంతగా మహిళలు ఎదగాలని అన్నారు. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు, పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారని, మహిళా అభివద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుందని,వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కషిచేస్తున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలందరికీ మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ధైర్యంగా ముందుకు సాగాలి

కాటాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ పిడి(ఎస్ఏ) పులిచేరి విజయ



నవతెలంగాణ -తాడ్వాయి

మహిళలు పురుషుల కంటే ఎక్కడ తక్కువ కాదన్నా మనోధైర్యంతో ముందుకు సాగాలని కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ పులి చేరి విజయ అన్నారు. మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిల చదువు విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దు అన్నారు. అమ్మాయి విద్యావంతురాలి అయితే, భవిష్యత్తు తరాలకు భవితనిస్తుందన్నారు. అంతర్ రాష్ట్ర మహిళ దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తానన్న ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదు

సమాజ అభివద్ధిలో మహిళల పాత్ర కీలకం కావాలి : మాజీ జెడ్పి చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తానన్న ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదనీ,సమాజ అభివద్ధిలో మహిళల పాత్ర కీలకం కావాలని ములుగు మాజీ జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. అంతర్జాతీయ దినోత్సవం ను పురస్కరించుకొని నాగజ్యోతి నవతెలంగాణ తో మాట్లాడుతూ ఇప్పటి పరిస్థితుల్లో రాజకీయాల్లో మహిళలపై పెద్దగా వివక్షత లేకపోయినా మహిళలకు ప్రాధాన్యత తగ్గిందని ఇంకా పెరగాలని ఆమె అన్నారు.ప్రాధాన్యత పెరిగి ఉంటే 33 శాతం రిజర్వేషన్ కావాలనీ, దాన్ని ఆచరణ చేయాలని పోరాటాలు ఎందుకు చేస్తారన్నారు. నిజంగా కలిపించక పోవడం వల్లనే సమానంగా రాజకీయ అవకాశాలు ఉండకపోవడం వల్లనే కావాలి అని పోరాటం చేస్తున్నారన్నారు. మహిళలకు అన్నిటిలో సనమా అవకాశాలు, సమాన గౌరవం దక్కాలని అప్పుడే మహిళలు ఆర్థికంగా మగవాళ్ళ మీద ఆధారపడకుండా బ్రతికే విధంగా ఉంటారనీదే నా నా ఆలోచన అన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా కోటి మంది మహిళలను చేస్తామని వాగ్దానాన్ని అమలు చేయలేకపోతున్నారన్నారు.అమలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ ఆలోచన కూడా లేదని అన్నారు.మహిళలకు రక్షణ అసలు పట్టించుకోవడం లేదనీ, మన ములుగు జిల్లాలో అంగన్వాడి టీచర్ హత్య గాని, సిడిపిఓ ఆత్మహత్య ప్రయత్నాలు, ఒకరివేవో హత్య,



ఇంకొకరు ఏమో ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారని ఇవన్నీ చూస్తే మహిళలకు రక్షణ అనేది ఈ ప్రభుత్వంలో జరగడం లేదన్నారు.మహిళలు ముందుకి రావాలనీ మనకి ఏదైనా చేయగలిగే సత్తా ఉంటుందని దాన్ని మగవారి కంటే మంచిగా చేసే గుణం మహిళలకే ఉంటుందని, అన్ని రంగాలలో మహిళలు రాణించి మహిళలు ఇంకా మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె కోరారు.

మహిళా మణులకు వందనం

విద్య తోనే మహిళలకు అభివద్ధి సాధ్యం : జెడ్పీహెచ్ఎస్ కాటాపూర్ స్కూల్ అసిస్టెంట్ గుడిపాటి శ్రీదేవి



నవతెలంగాణ -తాడ్వాయి

విద్యుత్ని మహిళలు అభివద్ధి సాధ్యమవుతుందని సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే తప్పనిసరిగా ఉండటం చదువులు అవసరం అన్నారు. సమాజంలో మహిళల పట్ల దాడులు దౌర్జన్యాలు అధికంగా జరుగుతున్నాయని, అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా సమాజంలో మహిళలకు సమచి స్థానం కల్పించాలని అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం మర్యాదలు ఇవ్వాలి. మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. నేటి సమాజంలో ఆడపిల్ల బరువు కాదు బాధ్యతగా సష్టించుకుని సమాజంలో నేటి మహిళ మనల్ని పొందాలని ఆమె మహిళలను కోరారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలకు సమాన హక్కులు, అధికారం, అవకాశాలను కల్పించాలి

టీఎన్జీవోస్ యూనియన్, జిల్లా కార్యదర్శి, మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్య

నవతెలంగాణ - ములుగు

మహిళలకు సమాన హక్కులు, అధికారం, అవకాశాలను కల్పించాలనీ టీఎన్జీవోస్ యూనియన్, జిల్లా కార్యదర్శి, మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె నవతెలంగాణతో శుక్రవారం మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళలను గౌరవించే దినోత్సవం, ఒక మగవాడి విజయం వెనుక ఒక తల్లి, చెల్లి, అక్క, కూతురు...ఇలా ఎవరో ఒక స్త్రీమూర్తి ఉండే ఉంటారు. వారి త్యాగాలను గుర్తిస్తూ వారి శక్తిని రెండింతలు చేసేలా ప్రతి ఒక్కరూ సహకరించాలనీ అన్నారు. ఒక అమ్మాయికి స్వేచ్ఛను, మద్దతును ఇచ్చి చూడండి ఆమె ప్రపంచాన్ని జయించగలదని అన్నారు. స్త్రీలే సమాజానికి నిజమైన వాస్తు శిల్పులు ఇంటి నుండి ఆఫీసుల వరకు దేనినైనామహిళలు అందంగా నిర్మించగలరని, ధైర్యం, సంకల్పం, దయ మహిళలకు ఉన్న ఈ గుణాలేప్రపంచాన్ని



ప్రకాశవంతం చేస్తున్నాయన్నారు. మహిళను గౌరవించడం మనందరి బాధ్యత అని అన్నారు. అడ్డంకులను బద్దలు కొట్టికొత్త ఎత్తులను సాధించేందుకు అడుగు ముందుకే వెయ్యండి, ప్రపంచానికి మీలాంటి మహిళలే అవసరమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహకాలను కల్పించాలన్నారు. మహిళలు ధైర్యంగా స్వశక్తితో ఎదిగేలా వారిని ప్రోత్సహించాలి, ఇప్పటికే ప్రభుత్వాలు కొన్ని పథకాలు మహిళల కోసం అమలు చేస్తున్న ఇంకా కూడా కొత్త పథకాలు అమలు పరచాలనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి వారికి ఒక భరోసాన్ని కల్పిం చిందనీ అన్నారు. అలాగే మహిళా సంఘాల ద్వారా స్వశక్తి క్యాంటీన్లు ప్రారంభించిందనీ, తద్వారా వారికి ఆర్థిక లబ్ధి పొందేలా అవకాశాన్ని కల్పించిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పారిశ్రామిక రంగాలలో కూడా మహిళలకి ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మేడీ చైతన్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

జయహో మహిళ..మగవారికి ధీటుగా ఫలితాలు



నవతెలంగాణ-జనగామ



అన్యోన్యతకు ఆత్మీయల కలబోతకు ఆమె ఆకాన్, బెషజాలకు తావులేని మమకారం. కష్ట సుకాలకు ఒకేరకంగా స్పందించే స్థితి ప్రజ్ఞత స్త్రీమూర్తికే సొంతమైన ఆభరణాలు. తల్లిగా, చెల్లిగా, సహధర్మచారిగా మగువ పోషించే ప్రతిపాత్ర అనీర్వచనీయం ఆదునీక ప్రపంచం లోను నేనేమీ తీసిపోలేదు అన్నట్లుగా అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వ హిస్తూనే మరోవైపూ ఉద్యోగం చేసే మహిళలే అనుకుంటే అంతరించి పోతున్న కళలలో, ఆటలు, పాటలతో బిన్న రంగాలను సృజిస్తున్నారు. మహిళలాదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

మహిళల హక్కుల కోసం స్త్రీలంతా ఏకమై వందెళ్ల క్రితం జరగిన పోరాటం సాక్షిగా నేడు మహిళా దినోత్సవాన్ని నిర్వహిచుకుంటున్నాం. ఆనాటి మహిళలు రగిల్చిన స్పూర్తి ఎందరో మహిళల్లో ధైర్యాన్ని నింపింది. వందేళ్ల క్రితమే మహిళలు అనుకున్నది సాధించుకున్నారు. నేటి స్త్రీ విద్యా ఉద్యోగ. పరిశోదన ఒటేమిటి అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉన్నారు. అన్నింటిలో సత్తాచాటి తమ ఔన్నత్యాన్ని నిలుపుకుంటుంది. అయినా సమాజంలో సమాన గౌరవాన్ని, గుర్తింపును పొందలేక పోతున్నారు. పూర్వకాలంలో స్త్రీలు వంటగదికే పరిమితం అయ్యేవారు. బాల్యవివాహాలు, సతీసహగమనం వంటి ఆచారాలతో మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. రాజారాంమోహన్ రాయ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, విరేశలింఘం పంతులు తిదతరు మహానీయులు స్త్రీ అభ్యునతికి పాల్పడ్డారు. అంతేందుకు మొన్నటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచిత ఉద్యమాన్ని చూపించిన మల్లు స్వరాజ్యం ఇప్పటి తరానికి ఆదర్శప్రాయమే. అంతరిక్షం వరకు దూసుకపోయి తమ జీవితాన్ని జాతికి అంకితం చేసిన కల్పన చావ్లా, ఏ మూలలో చూసిన ఇలా ఏందరో మహిళలు తమ ఔనాత్యాన్ని చా టుతున్నారు. కానీ స్త్రీలు ఇంచ అభివృద్ధి ప్రగతి సాధించినప్పటికిని వారికి గౌరవం, ప్రత్యేక గుర్తింపు శూన్యం. ఇది ఇలా ఉంటే సమాజంలో రోజురోజుకుమహిళల పట్ల అన్యాయాలు, అక్రమాలు, యాసిడ్ దాడులు, అత్యాచారాలు, గృహహింస, కట్న పిచాచి, భ్రూణ హత్యల పేరిటా వారికి అభద్రత ఎదురవుతూనే ఉంది. విచిత్రం ఏమిటంటే రాజకీయాల్లో, వ్యాపార రంగాలలో, ఇంటాబయటా ఆమే శక్తి సామర్థ్యాలు గుర్తించినట్లుగానే ఉంటుంది. నిజానికి స్త్రీని తనకు అనువుగా విని యోగించుకోవడం తప్ప ఆమెకు సమాన హోదా ఇవ్వడం కాదు. ఇన్ని ఇబ్బందుల్లో స్త్రీ తను సమాజంలో వ్యక్తిగా నిలబడటానకి చేస్తున్న ప్రయత్నాలన్నీ బూడిదిలో పోసిన పన్నీరుగా అవుతుంది. సాంస్కృతి, సాంప్రదాయాల పేరిట మహిళను చట్రల్లో పట్టి బంధిస్తున్నారు. నిజానికి మహిళలకు పురుషాధిక్య సమాజంలో రోజు రోజుకు నమ్మకాలు పోతున్నాయి. చారిత్రక నేపథ్యం మహిళా దినోత్సవానికి రోమాంచితం, ఉత్తేజభరితమైన నేపథ్యం ఉంది 1857లో అమెరికాలోని న్యూయార్క్‌లో వస్త్ర పరిశ్రమల్లో పని చేసి మహిళలు పని గంటల కుదింపు, యాజమాన్యం వేధింపులకు స్వస్తి కనీసవేతనం అమలు ఒటు హక్కు కొరకు ఉద్యమించారు. మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో జరుపుకోవాలని ప్రతిపాదించారు.




























ఆడపిల్లలను రాణి రుద్రమాదేవిల పెంచాలి









వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద

నవతెలంగాణ-వరంగల్


మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీ-పురుషులు ఇద్దరు బండి చక్రాల్లాంటి వారాని మహిళలు సెన్సిటివ్ కాదని రాణిరుద్రమలో ఇంట్లో ,కార్యాలయ విధి నిర్వహణలో నిబంద్దత గా ఉంటారని అన్నారు. మహిళలు అనగానే సానుభూతి,త్యాగాలకు ప్రతీక ఒకప్పటి మాట ప్రస్తుతం కొన్ని సమయాలలో కటినత్వాన్ని ప్రదర్శించక తప్పదని కలెక్టర్ అన్నారు. గృహిణి ఆరోగ్యంగా ఉంటే కుంటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.అమ్మాయిలను పెంచే విధానంలో తల్లిదండ్రులు సెన్సిటివ్ అలవాటు చేయడం వలన అమ్మాయిలు సెన్సిటివ్ గా మారుతున్నారు... అలా కాకుండా వారిని ధైర్యం, ఆత్మస్థైర్యం కలబోసి రాణి రుద్రమలా పెంచాలని అన్నారు. వరంగల్ టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనావయితీప్రకారం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసినందుకు మహిళా ఉద్యోగ మణులందరికి కతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా లోని మహిళా ఉద్యోగినులు వత్తి పరంగా ఏమైనా సమస్యలు ఉన్న టీఎన్జీవోస్ సంఘంఎల్లప్పుడూ అండగా ఉంటుందని,తమ వంతు బాధ్యత గా సమస్య పరిష్కారానికి కషి చేస్తానని, అదేవిధంగా రాష్టంలో ఎక్కడా లేని విధంగా కేవలం వరంగల్ జిల్లా లోనే కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో సహా దాదాపూ 90శాతం మంది జిల్లా అధికారులు మహిళలే కావడం జిల్లాకు గర్వ కారణం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, అసోసియేట్ అధ్యక్షులు హేమ నాయక్, సిటీ అధ్యక్షులు శంకషి రాజేష్, జిల్లా మహిళా నాయకులు రమాదేవి, తిరుమల, రజిత, సునీత నాయర్, ప్రియాంక, మేఘన, అన్నపూర్ణ, మానస, శ్వేత, కష్ణవేణి, కవిత, జిల్లా ఉపాధక్షులు రాజు, వెలిశాల రాజు, దుర్గారావు, నీలిమ, భవాని, భాగ్య జీనత్, ఉష, మంజుల, కవిత పాల్గొన్నారు.


మహిళ సాధికారతే లక్ష్యం

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం
మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలి
మహిళా శక్తి అభ్యున్నతికి ప్రభుత్వం శ్రీకారం
మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

మహిళ సాధికారతే లక్ష్యంగా మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు స్వయం సహాయక గ్రూపులను ప్రోత్సహిస్తూ, లక్షల్లో వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనలో కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు. మహిళలను 100శాతం అభివద్ధి చేయాలన్నదే తమ ముందున్న లక్ష్యమన్నారు. మహిళల అభ్యున్నతి కోసం, ఉపాధి అవకాశాల కోసం సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు నేర్చుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. మహిళలపై ఆర్థిక భారం పడకూడదనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్టిందని, గ్యాస్ సబ్సిడీని అందిస్తుందని, గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ను అందిస్తూ మహాలక్ష్మి పథకానికి వన్నె తెచ్చి దేశానికి ఆదర్శంగా మహిళా పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మహిళలు సమాజానికే ఆదర్శం కావాలన్నారు. మహిళలు లేనిదే సమాజం అభివద్ధి చెందదని, మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఎవరెస్టు శిఖరాన్ని తాకినప్పుడే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సార్థకత ఉంటుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యువతురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు చైతన్యం కావలసిన సమయం అవసరమని, ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళల అభ్యున్నతికి దోహదపడాలని ఆకాంక్షించారు. పురుషులతో సమానంగా మహిళలు సమాజంలో అభివృద్ధికి, స్వయం ఉపాధి రంగాలకు బీజం వేయాలని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకూడదని చట్టసభల్లో ప్రాతినిధ్యాన్ని వహిస్తూ మహిళల పక్షాన జవాబుదారీగా ఉండాలన్నారు. నామినేటెడ్ పదవుల భర్తీలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పాలకుర్తి, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లుగా మహిళలను నియమించి మహిళ సమాజానికి స్ఫూర్తినిచ్చామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు పాలకుర్తిలో మహిళల విజయ మేనని స్పష్టం చేశారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యపడుతుందని మహిళలు గర్వంగా చెప్పుకునే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజక వర్గం లో మహిళా అభ్యున్నతి కోసం కషి చేస్తున్నామని, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత





ఇస్తున్నామన్నారు. రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, సమ్మక్క సారలమ్మ పౌరుషాలను పునికి పుచ్చుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళలను ఉపాధి రంగాల్లో చైతన్యం చేసి సమాజానికే మహిళలు ఆదర్శంగా ఉన్నారనే లక్ష్యసాధన కోసం అహర్నిశలు కషి చేస్తున్నానని తెలిపారు.

నా ప్రజాసేవకు మా నాన్నే స్ఫూర్తి

జనగామ జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూప

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మహిళా దినోత్సవం అనగానే అందరూ మహిళల గురించి, వారు సాధించిన విజయాల గురించి చెబుతూ ఉంటారు. కానీ నేను మాత్రం నా ఎదుగుదలలో ప్రతి క్షణం వెన్నంటి ప్రోత్సహించిన మా నాన్న గురించే చెబుతాను. నేను ఇలా ప్రజలకు సేవ చేస్తున్నాను అంటే ఆయనే స్ఫూర్తి అని జనగామ జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూప వివరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాటల్లోనే...

మా నాన్న నాగపురి రాజలింగం గౌడ్ 1999లో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో చేర్యాల ఎం.ఎల్.ఏ.గా గెలిచే వరకు మాది సామాన్య రైతు కుటుంబం. ఐదుగురిలో నేను మూడో సంతానం. చదువులో చురుకుగా ఉండడంతో నన్ను నాన్న మొదటి నుండి ప్రోత్సహిస్తానే ఉండేవాడు. హసన్పర్తిలోని బాలికల గురుకుల పాఠశాలలో నా స్కూల్ ఎడ్యుకేషన్ అయింది. ఎం ఎస్ సి (కెమిస్ట్రీ)తో పాటు బీఈడీ చేయడంతో 21 ఏళ్ల వయసులోనే 1998 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాను. మా నాన్నకేమో సివిల్స్ సాధించాలని ఆ దిశలో ప్రోత్సహించేవారు. ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూనే గ్రూప్ 2 ఎంపిక కావడంతో ముందుగా ఈవో పి.ఆర్%డ%ఆర్.డి ఉద్యోగం పొందాను. అంతకుముందు 2007లో గ్రూప్-1 నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా ఇంటర్వ్యూకు అటెండ్ అయ్యాను. 1:2 కట్ ఆఫ్ మార్కులతో గ్రూప్-1 కొద్దిలో చేజారిపోయింది. ఉద్యోగంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇప్పుడు జిల్లా అధికారిగా నాన్న కోరిక నెరవేర్చాను.



మహిళలు సాధించలేనిదేదీ లేదు : ఆడ-మగ అనే తేడా ఇప్పుడు పెద్దగా ఎవరూ పట్టించుకోవడం లేదు. అది లింగ భేదం మాత్రమే.అసాధ్యాలను సుసాధ్యాలుగా చేస్తూ అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారు. సాంకేతిక రంగంలో, వైద్యరంగంలో, చివరకు మిలటరీలో సైన్యాధ్యక్షురాళుగా కూడా తమ ప్రతిభను చూపెడుతున్నారు. జనగామ జిల్లాలో దాదాపు 70 మంది గ్రామ కార్యదర్శులు మహిళలే ఉన్నారు. వారంతా ఇంటి పని తీర్చుకొని ఉదయం 9 గంటలకే గ్రామపంచాయతీలో హాజరవుతున్నారు. వారు పనిచేస్తూ ఉన్న చోట 100% పన్నుల వసూలు చేసి ఇతరులకు ఆదర్శంగా నిలబడ్డారు. ప్రకతి పరంగా ఆడ మగ అనేది లింగ బేధం మాత్రమే. పురుషులకు శారీరక బలం కాస్త ఎక్కువగా ఉండొచ్చు కానీ బుద్ధి బలం మాత్రం మహిళలకే సొంతం. నిర్ణయాధికారం పురుషుల నుండి మహిళలకు ఎప్పుడో బదిలీ అయిపోయింది.



ఉపాధి హామీ పనుల్లో మహిళలదే పై చేయి

పురుషులతో సమానంగా ఉపాధి పనులు
మహిళల స్ఫూర్తికి ఉపాధి పనులు ఆదర్శం
ఏపీవో మంజుల

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పనుల్లో మహిళలే అధికంగా పాల్గొంటున్నారని ఏపీవో అంబాల మంజుల తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్క రించుకొని మహిళలకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంజుల మాటా్లడుతూ ఉపాధి హామీ పనుల వేతనంలో ప్రభుత్వాలు పురుషులకు, మహిళలకు సమాన వేతనం అందిస్తున్నప్పటికీ మహిళలు పురుషులతో సమానంగా ఉపాధి పనులు చేయడం మహిళా స్ఫూర్తి కి ఆదర్శం అన్నారు. మహిళలు రాజకీయ, ఆర్థిక రంగాల్లో దూసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. ఉపాధి హామీ పనుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉండడం ఉపాధి హామీ పనుల్లో పురోగతి సాగుతుందని తెలిపారు. మహిళలు సమాజానికే ఆదర్శం కావాలన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా పురోగతిని సాధించి చట్టసభల్లో మహిళలకు ప్రత్యేక గౌరవం దక్కినప్పుడే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సార్థకత ఉంటుందన్నారు. మహిళలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పనుల్లో మహిళలే ఎక్కువ శాతం ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. స్వయం ఉపాధి రంగాల్లోనూ మహిళలు ప్రతిభను కనబరిచి సమాజానికే ఆదర్శంగా ఉండాలన్నారు. ఉపాధి హామీ పనులను మహిళలు మరింతగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమాజంలో సగభాగం మహిళలే ఉన్నారని తెలిపారు.



మహిళలు స్వయంకృషితో ముందుకు సాగాలి

మహిళలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదిగినప్పుడే సమాజానికి ఆదర్శం
సమాజ అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలి
మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

సమాజ అభివద్ధి కోసం మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఇతరులపై ఆధారపడకుండా స్వయం కషితో ఎదగాలని, మహిళల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. మహిళలు సమాజానికి స్ఫూర్తిగా నిలిచినప్పుడే మహిళల్లో ఆత్మస్థైర్యం ఉంటుందని తెలిపారు. మహిళ అభివృద్ధితో పాటు సమాజం అభివృద్ధి చెందినప్పుడే మహిళల అభ్యున్నతికి సార్థకత ఉంటుందని ఆకాంక్షించారు. స్వయంగా ఉపాధి అవకాశాలు సృష్టించు కున్నప్పుడే మహిళలు శక్తి వంతులని సమాజానికి స్ఫూర్తిని స్తుందని అన్నారు. ఉచిత పథకాలపై మహి ళలు ఆధార పడకుండా ఇతరులకు సహాయం చేసే విధంగా ఎద గాలని తెలిపారు. భవి ష్యత్తులో విద్యా, ఉద్యోగ రంగాల్లో మహి ళలు అగ్రభాగాన ఉండే విధంగా ముందుకు సాగా లన్నారు. మహిళా శక్తికి ఏ శక్తి అడ్డు రాదని, ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకూడదని సూచించారు. సమ్మక్క, సారలమ్మలు, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి ల స్ఫూర్తితో సమాజ అభివద్ధిలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకులకు మహిళలు జవాబుదారులుగా ఉండాలన్నారు. మహిళా మణుల పోరాటపటిమలను మహిళలు ఆదర్శంగా స్వీకరించుకొని మహిళా సమాజానికి దిక్సూచి కావాలన్నారు. స్వయం ఉపాధితో పాటు వ్యాపార రంగాల్లో మహిళలు ప్రతిభను కనబరచాలని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళ సమా జానికి ఆదర్శంగా ఉన్నా యన్నారు. మహిళా పథ కాలను మహిళలు సద్వి నియోగం చేసు కొని కోటీశ్వరులుగా ఎదిగి నప్పుడే ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తి నిస్తుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో గల పేద మహిళలను ప్రోత్స హిస్తు న్నామని, పేద విద్యార్థినిలు విద్యలో రాణించేందుకు బాసటగా నిలుస్తు న్నామని తెలిపారు. మహిళా శక్తిని మరింత శక్తివంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో, దఢ సంకల్పంతో మహిళలకు అండగా నిలిచిందని తెలిపారు. మహిళల ప్రోత్సాహం, రాజకీయ అండదండలే మహిళను అసెంబ్లీలో అడుగు పెట్టిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రతి మహిళను వివిధ రంగాల్లో ప్రోత్స హించేందుకు, అండగా ఉండేందుకు, ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు.



మహిళ సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మహిళా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నవతెలంగాణతో కిరణ్ మాట్లాడారు. మహిళల సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యం ఆశయంతో మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ వేదికగా భారీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ ఆర్టీసీ లో నూతన బస్సు సర్వీసులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడానికి శ్రీకారం చుడుతోందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిర్వహిస్తున్న మహాలక్ష్మి పథకము ద్వారా ఎలాంటి చార్జీ లేకుండా మహిళలు దూర ప్రాంతాలకు సైతం ప్రయాణించి చైతన్యం పొందుతూ వ్యాపార పరంగా అభివృద్ధిని సాధిస్తున్నారని అన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పావలా వడ్డీ మాఫీ స్త్రీ నిధి తదితర పథకాలను ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలలో సబ్సిడీ అందిస్తున్నదని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన అన్ని రకాల హామీలను తప్పకుండా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాల వ్యవధిలోనే అనేక పథకాలను అమలుపరిచి ముందుకు సాగుతుందని అన్నారు. దీనిలో అధికంగా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలుపరిచే ప్రతి పథకంలోనూ మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. నియోజకవర్గంలో మహిళల సంక్షేమం కోసం మంత్రి సీతక్క కట్టుబడి పని చేస్తుందని అన్నారు. పేదరికంలో మగ్గుతున్న అనేకమంది విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆరోగ్యం కోసం ప్రభుత్వం ద్వారా ట్రస్ట్ ల ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ మహిళాభివృద్ధిలోముందు నిలుస్తున్నారని అన్నారు. మరో మూడున్నర సంవత్సరాల వ్యవధిలో మహిళల కొరకు అభివృద్ధి కొరకు ప్రభుత్వం హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి పని చేస్తుందని అన్నారు. మంత్రి సీతక్క హయాంలో మహిళలు మహారాణులుగా వెలువందుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అన్ని రంగాల్లో అద్భుత ప్రతిభను చాటుతూ ముందుకు సాగాలి

చల్వాయి గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ భారతి

నవతెలంగాణ-గోవిందరావుపేల



మహిళలు అన్ని రంగాల్లో అద్భుత ప్రతిబ కనబరుస్తూ ముందుకు సాగాలని చల్వాయి గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ భారతి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ తో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటు లోకి తీసుకొని, ప్రభుత్వ సహకారాన్ని తోడుగా మలుచుకుని, మహిళలు ప్రతి రంగంలోనూ రాణించాలని తెలిపారు. మారుమూల గ్రామాలకు సైతం టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినందున బాల్యం దశ నుండి పాఠశాల స్థాయి నుండి ప్రతిభాపాటవాలను పెంచుకుంటూ ప్రతి రంగంలోనూ పోటీపడి రాణించాలని అన్నారు. ఇప్పటికే చాలామంది మహిళలు దేశీయ అంతర్జాతీయస్థాయిలో రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే సమాజంలో మనం అంటే గౌరవం పెరుగుతుందని అన్నారు. చదువు, ఉద్యోగము, కుటుంబం పిల్లలు చక్కబెట్టుకుంటూనే ముందుకు సాగుతూ ఆత్మ రక్షణకు అవసరమైన విద్యలలో కూడా తర్ఫీదు పొందుతూ మనల్ని మనం కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు కూడా దిశా వంటి చట్టాలను చిత్తశుద్ధితో పకడ్బందీగా అమలుపరచాలని దీనితో మహిళల్లో భద్రతా భావం పెరుగుతుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

సామాన్య అంగన్‌వాడీ టీచర్ సాధించిన... విజయం

అంగన్వాడీ టీచర్స్(సీఐటీయూ) సెక్టార్ స్థాయి లీడర్ నుండి రాష్ట్రస్థాయి ఉపాధ్యక్షురాలుగా..

నవతెలంగాణ- తాడ్వాయి





ఆమె ఓ సామాన్య మహిళ. 1993లో ఐసిడిఎస్‌లో అంగన్‌వాడీ టీచ ర్‌గా ఉద్యోగం పొందారు. ప్రతినిత్యం అంగన్వాడి టీచర్ల సమస్యలు, ప్రజ ల సమస్యలపై తనదైన శైలిలో ముందు సాగుతున్నారు. తను నమ్ముకున్న వారి కోసం ఎంత దూరమైనా వెళ్తూ గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి నాయకురాలిగా, అంగన్వాడీ టీచర్స్ యూని యన్(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా అంచలంచ లుగా ఎదిగారు. పేద ప్రజల కోసం పరితపిస్తూ సిఐటిలో పనిచేస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు. ఆమె ఎవరో కాదు... దట్టమైన అడవి జిల్లా, ములు గు జిల్లా తాడ్వాయి మం డలం, కాటాపూర్ గ్రామం అంగన్వాడి టీచర్ కురెందుల సమ్మక్క. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె "నవతెలంగాణతో" ముచ్చటించారు. ముందుగా మండల జిల్లా రాష్ట్ర మహి శలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ మహిళ ఏదైనా సాధించగలరని అనడానికి నిదర్శనం, కృషి పట్టుదల ప్రజాక్షేత్రంలో నిత్యం ఉండడమేనని అన్నారు. నేటి సమాజంలో మహిళలు ధైర్యంగా ముందుండి రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మహిళల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ)లో 1998 నుండి సెక్టార్ స్థాయి లీడర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైలో 2003లో మండల స్థాయి లీడర్‌గా, 2019లో జిల్లాస్థాయి లీడర్‌గా, మొన్న జరిగిన 24-03-2025, హైదరాబాదులో జరిగిన సదస్సులో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అంచలంచలుగా ఎది గారు. 27 సంవత్సరాల నుండి అహర్నిశలు శ్రమిం చానని తెలిపారు. మొదటినుండి లెఫ్ట్ బావలతో సిఐటియులో విధులు నిర్వహిస్తూ సిఐటియు నాయ కత్వంలో అహర్నిశలు అంగన్‌వాడీ టీచర్ల అభివృద్ధి గురిం చి, మామూలు ప్రజల గురించి ఎన్నో సేవలు అందించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా మరింత ఆత్మస్థైర్యంతో మహిళా శక్తిగా ఎదిగి పంచలంచలుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇది అందరి ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎన్నికై అంగన్‌వాడీ టీచర్ల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యే యంగా పనిచేస్తానని వివరించారు.

సమాజానికి ఆదర్శం మహిళలు

నవతెలంగాణ-టేకుమట్ల



నేటి పోటీ ప్రపంచంలో ప్రతి రంగంలోనూ మహిళలు పురుషలకు ధీటుగా రాణించాలని వెలిశాల పీహెచ్‌సీ డాక్టర్ ఆశాజ్యోతి శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణతో ఆశాజ్యోతి మాట్లాడారు. తల్లిదండ్రులు ఒకప్పటికి ఇప్పటికీ చాలా మార్పు వచ్చిందని చెప్పారు. మా ఇంట్లో మేమిద్దరం ఆడపిల్లలం అయినందుకు మా తల్లిదండ్రులు గర్వపడుతున్నారని అన్నారు. మమ్మల్ని మగవారికి ధీటుగా విద్యారంగంలో చదివించారని, అందుకు ప్రతిఫలంగా మే మిద్దరం ఆడపిల్లల డాక్టర్లు అయ్యామని, మేము డాక్టర్లం కావడానికి దాని వెనుక ప్రతిఫలమే మా తల్లిదండ్రులు కష్టం ఉందని కొనియాడారు. ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించిందని చెప్పారు. మహిళలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు సమాన అవకాశాలు సం క్రమించే విధంగా ఉన్నాయని చెప్పారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. సమాజం పురోగతికి మహిళలు పాత్ర కీలకం అన్నారు. మహిళలు చేసే ప్రతి పనికి కనీస వేతనం ఉండాలని, దానికి గుర్తుగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని అన్నారు. ఒకవైపు ఆధునిక టెక్నాలజీ అభివద్ధి చెందుతున్నప్పటికీ విష సంస్కృతి మానవుల్లో విపరీతంగా పెరిగిపోతుందన్నారు. ఆర్థిక సామాజిక హక్కుల భద్రత కోసం మహిళపై పెరుగుతున్న హింసను అరికట్టాలని కోరారు. రోజురోజుకీ మహిళలపై సభ్య సమాజం తలదించుకునేలా లైంగిక దాడులు మానవత్వాన్ని నాశనం చేస్తుందని అన్నారు. లైంగికదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు మరింత కషి చేయాలని అన్నారు. మహిళలకు రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వశక్తితో ఎదిగినప్పుడే మహిళలు ఆదర్శంగా నిలుస్తారని మహిళల గొప్పతనాన్ని గురించి వివరించారు. మహిళకు ప్రోత్సాహం అందించినప్పుడే మహిళ ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అన్నారు. వెలిశాలలో పనిచేసే మహిళలు 80 శాతం మంది వైద్య సిబ్బంది ఉన్నారన్నారు. ఆశా వర్కర్లు కానీ, మా డాక్టర్ల బందం కానీ సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రాణాలు కాపాడే విధంగా అందరికీ అందుబాటులో సేవలు చేయడానికి సిద్ధంగా ముందుంటారని ఆశాజ్యోతి తెలిపారు.

జన ఔషధ దివస్ అవగాహన : డాక్టర్ ఆశాజ్యోతి

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలం వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో జన ఔషధ దివస్ సందర్భంగా జెనరిక్ మెడిసిన్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాధిగ్రస్తులు వాడే మందులు జనరిక్ మెడిసిన్‌లో 50 నుండి 60 శాతం తక్కువ ధరలో అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రైవేటుగా వాడే మందులు ఎక్కువ ధరలో ఉంటాయి కనుక జనరిక్ షాప్ లో జనరిక్ మందులను వాడవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మధురిమ, హెచ్ విజయ, ఫార్మసిస్ట్ విద్యాసాగర్, ల్యాబ్ టెక్నీషియన్ బుచ్చిబాబు, హెల్త్ అసిస్టెంట్ కష్ణారెడ్డి, స్టాఫ్ నర్స్ చిత్ర, డీఈఓ రమేష్, ఏఎన్ఎం రేణుక, వైద్య సిబ్బంది కష్ణ స్వామి, సారయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహిళలు చైతన్యవంతమయ్యారు

ముదిరాజ్ కుట సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు బడే పుష్పలత

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



ముదిరాజ్ కుల సంఘ మహిళలు చైతన్యవంతం అయ్యారని, చేపలకు సంబంధించిన కుల వత్తిపర వ్యవహారాలే కాకుండా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని ఆ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు బడే పుష్పలత అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆమె నవతెలంగాణ తో మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో ముదిరాజ్ మహిళా విభాగం ముందుకు వెళ్లడానికి తాను శాయాశక్తుల కషి చేస్తున్నానని తెలిపారు. ముదిరాజ్ కుల మహిళల అభ్యున్నతికి పాటుపడడంలో భాగంగా జ్యూస్ సెంటర్లు, బ్యూటీ పార్లర్లు, కంగన్ హాల్ లాంటి వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నామని, అలాగే మహిళా చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలోకానికి శుభాకాంక్షలు తెలపడమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం వెల్లి విరిసిన నేటి రోజుల్లో మూఢనమ్మకాలను మహిళలు విడనాడి, అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా, అవసరమైతే ఒకింత ముందడుగు వేయాలని, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు.

ఐక్య ఉద్యమాలతోనే మహిళా సమస్యల పరిష్కారం

ఐద్వా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచాల కవిత

నవతెలంగాణ-గోవిందరావుపేట



మహిళా సంఘాల ఐక్య ఉద్యమాలతోనే మహిళా సమస్యల పరిష్కారం లభిస్తుందని ఐద్వా ములుగు జిల్లా ఉపాధ్యక్షురాలు మంచాల కవిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా కవిత నవతెలంగాణతో మాట్లాడారు. ప్రతినిత్యం సమాజంలో ఇంట్ల బయట ఆఫీసులో కార్యాలయాల్లో మహిళలకు భద్రత కరువైందని అన్నారు. ప్రతిరోజు ప్రజలు మహిళలపై జరుగుతున్న దోపిడీ హత్యాచారాల పట్ల ఆందోళన చెందు తున్నారని అన్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఉదాసీన వైఖరి వల్లే మహి ళలపై దాడులు, హత్యాచారాలు పెరిగిపోతున్నాయని, ఇందుకు ప్రభుత్వాన్ని బాధ్యత వహించాలని అన్నారు. ప్రభుత్వాలు దిశా వంటి చట్టాలను తీసుకువచ్చిన పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం లేదన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వాలు అమలు చేయట్లేదన్నారు. దీంతో మహిళా సాధికారికత సాధ్యం కావడం లేదన్నారు. ప్రభుత్వాలు స్పందించి మహిళ చట్టాలను పకడ్బందీగా అమ లు చేయాలన్నారు. ఉమ్మడి పోరాటాల ద్వారా మాత్రమే హక్కులను చట్టాలను సాధించుకోగలుగుతామని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం మహిళా సాధికారిత కోసం ఇలాంటి చర్యలు చేపడుతుంది ఎలాంటి ప్రకటనలు చేస్తుంది వేసి చూద్దామని అన్నారు.

c m y k

మహిళ తలుచుకుంటే కానిది లేదు



టిడిపి ద్వారానే మహిళల్లో చైతన్యం

నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చాడ మరియా సురేఖ..

నవతెలంగాణ-వర్ధన్నపేట

గతంలో నాటి నుంచి మహిళలంటే చులకనగా చూస్తారని తెలుగుదేశం పార్టీ నందమూరి తారక రామారావు నాటినుండి మొదలైన మహిళా చైతన్యం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చారని తెలుగుదేశం పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి చాడ మరియ సురేఖ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె నవ తెలంగాణ తో మాట్లాడారు. స్వయం సహాయక బందాలను మహిళా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత టిడిపి తోనే సాధ్యమైందని మహిళలు అన్ని రంగాల్లో రాణించి వారి కుటుంబ అవసరాలకు భర్తకు భార్య కూడా సహాయ సహకారాలు అందిస్తూ ఇంటికి మూల స్తంభంగా నేటి మహిళలు నిలబడ్డారని అది టిడిపి ద్వారానే మహిళల్లో చైతన్యం వచ్చిందన్నారు. మహిళలు తలుచుకుంటే కానిది ఏమీ లేదని మహిళల్లోకానికి తెలుగుదేశం పార్టీ చైతన్యం తెచ్చిందని తెలిపారు. మహిళ లోకంలో ఎన్నో మార్పులు వచ్చాయని, ప్రతి మహిళ కుటుంబాన్ని చక్క దిద్దిన మాదిరిగా గ్రామాన్ని మండలాన్ని అభివృద్ధి దిశగా ఆలోచించి రాజకీయాల్లోకి రావాలని ఆమె కోరారు

కాసుల శోభారాణికి ధాత్రి రత్న సేవా పురస్కారం

నవతెలంగాణ-నర్సంపేట



గ్రంథాలాయల అభివద్ధికి సేవలందిస్తున్న కాసుల శోభారాణి ధాత్రి రత్న సేవా పురస్కారం అందు కున్నారు. ఇండియన్ అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న మహిళలకు పుర స్కారాలు అందజేస్తుంది. హైదరా బాదులోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు శోభారాణికి ఈ పురస్కారాన్ని అందజేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో లీడ్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, మారుమూల ప్రాంతాల్లో గ్రంథాలయాల అభివద్ధికై నిత్యం కషి చేస్తున్న కాసుల శోభారాణికి ఈ 'ధాత్రి రత్న సేవా పురస్కారానికి ఎంపికైయ్యారు. మారుమూల గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తూ, బాలికల గురుకులాల్లో పోక్సో చట్టం, విద్యకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న శోభారాణికి ఈ పురస్కారం అందుకోవడం పట్ల పలువురు హర్ష వెలుబుచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ చైర్మన్ మామిడి భీంరెడ్డి, జిల్లా వైస్ చైర్‌పర్సన్ విజయ కుమారి, అభినందించారు.

గ్రామాభివృద్ధికి నిరంతరం కషి చేస్తా

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని గోరుగుట్ట తండా గ్రామ పంచాయితీ పరిధిలో రైతులు విద్యుత్ కష్టాలు గత కొంత కాలంగా ఇబ్బంది పడు తున్న నేపథ్యంలో మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్ సమ స్యల పరిష్కారానికై శుక్రవారం ఉన్నతాధి కారులతో మాట్లాడి 25 కే వి నుండి 63 కే వి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కోసం తన వంతుగా కషి చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్ ఫార్మర్ ను అమర్చారు. ఈ క్రమం లో రైతులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రమేష్, బాదావత్ మోహన్, మోహన్ నాయక్, రవీందర్, శ్రీనివాస్, సుధాకర్, వెంకటేష్, అనిల్ పాల్గొన్నారు.



జీపి సిబ్బంది వేతనాలు చెల్లించాలి

- ఎంపీడీఓ రవీందర్ కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-సంగెం

గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు, ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు అందజేయాలని ఆ యూనియన్ నాయకులు శుక్రవారం ఎంపీడీవో రవీందర్ కు వినతి పత్రం అందజేశారు.గ్రామపంచాయతీలలో పనిచేసే సిబ్బందికి ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను అందిస్తామని ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించినప్పటికీ జనవరి 2025 నుండి ఇప్పటివరకు రెండు నెలలుగా గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు అందకపోవటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబాలు ఆర్థికంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. అందువల్ల వెంటనే ప్రభుత్వం వేతనాలను విడుదల చేయాలని మండల తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పోషాల రమేష్, ఉపాధ్యక్షులు వల్లెం సుధన్ రెడ్డి, నరేందర్, గౌరవాధ్యక్షులు దోనికల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుగులోతు సుమన్,సభ్యులు మచ్చిక జగన్, బిక్షపతి, బి రవి, సిహెచ్ శ్రీను, సందీప్, జి రవీందర్, ఏం బాబు, జె వీరేశం, ఏలియా, రాజు, యాకయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణం కోసం జోరుగా విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ దూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివద్ధి కమిటీ కి గోపనపల్లి కి చెందిన గుండమాల ఎల్లస్వామి-లక్ష్మి వారి కొడుకులు కోడల్లు రమేష్- స్రవంతి, నరేష్ -వాణి ఆలయ పునర్నిర్మాణానికి శుక్రవారం 10,116/- పది వేల నూట పదహారు రూపాయలు విరాళము గా అందజేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన గాజుల కుమారస్వామి - సదమ్మ దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ లు 11,116,అలాగే అదే గ్రామానికి చెందిన వర్కా ల రాజు - కవిత దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ లు 5,116,అలాగే అదే గ్రామానికి చెందిన రొడ్ల ఐలయ్య - రజిత దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ లు 5,116,అలాగే మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్ - దివ్య దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ. లు 5,116 విరాళంగా అందజేశారు.అలాగే మండలం లోని గోపనపల్లికి చెందిన ధర్మిని యాకాంబరం (వినాయక రైస్ మిల్) రూ.లు 3 వేలు 50 కేజీ ల బియ్యం అందజేశారు.



లేబర్ రిపోర్ట్ తక్కువగా ఉంటే చర్యలు తప్పవు

ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఆయా గ్రామాల్లో లేబర్ రిపోర్ట్ తక్కువగా ఉంటే చర్యలు తప్పవని ఎంపిడిఓ శంకర్ నాయక్ సూచించారు. మండలంలోని శ్రీనగర్, గోరుగుట్ట తండా,సోమారం,పర్వతగిరి, కల్లెడ గ్రామాల్లో శుక్రవారం నర్సరీ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. మండలంలోని అన్ని లలో షెడ్ నెట్ వేయాలని, ప్రతి ఒక్క బాగ్ లోను నారు లేదా విత్తనాలు ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం 7 లోపు సాయంత్రం 5 తర్వాత అన్ని బాగ్స్ తడిసేలా నీళ్లు పట్టాలని సూచించారు. అలాగే అన్ని గ్రామాల్లో కనీసం 60 మంది కూలీలు పని చేయాలని ఆదేశించారు. లేబర్ రిపోర్ట్ తక్కువ ఉన్న గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ సి రాజు, పంచాయతీ కార్యదర్శులు దయాకర్, రఘు, మాధవుడు, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి మాజీ సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఇస్లావత్ తండాకు చెందిన జాటోత్ రమేష్ నాయక్ మేస్త్రి గా పని చేస్తూ జీవితం సాగుతున్నారు.ఆయన రోజువారీగా వరంగల్ వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనం ఢీ కొని కాలు విరగడం తో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమం లో శుక్రవారం ఇస్లావత్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ బాధితుడిని పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట సీనియర్ నాయకులు మూడు వీరన్న నాయక్, మూడు మురళి, చోహన్ ఉన్నారు.

తమ్మెర భవన్ లో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ కాశిబుగ్గ

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం శివనగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయం తమ్మెర భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు డాక్టర్ మండ సదాలక్ష్మీ మాట్లాడుతూ స్త్రీలకు నాణ్యమైన విద్య, మంచివైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించినట్లయితే ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయన్నారు. మహిళలలో చైతన్యం లేకపోవడం వల్ల వారు అన్ని రంగాలలో వెనుకబడుతున్నారని అన్నారు.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

రానున్న రోజుల్లో మరింతగా..

అప్రమత్తమైన అధికారులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి : ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనవరి మాసం నుండి విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుంది. ఈ ఏడాది గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ పెరుగుతుండడంతో ఎన్పీడిసిఎల్ అధికారులు అప్రమత్తమయ్యారు. విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతుండడం ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిలవుతుండడంతో ముందస్తు జాగ్రత్తగా అవసరం మేరకు ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో పెట్టారు. ఈ ఏడాది ముందస్తు ఎండలు తీవ్రమవడంతో భూగర్భ జలాలు పడిపోతున్న దుస్థితి నెలకొంది. దీంతో బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు విద్యుత్‌పైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్..

గత ఏడాది జనవరి 31వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,156 మిలియన్ యూనిట్ల విద్యుత్ డిమాండ్ వుంటే ఈ ఏడాది జనవరి 31వ తేదీన 1,356 మిలియన్ యూనిట్ల విద్యుత్ డిమాండ్ పెరగడం గమనార్హం. 200 యూనిట్లు అదనంగా పెరిగింది. గత ఏడాది ఫిబ్రవరి 27 1,306 మిలియన్ యూనిట్ల డిమాండ్ వుంటే ఈ ఏడాది ఫిబ్రవరి 27కు విద్యుత్ డిమాండ్ 1,371 మిలియన్ యూనిట్లు పెరిగింది. ఈ ఫిబ్రవరిలో 65 మిలియన్ యూనిట్ల మేరకు డిమాండ్ పెరిగింది.

మార్చిలో మరింత పెరుగనున్న డిమాండ్

ఎన్పీడిసిఎల్ పరిధిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్చి మాసంలో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో ఎన్పీడిసిఎల్ సిఎండి కె. వరుణ్‌రెడ్డి ఇప్పటికే కంపెనీ ఇంజనీరింగ్ అధికారులను అప్రతమత్తం చేశారు. సమ్మర్ ఆక్షన్ ప్లాన్‌ను రూపొందించి ముందస్తుగా ట్రాన్స్‌ఫార్మర్లను జిల్లాలో అందుబాటులో వుంచారు. దీంతో ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిలైనా వెంటనే అందుబాటులో వున్న ట్రాన్స్‌ఫార్మర్లను బిగించి ఫెయిలైన ట్రాన్స్‌ఫార్మర్లకు వెనువెంటనే మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



అందుబాటులో ట్రాన్స్‌ఫార్మర్లు

కంపెనీ పరిధిలో ఇప్పటికే 3,954 అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో వుంచారు. సిఎండి కె. వరుణ్‌కుమార్ వేసవి పంటలు ఎండిపోకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ పంటల పరిరక్షణకు తగు చర్యలు తీసుకుంటున్నారు.

జిల్లా	జనవరి 31 2024	జనవరి 31 2025 (మి.యు)	ఫిబ్రవరి 27 2024	ఫిబ్రవరి 27 2025	
హన్మకొండ		273		325	
309		297			
వరంగల్		260		287	
291		277			
జనగామ		264		259	
299		288			
మహబూబాబాద్		335		340	
368		398			
భూపాలపల్లి		345		359	
335		368			
మొత్తం		1,156	1,356	1,306	1,371

అత్యాచార చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

ఆశా వర్కర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-వరంగల్

జగిత్యాల జిల్లాలో ఆశా కార్యకర్త పై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఆశా వర్కర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అన్నారు.వరంగల్ పోచమ్మ మైదాన్‌లో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా ఫిబ్రవరి 27న శివరాత్రి పండుగ డ్యూటీ చేసి ఇంటికి తిరిగి వెలుతున్న సందర్భంలో జరిగిన అత్యాచారం, దాడి చేయడం అత్యంత బాధాకరమన్నారు. ఈ సందర్భంగా కాసు మాధవి మాట్లాడుతూ నిందితున్ని వెంటనే ఎస్ సీ,ఎస్ టీ చట్టంలోని సెక్షన్స్ ప్రకారం కఠినంగా శిక్షించాలని, బాధిత ఆశా వర్కర్‌కు చట్ట ప్రకారం కాంపన్షేషన్ ఇవ్వాలని కోరారు.ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో జరిగిన ఈ సంఘటన సిగ్గుచేటనిఅన్నారు. ఆశాలందరికీ రక్షణ కల్పించాలన్నారు. జగిత్యాలలో దళిత ఆశా మీద జరిగిన అఘాయిత్యానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియుగా నిరసన తెలియజేస్తున్నామని, వెంటనే ప్రభుత్వం



బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని, మెరుగైన వైద్యం అందించి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, బాధితురాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, నిరుపేదరాలైన ఆమెకి ఇల్లు కట్టించిఇవ్వాలని, సమాజంలో గౌరవంగా జీవించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వమే చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆశా నాయకురాండ్లు ముదిగొండ మాధవి, దయనం ప్రమీల, బి పూలమ్మ, జె శోభ, డి గీత, బి సంధ్య స్వర్ణలత, మంజుల పాల్గొన్నారు.

పోరాడి సాధించుకున్న హక్కులను అమలు చేయాలి

- చరిత్రను వక్రీకరిస్తున్న పాలకులు

- ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ కాశిబుగ్గ

మహిళలు పోరాడి సాధించుకున్న సమాన హక్కులను అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఐద్వా జిల్లా కోశాధికారి రంగరాజు విజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ప్రపంచ మహిళలు 1917నుండి 1910వరకు 2శతాబ్దాలుగా కమ్యూనిస్టు నేతలు క్లారా జట్కిన్, అలగ్జాండ్రా కొల్లంతా య్ ల నేతత్వంలో మహిళల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్మించి హక్కులను సాధించుకున్నారని, ఆపోరాట ఫలితమే మార్చి8 అని అన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న మహిళలపై నాటి జార్ చక్రవర్తి విపరీతమైన చిత్రహింసలు పెట్టారని అన్నారు. ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న మహిళలు రోడ్లపై ప్రదర్శనలు చేస్తుండగా నాటి ప్రభుత్వం కాల్పులు జరపడంతో 146మంది మహిళలు మరణించారని గుర్తుచేశారు. ఈపోరాట నేపథ్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడు చెప్పలేదన్నారు. చరిత్రను మార్చి వక్ర భాష్యాలు చెబుతున్న పాలకులకు మహిళలు కళ్ళు తెరిపించాలన్నారు. ప్రధాని మోడీ మహిళా సాధికారత తమ లక్ష్యంగా చెబుతూనే మహిళల రాజ్యాంగ హక్కులను విస్మరిస్తున్నారని అన్నారు.



1948లో వచ్చిన ఫ్యాక్టరీ చట్టం ప్రకారం స్త్రీలు నైట్ షిఫ్టులలో పనిచేయడానికి నిషేధించిందని కానీ ప్రభుత్వాలు మహిళలను రాత్రి షిఫ్టులలో పనిచేపిస్తూనే ఉన్నాయని అన్నారు. మహిళా కార్మికులు పని ప్రాంతాలలో లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎల్ అండ్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం కార్మికులు వారానికి 90గంటలు పనిచేయాలని అనడం అవమానకరమన్నారు. కార్మికుని కొనుగోలు శక్తి పడిపోతున్న పెంచిన నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని కనీస సోయి ఈప్రభుత్వాలకు లేదన్నారు దళిత గిరిజన మహిళలపై దేశవ్యాప్తంగా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్న ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు అప్పాజీ వాణి ప్రతినిధులు బిట్ల స్వప్న, ఎండి ఫరీదా, ఆవుల మంజుల, పోశాల కీర్తి, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

జూట్ ఉత్పత్తులపై అవగాహన అవసరం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్యశారద

జూట్ మార్క్ ఇండియా పథకం పై జూట్ ఉత్పత్తిదారులకు,

ఎస్ హెచ్ జీ మహిళలకు అవగాహన సదస్సు

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

జూట్ ఉత్పత్తులపై అవగాహన అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్యశారద అన్నారు.శుక్రవారం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో గల ఎం.కె. నాయుడు హొటల్ లోని అపూర్వ హాల్ లో భారత ప్రభుత్వ టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ సహకారంతో జాతీయ జనపనార బోర్డు ఆధ్వర్యంలో జూట్ మార్క్ ఇండియా పథకం పై స్వయం సహాయక గ్రూపు (ఎస్ హెచ్ జీ) మహి ళలకు, జ్యూట్ ఉత్పత్తిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.భారత టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ టెక్స్టైల్ కమిటి హైదరాబాద్ ఇంచార్జి అధి కారి కె.శిరీష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ హితమైన జనపనార ఉత్పత్తులు ప్రజల దినచర్యల్లో భాగం కావాలని అప్పుడే జనపనార ఉత్పత్తుల కు డిమాండ్ తో పాటు పర్యావరణ పరిరక్షణ జరుగు తుందని అన్నారు. జనపనారతో ప్రజలకు నిత్య జీవితంలో ఉపయోగపడే పలు రకాల ఉత్ప త్తులను తయారు చేయవచ్చని ఈ దిశగా జూట్ ఉత్పత్తుల తయారిదారులు దష్టి సారించి ఉత్పత్తులను పెంచాలని అన్నారు.

జూట్ ఉత్ప త్తులకు జూట్ బోర్డ్ లేబుల్ ఉంటే మార్కెట్లో డిమాండ్ తో పాటు మంచి ధర పొందవచ్చని అన్నారు. ఇందుకుగాను జాతీయ జనపనార బోర్డు వారు అందించే అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనపనార వినియోగం ఇపుడిపుడే పెరుగుతుందని వీటి ఆవశ్యకత



పై ప్రజల్లో మరింతగా అవగా హన రావాల్సిన అవసరం ఉందని ప్రజల అవసరాలతో పాటు ప్రస్తుత మార్కెటింగ్ కు అనుగుణంగా జనపనార ఉత్పత్తులు రావాలని ఈ దిశగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఉండాలని జన పనార ఉత్పత్తుల తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనపనార ఉత్పత్తులు, మార్కెటింగ్ తదితర అంశాలతో కూడిన జూట్ మార్క్ ఇండియా పథకంపై భారత ప్రభుత్వ టెక్స్టైల్ మంత్రిత్వశాఖ టెక్స్ టైల్ కమిటి అసిస్టెంట్ డైరెక్టర్ జె.నిశాంత్ మేత్రాస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం వివిధ జనపనార ఉత్పత్తుల తో ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ అదనపు కలెక్టర్ తిలకించి తయారీ దారులను అభినందించారు.ఈ సందర్భంగా జూట్ తో తయారుచేసి ప్రదర్శించిన పలు రకాల ఉత్ప త్తులను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి, భారత ప్రభుత్వ టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నిశాంత్ జె. మెత్రాస్,అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యారావు, టెక్స్ టైల్ కమిటి క్వాలిటి అష్యురెన్స్ అధికారి సి. సతీష్ కుమార్, టెక్స్టైల్స్ కమిటీ ఇన్‌చార్జ్ . శిరీష , డిఆర్డిఓ కౌసల్యదేవి, ర మేష్ పాల్గొన్నారు.

వరంగల్ పోలీసు కమిషనర్‌గా సన్‌ప్రీత్‌సింగ్

అంబర్‌కిషోర్ ఝా బదిలీ..

ఈస్ట్ జోన్ డిసిపిగా అంకిత్‌కుమార్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి : వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీసు కమిషనర్‌గా బదిలీ అయ్యారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 21 మంది ఐపిఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్‌ప్రీత్‌సింగ్ 2011 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. 2క్ష్మ12లో ములుగు ఎఎస్పీగా, వరంగల్ రూరల్ ఓఎస్డీగా పనిచేశారు. అనంతరం ఎల్బీ నగర్ డిసిపిగా, జగిత్యాల ఎస్పీగా పనిచేశారు.

సిపి అంబర్‌కిషోర్ ఝా బదిలీ..

వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్న ప్రస్తుత వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా రామగుండం సీపీగా బదిలీ అయ్యారు. మౌనంగానే వుంటూ తనదైన శైలిలో విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్న అంబర్ కిషోర్ ఝా సేవల పట్ల జిల్లా ప్రజలు సంతృప్తితో వున్నారు.

ఈస్ట్‌జోన్ డిసిపిగా అంకిత్‌కుమార్

వరంగల్ పోలీసు కమిషనరేట్ ఈస్ట్ జోన్ డిసిపిగా అంకిత్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంకిత్‌కుమార్ గతంలో వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ట్రైనీ ఐపిఎస్‌గా పనిచేశారు. ప్రస్తుతం డిపిసిగా వున్న రవీందర్‌ను సిఐడి విభాగం ఎస్పీగా బదిలీ చేశారు.



గోల్డ్ చెకింగ్ మిషన్ ప్రారంభం

సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా సీఈఓ ఎంవి రావు

నవతెలంగాణ-వరంగల్

ఆపద సమయంలో బంగారాన్ని బ్యాంకులో పెట్టుకొని త్వరగా డబ్బులు తీసుకునే కస్టమర్ల కోసం సువర్ణ అవకాశాన్ని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పిస్తుందని బ్యాంక్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ ఏంవి రావు అన్నారు. శుక్రవారం వరంగల్ కొత్తవాడలోని సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకులో నూతన గోల్డ్ లోన్ మిషన్ ను ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చే కస్టమర్ల సౌకర్యం కోసం దేశంలో మొదటిసారిగా అది తెలంగాణలోని వరంగల్ లో ప్రథమంగా ప్రారంభించడం జరిగిందని, ఈ అవకా శాన్ని బ్యాంకులో గోల్డ్ పెట్టుకునే కస్టమర్ లు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. బ్యాంకు లో గోల్డ్ లోన్ కోసం వచ్చే కస్టమర్లు వెయిటింగ్ చేయకుండా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరము వరంగల్ బస్టాండ్ ఏరియాలోని ఎం కె నాయుడు హొటల్లో బ్యాంకు కస్టమర్ల సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొని వివిధ పథకాలను ఈ సందర్భంగా ఆయన పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ లు వివేక్ కుమార్, ధారా సింగ్ నాయక్, రీజినల్ మేనేజర్ కష్ణమోహన్, బ్రాంచ్ మేనేజర్ గోపీనాయక్ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ చర్యలు

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా నీటి సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వేసవిలో బల్దియా పరిధిలోని 66 డివిజన్ లో మంచి నీరు సరఫరాకు రూ పొందించిన కార్యచరణ ప్రణాళి కలపై సమీక్షించి పక్కా గా నిర్వ హించుటకు మేయ ర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మే యర్ మాట్లాడుతూ వేసవి కాలంలో బల్దియా పరిధిలోని దాదాపు పది లక్షల జనాభా కు ధర్మసాగర్ సమ్మర్ స్టోరీ ట్యాంక్ నుండి ఫిల్టర్ బెడ్ ల ద్వారా మంచి నీరు అందించనున్న నేపథ్యంలో ఇటీవల తాను ధర్మసాగర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను సందర్శించా నని, వచ్చే మూడు మాసాలకు వరకు నగర ప్రజలకు సరిపడ నీరు అందుబాటులో ఉన్నాయ ని, ఇంజనీరింగ్ అధికారులు వాటర్ లెవెల్స్ ను నిత్యం పర్య వేక్షి స్తుండాలని అన్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ ద్వారా ఇరిగేషన్ అధికారులకు లేఖ రాయా లన్నారు. ఈ సందర్భంగా 66 డివిజన్ లో మంచినీటి సక్రమ నిర్వహణకు రూ పొందించిన అన్యు వల్ మె యింటెనెన్స్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రతిపాదనలను డివిజన్ల వారీగా మేయర్, కమిషనర్ లు సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేస్తూ వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.మహా నగరం లోని దేశాయిపేట, కాకతీయ యూని వర్సిటీ, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ల లో ఉన్న మరమ్మత్తులను అత్యవసర ప్రాతి పదికన చేపట్టాలని, అవ సరమైన రసాయ నాలు అందు బాటులో ఉంచుకోవాల న్నారు.ఈ సమీక్షలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు మహేందర్, రవి కుమార్, తదితరులున్నారు.

వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా సన్‌ప్రీత్‌సింగ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేటజిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్‌ప్రీత్‌సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవాడు. 2012లో ములుగు ఏఎస్పీ, వరంగల్ రూరల్ ఓఎస్డిగా పని చేశారు. అనంతరం ఎల్‌బినగర్ డిసిపీగా, ఎస్పీగా జగిత్యాల్‌లో పనిచేశారు. ప్రస్తుత సీపీ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ అయ్యారు.

దేవాదుల కాలువల ద్వారా చెరువులు నింపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీసభ్యులు కాడబోయిన లింగయ్య



నవతెలంగాణ-ఐనవోలు

దేవాదులకాలువ ద్వారా చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడబోయిన లింగయ్య అన్నారు. రైతులను రాజులను చేయడం కాదు వారి పంటలకు ముందు నీళ్లుఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు నీళ్ల లేక మొక్కజొన్న, వరి తో పాటు కూరగాయల తోటలు కూడా ఎండిపోతున్నాయని వెంటనే ప్రభుత్వం నీటిని విడుదల చేసి చెరువులలో నీరు నింపాలని ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు.శుక్రవారం వెంకటాపురం, ఒంటిమామిడిపల్లి, వనమాల కనపర్తి, కొండపర్త, గుంటూరు పల్లి గ్రామాలలో ఎండిపోతున్న పంటలను సీపీఐ(ఎం) ప్రతినిధి బందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ మండలంలోని వరి, మొక్కజొన్న సాగు వ్యవసాయ అధికారులు అంచనా ప్రకారం 9300 ఎకరాలు మొక్కజొన్న 10వేల ఎకరాల పైన రైతులు సాగుచేశారన్నారు. దేవాదుల నీరు రాక బోర్లలో నీరు అడుగంటలతో పంటలు ఎండిపోతు రైతులు దిక్కులేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి, మడిగే నాగరాజు, వెంకటాపురం గ్రామ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు, ధీకొండా ఉప్పలయ్య, లెక్కలపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధే మా లక్ష్యం

- ధర్మసాగర్ ఐకేపీ ఏపీఎం అనిత



నవతెలంగాణ-ధర్మసాగర్

మహిళా సంఘాల అభివృద్ధి మా లక్ష్యంగా ముందుండి నడుపుతామని ధర్మసాగర్ మండల ఏపీఎం అనిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని మహిళా మండల సమాఖ్య భవనంలో మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు కోట్ల అనిత అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సవాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సు వాహనాలను మొదటి ఫేస్ క్రింద భీమదేవరపల్లి, ధర్మసాగర్, హసన్‌పర్తి, కమలాపూర్, శాయంపేట మండలాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రేపు అధికారికంగా ముఖ్యమంత్రి లాంఛనప్రాయంగా ప్రారంభించానున్నారని తెలిపారు. ఈ వాహనాలకు సీఐఎఫ్ ఫండు కింద రూ.30 లక్షలు ప్రభుత్వం అందిస్తుందని, మిగతా రూ.3 లక్షల నుండి రూ.7 లక్షల వరకు మండల సమైక్య నుండే ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోనీ మహిళలు ఐక్యతతో సమాలోచనతో ముందుకు సాగినప్పుడే మహిళా సాధికారత సాధ్యపడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిసి సముద్రాల కవిత, సిసి కుడికాల రమాదేవి, శ్రీనిధి మేనేజర్ శిల్ప, వివో అధ్యక్షురాలు కూరపాటి లావణ్య, వివోఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-ఆత్మకూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఆత్మకూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులు మహిళా పంచాయతీ సెక్రటరీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గృహిణిగా సేవలందిస్తూనే అత్యున్నతమైన ప్రతీ రంగంలో రాణిస్తున్నమహిళలకు మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు రాయికంటిరాజు, ఆధ్వర్యంలో జరిగింది. ఇతర పంచాయతీ కార్యదర్శులు మహిళా పంచాయతీ కార్యదర్శులైన శ్వేత, అనూష, సృజన, అరుణ, కళ్యాణి, అమిత, సంధ్య లావణ్య, సంపూర్ణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు జితేందర్, క్రాంతి, బుచ్చిరెడ్డి, రవి, పాల్గొన్నారు.

ఎండిపోతున్న వరి పంటలు.. దిక్కుతోచని రైతులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



వర్షాకాలం నష్టపోయిన రైతన్న సమద్ధిగా పం టలు పండి అప్పులు తీరుతాయన్న ఆశతో, వరి పంటలు వేస్తే, పొట్ట దశలో పంటలు ఎండిపోయి పశువుల మేతగా మారింది. సుమారు 9200 ఎకరాల వరిపంట వేశారు. మండలంలో 19 గ్రామపంచాయతీలు ఐదు అనుబంధ గ్రామాలు ఉన్నాయి. అం దులో 9గ్రామాలు ఎస్సారెస్పీ కెనాల్ ఆయకట్టు కింద రెండు పంటలు పండు తాయి. మిగతా గ్రామాలు మెట్ట ప్రాంతాలుగా వ్యవసాయ బావులు, బోర్లు, దేవాదుల నీరు ద్వారా రెండు పంటలు పండుతాయి. కానీ ఈ సంవత్సరం దేవాదుల ద్వారా నీరు రాక, వేసిన వరి పంట పొట్ట కొచ్చి చేతికొచ్చే దశలో ఎండిపోవడంతో రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారు. మండల కేంద్రంలో అల్లి ఐలయ్య రెండెకరాలు, అల్లిరాజ్ కుమార్, రెండు ఎకరాలు, అల్లి చేరాలు రెండు ఎకరాలు, దూడ రమేష్ లకు చెందిన రెండు ఎకరాలు, మొత్తం 8 ఎకరాలు పూర్తిగా ఎండిపోయాయి. ఇదే కాకుండా మండల మొత్తంగా సుమారు 300 నాలుగు ఎకరాలకు పైగా వరిఎండిపోతుంది. ఇంకా ఎండలు ముదిరితే రైతన్నలు ఇంకా నష్టపోయే ప్రమాదం ఉంది. ఒక్కో ఎకరాకు రూ.35 వేలు ఎట్టుబడి పెట్టినట్టు వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఒక్కో క్కరికి లక్ష రూపాయలు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు.

నష్టపోయే పరిస్థితి దాపురించింది : ఆరెల్లి ప్రమీల, రైతు



నాకు ఉండబడిన రెండు ఎకరాల్లో వరి పంట వేశాను. బావిలో నీరు తగ్గి రోజుకు గంట మాత్రమే నీరు వస్తుంది. రెండు సార్లు నీరందితే సు మారు రూ.1.50 లక్ష ల పంట వస్తుందని ఆశపడిన మాకు వేసిన పం ట ఎండిపోవడంతో, మాకు ఏం చేయాలో తోచక పశువులను మేపుకుంటున్నాం. గతంలో ఎప్పుడూ దేవాదుల ద్వారా నీరు వచ్చి రెండు పంటలు సమృద్ధిగా పండేది. ఒక్కో ఎకరాకు 35 పెట్టుబడి పెట్టాము. రెండెకరాలకు మా రెక్కల కష్టం పోను రూ.80వేలు వరకు పెట్టుబడి అయింది. నష్టపోయిన మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-నయీంనగర్

సమాజంలో జరుగుతున్న మోసాలపై వినియోగదారులు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయసమితి అధ్యక్షుడు, కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియానేషనల్ సీనియర్ కార్య దర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం హనుమ కొండలోని ఎక్సైజ్‌కాలనీలో జిల్లా వినియోగదారుల సలహాసంఘం ఏ ర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా భారతదేశమంతటా అన్ని రాష్ట్రాల్లో ఈనెల 7 నుండి 15తేది వరకు వినియోగదారుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహార పదార్థాలలో జరుగుతున్న కల్తీపై, పాల ఉత్పత్తులపై ప్రధానంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్.హైమావతి, మల్యాల మనోహర్‌రావు, జిల్లా వినియోగదారుల సలహా సంఘం సభ్యులు జ్యోత్స్న, విజయలక్ష్మి, అనూష, మంజుల, కవిరాజ్, సతీష్, నరేష్ పాల్గొన్నారు.

సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు ధైర్యంగా పోరాడాలి





- వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ.నిర్మలగీతాంబ

నవతెలంగాణ-సుబేదారి

ముందు తరాలతో పోల్చుకుంటే ప్రస్తుతతరంలో మహిళలు విభిన్నరంగాల్లో ముందువరుసలో నిలుస్తున్నారని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ.నిర్మలగీతాంబ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో టీఎన్‌జీవోస్ హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్‌జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ.నిర్మల గీతాంబ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు వెనుకబడి లేరని, అన్ని రంగాల్లో ముందు నిలుస్తున్నారని అన్నారు. ముందు తరాలతో పోల్చుకుంటే విభిన్న రంగాల్లో ముందున్నామన్నారు. కలెక్టర్లు, పోలీసులు, ఇతర ఎన్నో ఉద్యోగాలు మొదలుకొని ఆకాశం వరకు మహిళలు ఎన్నో అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందు నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఎందులోనూ తీసిపోలేరని, ఉద్యోగాలు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, అందుకు కలెక్టర్లు, తదితర ఎంతోమందిఉద్యోగులే నిదర్శనమన్నారు. ఒకరికొకరు గౌరవించుకున్నప్పుడే సమాజం ఎంతో ముందుకు వెళ్తుందన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు ధైర్యంగా పోరాడాలన్నారు. మహిళలు జీవిత మార్గంలో లక్ష్యాన్ని కష్టపడి సాధించాలన్నారు. మనం కష్టపడి సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని నెమరు వేసుకున్నప్పుడు ఎంతో సంతోషం వేస్తుందన్నారు. విభిన్న రంగాలలో రాణిస్తున్న మహిళలు మరెంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్నో అవరోధాలనుదాటి ఉన్నత స్థానంలో నిలిచినందుకు మహిళా అధికారులు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి మహిళా ఒక రోల్ మోడల్ అని పేర్కొన్నారు. సమాజంలో పురుషులే మహిళా దినోత్సవం నిర్వహించినప్పుడే అసలైన మహిళా దినోత్సవం అని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులను ప్రోత్సహించినప్పుడు మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తారని అన్నారు. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్, కల్చరల్ పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో, కుటుంబ వ్యవస్థలో మహిళలే కీలకమని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారన్నారు. సమాజంలో స్త్రీల పట్ల వివక్షను రూపుమాపే విధంగా కషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలన్నారు. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ.నిర్మల గీతాంబ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సాంస్కతిక కార్యక్రమాలతో అలరించారు. వారికి ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, మహిళా అధికారులు నీరజ, అనురాధ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, రాజేష్ కుమార్, పవిత్ర, శ్రీలక్ష్మి, మాలతి, శ్రీ ప్రియ, చేతన, హేమలత, తన్మయి, అరుణ, వింధ్య, ప్రేమ లేత, హేమలత, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

- సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- మహిళా దినోత్సవం సందర్భంగా కాజీపేటలో సీఐటీయూ ర్యాలీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దేశంలో మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టి, మహిళలకు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మార్చి 8 శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కాజీపేటలోని సోమిడీ నుండి రైల్వే స్టేషన్ వరకు సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సోషలిస్టువర్గ దృక్పథాన్నిమరుగునపరిచి, వ్యాపారసంస్కృతి పెంచుతున్నారని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో మహిళలు చాలా దారుణమైన పరిస్థితుల మధ్య మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, శ్రామిక మహిళల హక్కులపై వివక్ష దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. నిత్యావసర వస్తువుల సేవల భారాలు ప్రజలపై పడుతున్నాయని బీజేపీ ప్రభుత్వం ఆహార పదార్థాలపైన జీఎస్టీ వేసి అవసరమైన మందులు, పెట్రోలియం ఉత్పత్తుల ధరలపైన నియంత్రణ ఎత్తి వేయడం వల్ల సామాన్య ప్రజల రోజువారి ఖర్చులు భారీగా పెరిగాయని, వ్యవసాయ సంక్షోభం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వలసలు భారీగా పెరగడంతో మహిళలు అప్పులపాలవుతున్నారని ప్రైవేటు మైక్రో ఫైనాన్సింగ్ వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో దాదాపు 70శాతం మంది మహిళలు నిరుద్యోగులు ప్రమాదకరమైన స్వభావం కలిగిన పనుల్లో ఎక్కువగా పనిచేస్తున్నారని దీనితోపాటు ఎటువంటి వేతనాలు చెల్లించని పనులలో మహిళల వాటా పెరుగుతుందని అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నంభోజనం, మున్సిపల్ జాతీయ ఆరోగ్య మిషన్ మొదలైన కేంద్ర పథకాల్లో పనిచేసే కార్మికులలో అత్యధికులు మహిళలే ఉన్నారని వీరిని బిజెపి ప్రభుత్వం కార్మికులుగా గుర్తించడం లేదని కనీస వేతనాలు అమలు చేయడం లేదని గౌరవవేతనం పారితోషికాల పేరుతో శ్రమదోపిడి చేస్తున్నారని రమేష్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అరికిల్ల వెంకటస్వామి ,విద్యాసాగర్, సుధాకర్, హంస , సువర్ణ, రమా, రేణుక, రాయలతోపాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పింగిళి మహిళా కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నయీంనగర్

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ,హనుమకొండలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో మహిళలు ప్రతి రంగంలో రాణిస్తూ మహిళా సాధికారతకు దోహదపడుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న కళాశాలనిర్వాహకులను,మహిళా సిబ్బందిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లి ఋణం తీర్చుకోలేనిదనీ, ఓర్పుకు, సహనానికి మరోరూపమే మహిళ అని, తాను పింగిళి మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేయడం అదష్టంగా భావిస్తున్నానని అన్నారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. జి.సుహాసిని,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ .సురేష్ బాబు, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్. ఎం.అరుణ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్యను శాలువా, మెమోంటో,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో . ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్.పి.అరుణ, ఎన్ఎస్ఎస్ 1,2,3 యూనిట్ ప్రోగ్రాం అధికారులు కవిత,రామా రత్నమాల, డాక్టర్ వి.మమత, అధ్యాపకులు సుజాత, హెప్సిబా, సువర్ణ, డాక్టర్ లక్ష్మీకాంతం, డాక్టర్ సునీత, రాజేశ్వరి, రేణుక, శ్రీలత, అరుణ, ఉదయశ్రీ, ప్రశాంతి, జ్యోతి, సుభాషిణి, ప్రతిభ, భారతి, సుమలత, సామ్యూల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, మధు, సారంగపాణి, రాంరెడ్డి, రాజిరెడ్డి, లకన్ సింగ్, యుగంధర్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మోసంచేసిన వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ ఉద్యోగాలు, నిట్ లాంటి కళాశాలలో సీటు ఇప్పిస్తున్నాను అంటూ అమాయకుల నుండి లక్షల్లో డబ్బు, బంగారు ఆభరణాలను స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు సుమారు రూ.5.10లక్షల విలువైన బంగారు ఆభరణాలతో పాటు 2లక్షల 68 వేల రూపాయల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లను, ఐడిఎఫ్సి డెబిట్ కార్డు ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా వీరపునాయునిపల్లి మండలం ఇందుకూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కొమ్మ వివేకానంద రెడ్డి ఆలియాస్ కిషోర్‌రెడ్డి ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూ వచ్చిన జీతండబ్బు తనజల్సాలకు ఖర్చు కావడంతో తనతోటి ఉపాధ్యాయులతో స్నేహంగా మంచివాడిగా నటిస్తూనే వారి వద్ద త్వరలోనే తిరిగి ఇస్తానని డబ్బులు, బంగారు నగలను తీసుకోని వారికి తిరిగి ఇవ్వకుండా సహోద్యోగులను మోసం చేసిన సంఘటనలో నిందితుడుపై ఆంధ్రప్రదేశ్‌లో మూడు కేసులు నమోదు కావడంతో నిందితుడు రెండు నెలలు జైలుజీవితం గడిపిన అనంతరం తన మకాంను హనుమకొండకు మార్చుకున్నాడు.ఇక్కడనిందితుడు కొత్త పేరుతో ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తూనే మంచివాడిగా గుర్తింపు తెచ్చుకున్నాక కొద్ది రోజుల అనంతరం నిందితుడు అందులో పనిచేసే మరో మహిళా ఉపాధ్యాయురాలిని పరిచయం చేసుకొన్నాడు. తనకు వరంగల్ ఎన్ఐటిలో పరిచయస్తులున్నారని ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని సదరు మహిళా ఉపాధ్యాయురాలిని నమ్మించి ఆమెవద్ద రూ.8 లక్షలు, ఆమె కుమారుడికి ఎన్ఐటిలో సీటు ఇప్పిస్తానని 60 గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకుని అక్కడి నుండి మకాం మార్చాడు. ఇదే రీతిలో నిందితుడు పేరు మార్చుకొని మరో ముగ్గురు బాధితుల నుండి ఇదే తరహాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడినట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసారు. నిందితుడు మోసం చేసి దోచుకున్న సొమ్ముతో జల్సాలు చేయడంతో పాటు, ఇంటి గహోపకరణాలు, బంగారు ఆభరణాలు చేయించుకున్నాడు. తను నివాసం వుంటున్న కిరాయి ఇంటినుండి సామాను తరలిస్తుండుగా పోలీసులు నిందితుడి పట్టుకోని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసిపి అభినందించారు. అదే విదంగా ప్రైవేట్ పాఠశాల యాజమానులను ఉద్దేశించి కొత్తగా జాయిన్ అయ్యే టీచర్ల యొక్క పూర్తి వివరాలు, వారు ఎక్కడ పని చేసి వచ్చారో, వారి పై ఏమైనా కేసులు ఉన్నాయో విచారించిన తర్వాతనే స్కూల్ లో జాయిన్ చేసుకోగలరని ఏసీపీ దేవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాటాల్లోకి రావాలి

- ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి
- సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సదస్సు



నవతెలంగాణ-నయీంనగర్

మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి అన్నారు. సీఐటీయూ హనుమకొండ నార్త్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు హనుమకొండ లోని సుందరయ్య భవన్‌లో సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద మల్లేశం అధ్యక్షతన నిర్వహించగా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్యలు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ 1910 నుండి మొదలైన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రతి సంవత్సరం మార్చి 8న నిర్వహిస్తూ, మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న పోరాటాల్లో పెద్దఎత్తున పాల్గొంటున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరా మళ్లీ మూఢాచారాలను మూఢనమ్మకాలను, సతీ సహగమనం, మనుధర్మ శాస్త్రం, వితంతు విధానం, బాల్యవివాహాలు, లాంటి తిరోగమన విధానాలను తీసుకురావాలని చూస్తుందని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళల మీద పెద్దఎత్తున దాడులు జరుగుతున్నాయని, ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలపై, డాక్టర్లు మేధావులు రచయితలపై, అత్యాచారాలు, దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు మంద మల్లేశం, బొట్ల కుమారు, నల్ల సూర్య నారాయణ, బంధ శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఐనవోలు

మండలం పంతిని శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన శంకపల్లి కుమారస్వామి, నిమ్మలబోయిన రమేష్ టీవీఎస్ ఎక్సెల్ పై వరంగల్ వైపు బయలుదేరారు. పంతిని శివారులోకి రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో రమేష్ (42) మతి చెందాడు.

అందరికి అందుబాటులో జనరిక్ మందులు



నవతెలంగాణ-కమలాపూర్

జనరిక్ ఔషధాలు బ్రాండెడ్ ఔషధాలు కన్నా తక్కువ ధరలకు అందుబాటులో దొరుకుతాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దేశవ్యాప్తంగా జన ఔషధీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాండెడ్ ఔషధాలు అధిక రేటును కలిగి ఉంటాయి, జన్ ఔషధీ మందులు తక్కువ ధరలో నాణ్యమైనవి ప్రజలకు అందించాలని ఉద్దేశంతో 2008లో ప్రధానమంత్రి ప్రారంభించారని తెలిపారు.జనరిక్ ఔషధాలు బ్రాండెడ్ ఔషధాల కన్నా తక్కువ ధరఉంటాయి జనరిక్ ఔషధాలు బ్రాండెడ్ ఔషధాల కంటే సుమారు 50 నుంచి 90శాతం తక్కువ ధరలో నాణ్యమైనవి ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. జన ఔషధీ కేంద్రాల ఏర్పాటు నాకు మాజీ సైనిక ఉద్యోగులు, వికలాంగులు, ఎస్సీ, ఎస్టీ లకు ప్రాధాన్యత అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవీందర్, పిహెచ్ఎన్ లీలావతి, హెల్త్ సూపర్వైజర్ మరియా థామస్, స్టాఫ్ నర్స్ సరిత, టిబి మోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, బాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యార్థుల స్వయం పరిపాలన



నవతెలంగాణ-నక్కలగుట్ట

హనుమకొండ మండలం మర్కజి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 33 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పరహాన్ పాషా, ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులు వ్యవహరించి వారి అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్ళటంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైనదన్నారు.

ఎమ్మెల్సీ పదవులను బీసీలకే కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

త్వరలో ఎమ్మెల్యే కోటాలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చే మూడు ఎమ్మెల్సీ పదవుల్లో రెండు ఎమ్మెల్సీ పదవులను బీసీలకు కేటాయించాలని, బీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఒక్క ఎమ్మెల్సీ స్థానాన్ని బీసీలకు కేటాయించి బీసీలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేసిన పోలీసులు



నవతెలంగాణ-వేలేరు

మండలకేంద్రం వేలేరు నుండి శాలపల్లి ప్రదాన రహదారిలో జేసీబీ సహాయంతో రెండు వైపుల ఉన్న చెట్ల పొదలను తీస్తూ, రోడ్ పైన ఉన్న గుంతలను వేలేరు ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుపై గుంతలు ఉండడం మూలాన ప్రజలు ఇబ్బంది పడుతుండడం, రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం మూలానప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతారని ముందస్తుగా తన సిబ్బంది, జెసిబి వారి సహాయంతో ఈ పనులు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు పోలీసుల సేవలను కొనియాడారు.

రిమాండ్‌కు కోర్టు ట్రయల్‌కు హాజరుకాని వ్యక్తి



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామంలో హత్యా ప్రయత్నం కేసులో నేరస్తునిగా పరుగనింపబడ్డ వడ్లూరి బిక్షపతి అనే వ్యక్తి భూపాలపల్లి సబ్ కోర్ట్ నందు విచారణ నడుస్తున్న సందర్భంగా సరైన టైంలో కోర్టుకు హాజరు కాలేదు. దీంతె అతనిపై సబ్ కోర్టు జడ్జి జయరామిరెడ్డి వారింటి జారీ చేశారు. టేకుమట్ల పోలీసులు అట్టి నాన్ బేలబుల్ వారింటి పై వడ్లూరి బిక్షపతి ని పట్టుకొని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ చేయాలని జడ్జి ఆదేశించారు. ఆ వ్యక్తిని పరకాల జైలుకు తరలించారు. ఎవరైనా కోర్టుకు సరైన సమయంలో హాజరు కాకుండా, కోర్టు ఉత్తర్వులను దిక్కరించినా కఠిన చర్యలు తీసుకుంటామని టేకుమట్ల ఎస్సై సుధాకర్ హెచ్చరించాడు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీ మండల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ తాత కనకయ్య మరణించగా భూపాలపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం కనక య్య పార్థీవ దేహనికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధర్యం కల్పించారు ము న్ముందు వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా క ల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవిసత్యనారాయ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధి కార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాయ కుమురు, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ నాయకులు పర్లపెల్లి కుమార్ ఆరేపల్లి మల్లయ్య చిలుముల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, నా గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు(జీఎస్సార్) అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందు కొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్క రికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అ మలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగ డపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు. అనంతరం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు పూర్తి స్థాయిలో గెలుపొందేందుకు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను నిజమైన లబ్దిదారులకు అందేలా చూడటానికి, ఆయా గ్రామాల నేతలు, కార్యకర్తలను సమ న్వయం చేసేందుకు భూపాలపల్లి మండలంలోని ఎంపీ టీసీ పరిధి గ్రామపంచాయతీలకు సమన్వయ కమిటీలను ప్రకటించారు. మొత్తం 11 ఎంపీటీసీ పరిధిలోని గ్రామ పంచాయతీలకు సమన్వయ కమిటీ లీడర్ల పేర్లను ఎమ్మెల్యే అనౌన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా నాయకులు అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, యూత్ నాయకులు తోట రంజిత్, ఉడుత మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేసి మౌలిక వసతులు కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అభివృద్ధి కమిటీ వినతి మేరకు శుక్రవారం వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. కాలనీ మొత్తం కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న మౌలిక వసతుల మంచినీటి, స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లో నెలకొన్న అనేక సమస్యలపై అధికారులతో మాట్లాడారు. త్వరలోనే మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు మేర సురేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

సైక్లింగ్ క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత

- రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



నవతెలంగాణ - ములుగు

హైదరాబాద్‌లో నేడు జరుగనున్న సైక్లింగ్ రాష్ట్రస్థాయి క్రీడలకు ములుగు జిల్లా నుంచి వెళ్తున్న 24 మంది సైక్లింగ్ క్రీడాకారులకు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ రూ 10,000 వేల విలువ చేసే టీ షర్టులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ములుగు జిల్లా సైకిల్ క్రీడాకారులకు ఆయన సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన ములుగు జిల్లా క్రీడాకారులకు తన వంతుగా సైక్లింగ్ పోటీలకు ఉపయోగించే సైకిల్‌ను బహుమతిగా అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివైఎస్ఓ తుల రవీందర్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నాయక్, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఎలగందుల మోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్



నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ఇంచార్జ్ అధ్యక్ష కార్యదర్శులు గరుగు అయిలయ్య ఏని సంపత్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎంపీడీవో జవహర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐలయ్య, సంపత్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విస్మరించి తుంగలో తొక్కారని విమర్శించారు. గత రెండు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్లో గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. కానీ నేటికీ అది అమలు నోచుకోలేదని అన్నారు. కార్మికుల వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్ టి ఓ లో నిలిచిపోయిన వేతనాలు బిల్లును రిలీజ్ చేయించాలని కోరారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పనికి ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ తెలుగు మేరకు తన ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పరిస్థితిలో మార్పు లేకపోతే తదుపరి కార్యాచరణను రూపొందించి వెంటనే ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది నూకల కృష్ణ, ఏనే శ్రీను, పసుల రాజయ్య, నద్దునూరి మల్లయ్య దొంగరి ఉప్పలయ్య, చంద్రశేఖర్, శంకర్, సాంబయ్య, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను అధిగమిస్తేనే సాధికారత

- భూపాలపల్లి జిల్లాఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ఆధునిక సమాజంలో మహిళలు సాధికారత సాధించాలంటే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీసులకు, భరోసా, సఖి, సిబ్బందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, డిపిఓ ఏవో ఫర్హాన, భరోసా కోఆర్డినేటర్ మానస, సఖి కోఆర్డినేటర్ గాయత్రి, ఎస్సై శ్రీలత, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు పాల్గొన్నారు.



మహిళల సాధికారత, హక్కుల పట్ల అందరూ కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవాలి

- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ - ములుగు

మహిళల సాధికారత సమానత్వం హక్కుల గురించి ప్రతి ఒక్కరం మన కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని మహర్షి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహేందర్ హాజరై మాట్లాడుతూ మార్చి 8వ తేదీ రోజు మహిళల సాధికారత సమానత్వం హక్కుల గురించి ప్రతి ఒక్కరం మన కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవాల్సిన రోజు కావడం విశేషమని అన్నారు. మన జీవితంలో సంవత్సరం పొడుగునా పండగలు పర్వదినాలు వస్తుంటాయి కానీ మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. శతాబ్దాలుగా సామాజిక వెనుకబాటుతనం కారణంగా మహిళలు ఈరోజుకు కూడా వివక్షణ ఎదుర్కొంటున్నారని, అలాంటి మహిళలను దుర్భర పరిస్థితుల నుంచి బయటకు తెచ్చేందుకు మహిళల సాధికారిత దిశగా మన కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు ఇదే కావడం విశేషమన్నారు. మహిళల కోసం అనేక చట్టాలున్నాయని, ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ఏజీపి బాలుగు చంద్రయ్య, కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీ లేనిదే సృష్టి లేదు : డిగ్రీ ప్రిన్సిపాల్



నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ లేనిదే సష్టి లేదు అని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రమారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను సన్మానించడం జరిగింది. డాక్టర్ ఈ మాధవి, డాక్టర్ టి రజిత, కే రమ్య, కరీంబి భాగ్యలక్ష్మి టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ... క్లారా జట్కిన్ లాంటి కమ్యూనిస్టు నాయకురాలు కృషి ఫలితంగా సమాన వేతనం కోసం ఉద్యమించగా రష్యాలో చక్రవర్తి పదవి కోల్పోవడం జరిగిందన్నారు. అందువల్ల అదే రోజును అంతర్జాతీయ మహిళా దినోత్సవం 1975 నుండి జరుపుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో సావిత్రిబాయి పూలే రమాబాయి లాంటి వారి కృషి ఫలితంగా స్త్రీలకు విద్య, అంబేద్కర్ రాజ్యాంగ రచన చేయగలిగారని అన్నారు. సమాజంలో కొనసాగుతున్న అత్యాచారాల నివారణకు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ పి రాజు శాఖమూరి, రవీందర్ కే మున్నయ్య జి.రమేష్ సిహెచ్ రాజేందర్‌చ జి రవీందర్, నాన్ టీచింగ్ సిబ్బంది ఎం శ్రీధర్, బి వెంకటయ్య కే రవీందర్‌చ వీ శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

రామచంద్రాపురంలోని ఉమా బిన్ని రైస్ మిల్ సీజ్

మిల్లు యజమాని భుఖ్య ఉమాదేవి పై క్రిమినల్ కేసు నమోదు

జిల్లా పౌరసరఫరాధికారి బి రాంపతి



నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వానికి ఇవ్వవలసిన బియ్యాన్ని పక్కదారి పట్టించిన రామచంద్రా పురంలోని ఉమా బిన్ని రైస్ మిల్ సీజ్ చేసి మిల్లు యజమాని భుఖ్య ఉమాదేవి పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌరసరఫరాధికారి బి రాంపతి తెలిపారు. మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలోని ఉమా బిన్ని రైస్ మిల్ వారు 2023-24 ఖరీఫ్, రబీ కాలానికి సంబంధించిన సుమారు 604. 628 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉండగా ఇవ్వ కపోవడంతో ఇట్టి విషయమై జిల్లా పౌరసరఫరాధికారి బి రాంపతి, డిప్యూటీ తహసిల్దార్ (పౌరసరాల శాఖ) నితీష్, రామ్ చందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా రైస్ రైస్ మిల్లర్ సంఘం ప్రతినిధుల తో సంయుక్తంగా ఉమా బిన్ని రైస్ మిల్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. సుమారు రూ. 2,16, 98,407 విలువైన ధాన్యాన్ని రైస్ మిల్లు వారు పక్కదారు పట్టించినట్లు గుర్తించారు. అధికారులు ఇట్టి మిల్లును పంచుల సమక్షంలో సీజ్ చేసి అట్టి మిల్లు యజమాని భుఖ్య ఉమాదేవిపై క్రిమినల్ కేసు నమోదు చేయించినట్లు రాంపతి తెలిపారు.


65 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

ముగ్గురిపై కేసు నమోదు... 2వాహనాలు సీజ్

నవతెలంగాణ-రేగొండ

అక్రమంగా తరలిస్తున్న 65 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై ఎస్.కె షాఖాన్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని పెద్దంపల్లి శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు రెండు వాహనాలలో అనుమాదస్పదంగా కనిపించినట్లు తెలిపారు. వాహనాలను ఆపి వారిని విచారించగా ఒక వాహనంలో 50క్వింటాళ్లు, మరో వాహనంలో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. కొప్పుల గ్రామానికి చెందిన పుట్ట జలంధర్, చిన్నకోడెపాక గ్రామానికి చెందిన కక్కెర్ల సదానందం, జూకాల్‌కు చెందిన గణేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత... ఒకరిపై కేసు



నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు సెకండ్ ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన ప్రకారం మండలంలోని జూకల్ గ్రామంలో పోలిస్ ఆధ్వర్యంలో పెట్రో లింగ్ చేస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం ప్రకారంగా కన్నం కుమా రస్వామి ఇంటిలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినారనే సమాచారం ప్రకారం వెళ్లి తనిఖీ చేయగా పీడీఎస్ బియ్యం అందాజా 75 బస్తాలు ఉండగా పట్టుకొని పంచానామా నిర్వహించి ఆట్టీవాటిని స్వాధీనం చేసుకొని కన్నం కు మారస్వామిపై కేసు నమోదు తెలిపారు. బియ్యం విలువ అందాక రూ.30వేలు ఉన్నట్లు సెకండ్ ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీ సులు సమ్మిరెడ్డి నాగరాజు సందీప్ ఉన్నట్లు తెలిపారు.

ట్రైబల్ జర్నలిస్ట్ సభ్యులకు శిక్షణ విషయంలో సహకరిస్తాం

ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ట్రైబల్ జర్నలిస్టులకు ట్రైనింగ్ ఇవ్వడానికి ఐటిడిఏ తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రా అన్నారు. నూతనంగా ములుగు జిల్లాలో ఏర్పడిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఐటిడిఏలో పిఓను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన పిఓ జిల్లాల యూనియన్ అసోసియేషన్ సభ్యులు డిపిఆర్ఓ తో సమన్వయంగా మెలుగుతూ ప్రణాళికను సిద్ధం చేసి అందిస్తే తదనగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా జిల్లాల కలెక్టర్ల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీంతోపాటు ఐటీడీఏ తరఫున జర్నలిస్టులకు అందించే ప్రోత్సాహకాల విషయంలో బైలా ప్రకారం నడుచుకుంటామన్నారు. అనంతరం వై జంక్షన్ సమీపంలోని బిఆర్ గార్డెన్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకట్ బానోత్, వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కమిటీ, నాయకులు జిల్లా గౌరవాధ్యక్షులు, భూక్య సునీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కుచ్చంటి ,చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు, పూనెం, ప్రతాప్, కోశాధికారి తుర్స చంటి, వర్కింగ్ ప్రెసిడెంట్, సుధాకర్, ఎటునాగారం డివిజన్ కమిటీ అధ్యక్షుడు రవీంద్రనాథ్, కార్యదర్శి శివలింగ ప్రసాద్, కేతిరి,బిక్షపతి, బానోత్ యోగి, లక్ష్మీ నారాయణరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను పట్టించుకోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

ఆందోళనలో అన్నదాతలు

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గోవింద్ నాయక్



నవతెలంగాణ- ములుగు

మిరప పంటను సాగు చేసే రైతుల యొక్క బాధలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని,కనీసం మిర్చి పంటను ఎండ బెట్టిన కల్లలా వైపు చూసి రైతులను పట్టించుకోని నాయకులు, అధికారులు కూడా కరువయ్యారని నంద్యాల సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోవింద్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సర్వాపూర్ పరిధిలోని మిర్చి పంట పొలాలను స్థానిక నేతలు కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో వరంగల్ మిర్చి ఎంతో నాణ్యమైన మిర్చి అని పేరున్నదన్నారు. అయినప్పటికీ ధర అంతంత మాత్రమే ఉందన్నారు. సుమారుగా జిల్లాలో 25 ఎకరాల పైన మిర్చి పంటను రైతులు పండిస్తుంటే అనుకున్నంత స్థాయిలో ధర రావడంలేదన్నారు. దిగుబడికి అయ్యే ఖర్చు కూడా అధికంగా ఉందని అన్నారు. సు మారు ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల రూపాయల ఖర్చు ఉంటుందని అన్నారు. పంట పండించి చేతికొచ్చినాక సమయానికి ధర, ఆశించిన పెట్టుబడి పెట్టిన వ్యయానికి తగ్గ రాక మిర్చి రైతులు ఆందోళనలో పడుతున్నారని అన్నారు.ప్రభుత్వాలు స్పందించి సకాలంలో మార్క్ ఫెడ్ అధికారులను మిర్చి రైతులు వద్దకు పంపించి పంట కల్లాలను సందర్శించి మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సన్న రకం మిర్చి రూ. 25000,దొడ్డు రకం మిర్చికి రూ.30వేలు నిర్ణయించి సకాలంలో ఎలాంటి షరతులు లేకుండా తరుగు తీయకుండా మిర్చి పంటను కొనుగోలు చేయాలని కోరారు. లేదంటే ప్రధాన ప్రతిపక్ష పార్టీగా భారత రాష్ట్ర సమితి రైతుల పక్షాన అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్వాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పాజీ ఐలయ్య, సీనియర్ నాయకులు ఆవుల లక్ష్మీనారాయణ, జాజ నరసింహులు, జాడి శ్రీను,తిరుపతి భిక్షపతి, నరేష్, జనగాం చుక్కయ్య, సల్లూరి గణేష్,భాగ్య శ్రావణ్, గుండెబోయిన సంతోష్, బాలసాని కనకయ్య, జాజ రాజు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్, పంచాయతి అధికా రులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మున్సిపల్, గ్రామ పంచాయతిల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, వేసవిలో మొక్కల సంరక్షణ చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాల సేకరణ జరగాలని ఆదే శించారు. వ్యర్ధాలు ఆరుబయట వేస్తే జరిమానాలు విధిం చాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చికెన్, చేపలు, మాసం విక్రయించే వ్యాపారులకు అలాగే నిత్యావసర సరుకులు విక్రయించే వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలని సూచించారు. నాన్‌వెజ్ వ్యర్ధాలు రహదారుల వెంబడి వేస్తున్నారని, నోటీసులు జారీ చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం ప్రకారం జరిమానా విధించాలని ఆదేశిం చారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశుభ్రతా నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేకరిం చిన వ్యర్థాలతో డంపింగ్ యార్డుల్లో వర్మీ కంపోస్టు తయారీ చేయాలని, అట్టి వర్మీ ఎరువులు మొక్కలకు వినియోగించా లని తెలిపారు. వ్యర్థాలను ఆదాయ వనరుగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంజూరునగర్ నుండి సింగరేణి నివాస గృహలకు వెళ్లే దారిలో వ్యర్ధాలు వేస్తున్నారని, నియంత్రణ చర్యలు చేపట్టాలని, వ్యర్ధాలు వేస్తే కఠిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఫంక్షన్ హాళ్లు, మద్యం దుకాణాల వద్ద వ్యర్ధాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వ్యర్ధాలు కాల్చితే కఠిన చర్యలు తీసుకోవడంతో జరి మానా విధించాలని, నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టి జరిమానా విధించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీఓలు, పంచాయతి కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ముంచిన మొక్కజొన్న కంపెనీలు

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలోని ఘణపురం కాలనీ, కొప్పుసూరు, అరుణాచల పురం, ఆరుగుంటపల్లి, బొల్లారం గ్రామాల్లో,బహుళ జాతి కంపెనీల చేతిలో నిలువునా మునిగిన మొక్కజొన్న రైతులను శుక్రవారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట చేలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ మాట్లాడుతూ మండలంలో పలు రకాల మొక్క జొన్న కంపెనీలు ఒప్పందం వ్యవసాయంలో మొక్కజొన్న పంటకు నాసిరకం విత్తనాలు ఇవ్వడం వల్ల రైతులు పంట నష్ట పోయారని అన్నారు. దీంతో రైతులకు ఎకరానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు పెట్టుబడి పెట్టిన, దిగుబడి రాక పంట నష్ట పోయారని అన్నారు. బహుళ జాతి కంపెనీ రైతులను స్వంత భూమి లో కూలిగా మార్చి మోసం చేస్తున్నాయని అన్నారు. మోస పూరిత బహుళ జాతి మొక్కజొన్న కంపెనీల పై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకొని, పంట నష్టపోయిన రైతులకు సంబందించిన కంపెనీ నుండి ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వాజేడు మండలం వ్యవసాయ విస్తరణ అధికారికి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు కుర్సం ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యురాలు శాంత కుమారి, కష్ణ బాబు రైతులు పాల్గొన్నారు

రూ.1,20,000 నష్టపరిహారం చెల్లించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలో వివిధ రకాల బహుళ జాతి విదేశీ కంపెనీల బాండ్ మొక్కజొన్న సాగు చేసి నష్టపోయిన మొక్కజొన్న రైతులందరికీ ఎకరానికి రూ.1,20,000 నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో కొత్త గుంపు, తిప్పాపురం, కలిపాక, పెంకవాగు, ఆలుబాక, గ్రామాలలో పర్యటించారు. మొక్కజొన్న రైతులను కలిసి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్యానం వాసు మాట్లాడుతూ మండలంలో సింజెంటా, హైటెక్, మాన్సెంటా, సిపి వంటి విత్తన కంపెనీలు మండలంలో వేలాది ఎకరాలను మొక్కజొన్న సాగు చేయించాయని పేరుకు మాత్రమే బాండ్(ఒప్పంద వ్యవసాయం) రైతులకు కంపెనీకి మధ్య ఎటువంటి ఒప్పందాలు ఉండవని అన్నారు. కేవలం డీలర్లుతో కంపెనీలు ఒప్పందాలు చేసుకొని, రైతులకు ఒప్పందాలు లేకుండా డీలర్లు వ్యవసాయం రైతులతో చేయిస్తున్నారని విమర్శించారు. రైతులకు కంపెనీ నుండి వచ్చే సదుపాయాలను, ఉచితలను, రాయితీలను కూడా రైతులకు అందజేయడం లేదని ఆరోపించారు. ఒప్పంద వ్యవసాయంలో రైతులకు ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో తెలియని పరిస్థితిలో రైతాంగాన్ని డీలర్లు ఉంచుతున్నారని ఆరోపించారు. కంపెనీ ప్రకటించిన మద్దతు ధరలు రైతాంగానికి చెప్పకుండా డీలర్లు తమ ఇష్టా ప్రకారంగా పంట రేటు నిర్ణయిస్తున్నారని ఆరోపించారు. నేరుగా కంపెనీ సిబ్బందితో రైతులకు మధ్య ఒప్పందం జరిగేలాగా ప్రభుత్వ ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం అందేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. మండల నాయకులు ఇర్పా శీను, సోలం రంగయ్య హర్షిక కృష్ణ, మడకం చంద్రరావు, సోడి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 12
జనగామ
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలలో నెలకొని ఉన్న మౌలిక వసతులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో నెలకొని ఉన్న మౌలిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పింకేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ సోలార్ పెన్సిల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. పాఠశాలలో తరగతి గదులకు వెంటిలేషన్ సౌకర్యం లేదని కిటికీలు పాడైపోయాయని, కిటికీలకు తలుపులు లేవని ప్రిన్సిపాల్ అదనపు కలెక్టర్ దష్టికి తీసుకురావడంతో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. కంప్యూటర్ ల్యాబ్ లో క్రొత్త మానిటరింగ్ లను ఏర్పాటు చేయాలని, కొత్త ఫర్నిచర్ ను కొనుగోలు చేయాలని సూచించారు, విద్యార్థినిల సౌకర్యార్థం భోజన గతి వద్ద ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆహారాన్ని పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడతామని, కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమీకత జిల్లా అధికారుల కాంప్లెక్స్ భవన సముదాయంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో మహళా ఉద్యోగులకు మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, లెమనెండ్ స్పూన్, రన్నింగ్ వంటి వివిధ ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆటలు పోటీలే గాక వత్తి రీత్యా వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ ఉద్యోగులకు ఈనెల 10వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ గారిచే బహుమతులు అందిస్తామన్నారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్త దౌపాటి ఎల్లయ్య కొద్దిరోజుల క్రితం ఖాళీ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన కుటుంబాన్ని గిర్ని తండాకు చెందిన టిఆర్ఎస్ కార్యకర్త ధారావత్ లక్ష్మి అనారోగ్యానికి గురై మృతిచెందగా ఆమె పార్థివదేవం పై పూలమాల వేసి నివాళులర్పించి ఆకుటుంబాలకు మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ రెండు కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీతో పాటు ఎల్లవేళలా అండదండగా ఉంటామని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్ రైతు సమన్వయ సమితి మాజీ మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు నాయకులు దౌపాటి యాదగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ కార్యకర్త నను బాల మల్లయ్య మరియమ్మ కూతురు రిసెప్షన్ వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్ వెంకటేశ్వరరావు యాదగిరి రమేష్ వెంకన్న కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమ్ము సాయికి ఇండియన్ లెగసి అవార్డు



నవతెలంగాణ-దేవరుప్పుల

వైబ్రెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో గురువారం ఇండియన్ లెగసి అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు కొమ్ము సాయికి ఇండియన్ లెగసి అవార్డు అందజేశారు.కరోనా కష్టకాలంలో నిరుపేద కుటుంబాలకు బియ్యం సరుకులు అందజేశారు. బీబీనగర్‌లోని కంపెనీలో పనిచేసే వలస కార్మికులకు సరుకులను అందజేసి తన సొంత ఖర్చుతో బెంగాల్‌కి పంపించారు. ఆయన చేసిన వివిధ కార్యక్రమాలను గుర్తించి కొమ్ము సాయికి ఇండియన్ లెగసి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ పురస్కారానికి ఎంపిక చేసిన వైబ్రెడ్ ఫౌండేషన్, కరోనా కష్టకాలంలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలను చెల్లించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను ఉద్యోగుల తరహాలో చెల్లించాలని, ఎస్‌టిఓ లో నిలిచిపోయిన బకాలను విడుదల చేయాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా పంచాయతీ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జనవరి నుండి ఉద్యోగుల తరహాలో పంచాయతీ సిబ్బంది కూడా బ్యాంకులో జమ చేస్తామని చెప్పి ఇంతవరకు జమ చేయకపోవడం రెండు నెలలు గడుస్తున్నప్పటికీ తమ బాగోగుల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారో బార్లు కొమురెల్లి శ్రీనివాస్. కాళ్ల ప్రభాకర్. ముక్క నాగయ్య. గొల్లపల్లి బాబు గౌడ్. టేకులపల్లి రాజు. గుజ్జుక శ్రీనివాస్. వనం చంద్రశేఖర్. కొండా లలిత. శ్యామల. సిబ్బంది కిష్టయ్య. దయాకర్. గోపాల్. సుధాకర్. ప్రభాకర్. మల్లయ్య. శాంతమ్మ జనార్ధన్. కిష్టయ్య. అంజి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వపూర్ ఉన్నత పాఠశాలలో మార్చ్ 8 అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పెనుగొండ సోమన్న ఆధ్వర్యంలో మహిళాదినోత్సవ వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయులు చల్ల తిరుపతి రెడ్డి, యాదగిరి, స్వరాజ్, నరేంధర్‌లు మహిళా ఉపాధ్యాయులను శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ దేవి, మాధవి, సరిత, వాణిశ్రీ, శ్వేత, మౌనికలు పాల్గొన్నారు.

మండలంలోని మొండికుంట స్టేజ్ వద్దగల తుమ్మ బాల హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయు లకు పోటీలు నిర్వహించి జ్ఞాపికలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం బాలరెడ్డి, ఉపాధ్యాయులు అటెండర్ కల్యాణిని శాలువాతో సన్మానించారు. ఈ వేడుకలలో తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

గబ్బెట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని రఘునాథపల్లి మండలం గబ్బెట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పండుగ వాతావరణం కనిపించింది. ఒకేరోజు మూడు ఉత్సాహాలను నిర్వహించడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో 5వ తరగతికి చెందిన రిచిత్ జిల్లా విద్యాశాఖఅధికారిగా, మండల విద్యాశాఖ అధికారిగా అక్షిత్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అర్చన తదితర విద్యార్థులు పాల్గొన్నారు. 317 జీవో ప్రకారం బదిలీపై వెళ్లిన సునీత అనే మహిళ ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను, అంగన్వాడి టీచర్ అంజమ్మతో పాటు మధ్యాహ్న భోజనంచేసి పెట్టే స్వప్న, శిరీషను, పారిశుద్ధ్య మహిళా కార్మికురాలు ఎల్లమ్మ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద, ఉపాధ్యాయులు తామసమ్మ, ఉమాదేవి, నరేష్, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, యాదయ్య, కవిత, వీణ, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించి ప్రజలను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని పట్టణ గ్రామాల్లో ఉన్న స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం అహల్య అధ్యక్షతన నిర్వహించగా అబ్బాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో స్థానికంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డ్స్, అన్ని రకాల పెన్షన్స్ రాక ప్రజలు ఇబ్బందులు పడుతుందన్నారు అని తెలిపారు. అదేవిధంగా రైతులకు అందరికీ రుణమాఫీ చేయకపోవడమే కాకుండా రైతు భరోసా డబ్బులు ఇప్పటి వరకు అందరికీ ఇవ్వలేదన్నారు.ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం లేద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయన్నారు.ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనితోపాటు గ్రామాల్లో మంచినీటి సమస్య డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, విద్య,వైద్యం సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం మార్చి నెల అంతా సర్వేల నిర్వహించి వచ్చిన సమస్యలపై ఆందోళన పోరాటాలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు అందరూ కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో కార్యదర్శివర్గ సభ్యులు బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిదగోపి, జోగుప్రకాష్, సుంచు విజేందర్, పుత్కనూరి ఉపేందర్, ఎండి. అజార్,ఎండి.షబానా తదితరులు పాల్గొన్నారు.

గీతకార్మికుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లు కేటాయించాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ



నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2025-26బడ్జెట్‌లో రూ.5వేల కోట్ల కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నీరాకేఫ్‌ను టాడి కార్పొరేషన్‌కు అప్పగించడం, ట్యాంక్‌బండ్‌పై సర్వాయిపాపన్న విగ్రహం ఏర్పాటు, గౌడ ఆత్మగౌరవ భవనం నిర్మాణం పై గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ప్రకటించిన దాన్ని స్వాగతిస్తున్నామని, త్వరగా అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత కార్మికుల సమస్యల పట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని అన్నారు. వత్తిలో ప్రమాదానికి గురైన వారికి సంవత్సరం నుండి ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సహాయం అందించేవారు. మరణించిన వారి కుటుంబాలకు 25,000 దెబ్బలు తగిలిన వారికి 15,000లు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇవ్వడం లేదు. వీటిని వెంటనే ఇవ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా 9 నెలల క్రితం ప్రారంభించిన సేఫ్టీ కిట్ ల పంపిణీ 20 వేలు మాత్రమే అయ్యాయి. బడ్జెట్ సరిగా ఇవ్వకపోవడంతో ఇది నత్తనడక నడుస్తుంది. వత్తి చేసే అందరికీ త్వరగా పంపిణీ చేయాలి అన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు.

కాటమయ్య రక్షణ కవచం జిల్లాలో ఇప్పటివరకు 680 మందికి మాత్రమే ఇచ్చారని మిగతా వత్తి చేసే 10,500 మందికి వెంటనే ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి, జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, పరిధిల భాస్కర్, మార్క ఉపేందర్, బాలే రాజయ్య, కుర్ర రాజు,తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రం మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

ఘన నివాళులర్పించిన సీపీఐ(ఎం) నేతలు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

వీరనారి చాకలి ఐలమ్మ మనవడు పాలకుర్తి మాజీ సర్పంచ్ అనారోగ్యంతో మరణించడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్ లు అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో అనారోగ్యంతో మతిచెందిన చిట్యాల రామచంద్రం భౌతికయాన్ని సందర్శించి వారి భౌతికాయం పై ఎర్ర క్లాత్ కప్పి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని తన యవ్వన ప్రాయంము నుండి సిపిఎం ఎర్రజెండా ఆధ్వర్యంలో అనేక ప్రజా ఉద్యమాలను నడిపారన్నారు. 20 ఏళ్లుగా సిపిఎం నుండి పాలకుర్తి సర్పంచిగా గెలుపొంది పాలకుర్తి అభివృద్ధికి, ప్రణాళికబద్ధంగా కృషి చేశారన్నారు. పేదల , కార్మికుల, రైతులకు అండగా పనిచేశారని, పాలకుర్తిలో వీరనారి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు సిపిఎం అగ్రనేత మాజీ ఎంపీ బృందాకారత్‌తో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లుస్వరాజ్యంతో ఐలమ్మ విగ్రహావిష్కరణ జరిపించారన్నారు. భవిష్యత్తులో పాలకుర్తి అభివృద్ధి చెందుతుందని దూరదృష్టితో ఆలోచించి 100 ఫీట్ల రోడ్డు వెడల్పుతో రోడ్డు విస్తరించిన ఆ ఘనత సిపిఎంకే దక్కుతుందన్నారు. సర్పంచ్‌గా పాలకుర్తిలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటులో కీలక భూమిక పోషించాడని అన్నారు. నిత్యం ప్రజా ఉద్యమాలలో ఉండే రామచంద్రం మరణం తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, బూడిద గోపి, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, మునిగెల రమేష్, కోడెపాక యాకయ్య, చిట్యాల సోమన్న, పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఎదునూరి మదార్, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, ముసుకు ఇంద్రారెడ్డి, భాస్కర్, సోమ అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత విలువలతో లక్ష్యాలను సాధించాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో మెనూ ప్రకారం ప్రతిరోజూ రెసిడెన్షియల్ పాఠశాలలు/వసతి గృహల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులు ప్రతి శుక్రవారం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, క్లస్టర్,నోడల్ అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాలను సందర్శించి, తనిఖీచేయాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులు బచ్చన్నపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను, తరిగొప్పుల మండలంలోని ఎస్టీ వసతిగృహాన్ని, కేజీబీవీ పాఠశాలలను, జిల్లాలో గల అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు/వసతి గహాలను సంబంధిత అధికారులు సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో పాఠశాలల్లోని వంట గదిని పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట పాత్రలను వేడి నీటిలో శుభ్రపరచాలన్నారు. అలాగే వంట సరకులను నిల్వ చేసే గదిని తనిఖీ చేసి, పప్పులను, వంట నూనె, బియ్యాన్ని, కూరగాయలు, ఆకుకూరలు, తదితరాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని,పుచ్చులు,పురుగులు లేని కూరగాయలు, ఆకుకూరలు వండాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేసిన పప్పులను, గుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని, గడువు తీరిపోయిన పాలను, తదితర వాటిని సరి చూసుకుని తిరిగి పంపించాలని సిబ్బందికి సూచించారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రయోగశాలలు, తరగతి గదులను తనిఖీ చేసి, నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఈ క్రమంలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, సరకుల నిల్వ రిజిస్టర్, వార్డెన్స్ హాజరు రిజిస్టర్, తదితరాలను తనిఖీ చేసి, ఈ రిజిస్టర్లలో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు.

పిఆర్టియు నాయకుల సంబరాలు



నవతెలంగాణ-పాలకుర్తి

వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించడంతో శుక్రవారం పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు బైకాని వెంకటయ్య, వడ్లకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు పనిచేస్తుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కషి చేసే పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘానికి మద్దతు ఇచ్చి ఎమ్మెల్సీని గెలిపించేందుకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ఉపాధ్యాయులందరికీ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు,కొట్టే రామానుజం, రేగురి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-జనగామ

జగిత్యాల జిల్లాలో దళిత ఆశా కార్యకర్త మీద ఫిబ్రవరి 27వ తేదీన శివరాత్రి పండుగ డ్యూటీ చేసి ఇంటికి తిరిగి వెలుతున్న సందర్భంలో జరిగిన అత్యాచారం, దాడిని తీవ్రంగా ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్క్ వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నిరసన కార్యక్రమానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈర్రి అహల్య అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, ఐద్వా కార్యదర్శి ఎండి.షబానా, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ లు మాట్లాడుతూ హత్యాచార నిందితుని పై వెంటనే ఎస్సీ, ఎస్టీ చట్టంలోని సెక్షన్స్ ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత ఆశా వర్కర్ కు చట్టం ప్రకారం పరిహారం రూ.5 లక్షలు ఇవ్వాలని, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఆ దుకోవాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో జరిగిన ఈ సంఘటన అత్యంత బాధాకరమని. ఈ నేరానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ అత్యాచార సంఘటనలు దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. దేశంలో ప్రతి 10 నిమిషాలకు ఏదో మూలన మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని నియంత్రించడంలో మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయి అన్నారు. ఇప్పటికైనా మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు జరిపి దాడులకు దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి అన్నబోయిన రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి ఉపేందర్, ఎండి.హజార్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తుటి దేవాదానం, పల్లెర్ల లలిత, ప్రజా సంఘాల నాయకులు మంగ బీరయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జల్లా అధ్యక్షుడు డి సందీప్, నాయకులు సుమ, మునీర్, మల్లేష్ రాజ్, ఉపేందర్, ఆర్య , వరలక్ష్మి, శంకర్, మల్లేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రం మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ మనుమడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విషయం తెలిసి రామచంద్రం అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారని ఆయన వివరించారు. చిట్యాల రామచంద్రం మృతిపట్ల కొమ్మూరి దిగ్ర్భాంతిని వ్యక్తం చేశారు. రామచంద్రం కుటుంబ సభ్యులు చిట్యాల శ్వేతసంపత్ లను శుక్రవారం పరామర్శించారు. పాలకుర్తి గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతర శ్రామికుడని, ఐలమ్మ పోరాట పటిమతో పేదప్రజలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తుది శ్వాస వరకు పేదల పక్షాన అండగా నిలిచిన రామచంద్రం మతి బాధాకరమన్నారు. తన వెంట జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డీసీసీ జనరల్ సెక్రటరీ వంగాల మల్లారెడ్డి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు మహేశ్ గౌడ్, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు శివరాత్రి కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి, చిక్కుడు వెంకటేష్, విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాశ్, వెంకట్, ప్రభాకర్, రఘు, అరవింద్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారని పేర్కొన్నారు.

మడికొండ రామన్ హైస్కూల్లో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

టిఆర్ఎస్ఎంఏ (డబ్ల్యుఏడియుపిఎస్ఏ) వారి ఆధ్వర్యంలో శుక్రవారం మడికొండ (సోమిడి)లోని రామన్ హై స్కూల్ నిర్వహించిన స్పోర్ట్స్, కల్చరల్ మీట్ -2025 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని జ్యోతీ ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. రామన్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు బ్యాండ్ గ్రూపు తో ఎమ్మెల్యే నాగరాజు కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రిన్సిపాల్, టీచర్ల నిర్వహించిన మార్చ్ ఫస్ట్ వీక్షించి, టీఆర్ఎస్ఎంఏ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రామన్ స్కూల్ లోని సైన్స్ ల్యాబ్ ను పరిశీలించి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. స్పోర్ట్స్ మీట్ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ఎంఏకన్వీనర్ సతీష్ కుమార్, నారాయణరెడ్డి, భాగిరావు, వరంలగ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.నాగార్జున రెడ్డి, వెంకట్ రెడ్డి వీరమల్లు, సాంబయ్య, దేవేందర్ రెడ్డి, రామన్ స్కూల్ కరస్పాండ్ రాజేష్ కుమార్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ గిరిధర్‌రావు, ఉమ్మడి జిల్లాల కరస్పాండెంట్, కాజీపేట, వర్ధన్నపేట మండలాల అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎద్దు సత్యనారాయణ, వస్కుల నాగరాజు, కర్రహరీష్ రెడ్డి, జన్నపు రెడ్డి రుగ్వేద రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
13
మహబూబాబాద్
శనివారం మార్చి 8, 2025
www.navatelangana.com

మహిళ ఉపాధ్యాయనియులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా శుక్రవారం సన్మానించారు శనిగాపురం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ శనగపురం పాఠశాల ప్రధానో పాధ్యాయులు దాశరధి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ జడీ ్పహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపా ధ్యాయులు మాలోత్ కోటియా విచ్చేశారు. సన్మాన గ్రహీతలు జడ్.పి.హెచ్.ఎస్ శనగపురం స్కూల్ అసిస్టెంట్ చైతన్య, ప్రాథమిక పాఠశాల శనగపురం ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయనీలు సువర్ణ, సునీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జి వెంకన్న, బి వెంకన్న, సిహెచ్ ప్రభాకర్, టీ పర్వతాలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మధు, బాలు తదితరులు పాల్గొన్నారు.

అల్లి శ్రీనివాస్‌రెడ్డికి అంతిమ వీడ్కోలు

గుడిశవాసులు కన్నీటి పర్యంతం

కదిలి వచ్చిన సీపీఐ(ఎం) శ్రేణులు

సంతాపం వ్యక్తం చేసిన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య నివాళి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు

నవతెలంగాణ-మహబూబాబాద్

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు మానుకోట పట్టణ టు టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి అంతేమయాత్రలో సిపిఎం శ్రేణులు భారీగా తరలివచ్చారు శుక్రవారం మహబూబాబాద్ లోని హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య సీనియర్ నాయకుడు సూడి కష్టారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగన్న, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో గురువారం మతి చెందిన శ్రీనివాస్ రెడ్డి మతదేహాన్ని అదే రోజు మానుకోటలోని ఆయన స్వగహానికి తరలించారు ఉదయం మానుకోటలో ఆయన గహానికి సిపిఎం కాంగ్రెస్ టిఆర్ఎస్ తో పాటు వ్యాపార వాణిజ్య సంఘాలు ప్రజాసంఘాలు సిపిఎం అనుబంధ సంఘాలు గుడిసె వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూలమాలతో నివాళులర్పించారు పట్టణ నలుమూల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు ఉదయం 11 గంటలకు అంతిమయాత్ర ప్రారంభించారు ఎర్ర చీరలు ధరించిన గుడిసె వాసులు మహిళలు రెడ్ షర్ట్ వాలంటీర్లు జెండాలు పట్టుకొని ముందు నిలిచారు కళాబందాలు డబ్బు సప్పులు వాయిద్యాలతో అంతిమయాత్ర కొనసాగించారు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పార్టీ శ్రేణులు వెంటరాగా అల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంటి నుంచి బొడ్రాయి సెంటర్ ముకుంద థియేటర్ సూర్య థియేటర్ వైయస్సార్ సెంటర్ పూలే సర్కిల్ మీదుగా అంతిమయాత్ర హిందూ స్మశాన వాటిక వరకు చేరుకుంది అంతిమయాత్రలో కళాబందాల అల్లి శ్రీనివాస్ రెడ్డి జీవిత చరిత్రపై ఆటపాటలతో రాగయుక్తంగా ఆలపించారు రెండు గంటల వరకు అంతిమయాత్ర కొనసాగింది అంతేమయాత్రలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య సిపిఎం సీనియర్ నాయకులు సూడి కష్టారెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు ముందు నడిచారు



ఎమ్మెల్సీ తక్కల్లపల్లి పరామర్శ

సిపిఎం సీనియర్ నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి మతదేహాన్ని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు కాంగ్రెస్ నాయకులు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి వైస్ చైర్మన్ మారినేని వెంకన్న సందర్శించి పూలమానవేసి నివాళి అర్పించారు శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు మతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపిన వారిలో నాయకులు ఎడ్ల వేణుమాధవ్ యార్ల మురళీధర్ రెడ్డి ఎడ్ల రమేష్ మంగళంపల్లి కన్నా కొత్త వెంకట్రెడ్డి మందుల రఘు కాటా భాస్కర్ తక్కెళ్ళపల్లి ప్రభాకర్‌రావు అంజయ్య ముల్లంగి ప్రతాపరెడ్డి జిన్నా రెడ్డి పద్మజ మండల వెంకన్న బుద్ధి దేవేందర్ హెచ్ లింగ నాయక్ బత్తుల కష్ణ పంజాల శ్రీను సింగం కృష్ణ మూర్తి సింగ రామ్మూర్తి కాలసాని రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు

సీపీఐ(ఎం) నాయకులు సంతాపం

సిపిఎం సీనియర్ నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి మతి పట్ల సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య సీనియర్ నాయకులు సూడి కష్టారెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య ఆకుల రాజు గునిగంటి రాజన్న అల్వాల వీరన్న కుంట ఉపేందర్ కందునూరి శ్రీనివాస్ శెట్టి వెంకన్న సందర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు సిపిఎం నాయకులు బానోతు సీతారాం నాయక్ సమ్మెట రాజమౌళి దుడ్డేల రామ్మూర్తి గోపి గాడి పెళ్లి ప్రమీల కందునూరి కవిత సత్యవతి చాగంటి భాగ్యమ్మ రావుల రాజు నల్ల సుధాకర్ మల్లేడి కోటయ్య శ్రీనివాస్ భూక్య హరినాయకు బానోతు వెంకన్న మార్తనేని పాపారావు అశోక్ కుమార్ వెంకన్న గౌని వెంకన్న యాకూబ్ అశోక్ పాల్గొన్నారు

ఆశావర్కర్‌పై లైంగిక దాడిని ఖండించాలి

నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుజిన్నా లచ్చయ్య డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ

దళిత ఆశా వర్కర్ పై అత్యాచారం జరిగి వారం రోజులు గడిచినప్పటికీ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, పౌర సమాజం ఈ చర్యలను ఖండించాలని, తక్షణమే అత్యాచారం చేసిన ఆ నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తలతో కలిసి జగిత్యాల ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత ఆశావర్కర్ గత నెల 27న శివరాత్రి రోజు డ్యూటీ పూర్తిచేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా, ఒక కామాంధుడు దౌర్జన్యం చేసి, బెదిరించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగి వారం రోజులవుతున్నప్పటికి పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదష్టకరంమాన్నారు. తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఘటనపై పోలీసుల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి ఘటనలను పునరావతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు



చేయాలన్నారు. మహిళల రక్షణకోసం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దళిత ఆశా వర్కర్ కు మెరుగైన వైద్యం చేయించాలని ఆ నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి నష్ట పరిహారం అందజేయాలని కోరారు. పోలీస్ యంత్రాంగం నిందితునికి అండగా ఉండి, బాధితురాలికి అన్యాయం చేసే వైఖరి అవలంభిస్తున్నట్టు కనపడుతుందన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని. బాధితురాలుకి, ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అంతేగాక ప్రభుత్వ ఉద్యోగం, ఇతర ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కేవీపీఎస్ డిమాండ్ చేసిందన్నారు. ఈ అత్యాచార సంఘటనపై నిర్లక్ష్యం వహించిన స్థానిక పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పి పార్వతమ్మ జి భార్గవి, బి కైక, డి పుష్ప, ఎస్ కె నసీమా, మాధవి, రహేళ, తదితరులు ఉన్నారు.

మహిళలు ఎదిగితేనే సమాజాభివృద్ధి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది అని మహిళలు అని రంగాల్లో రాణించాలని సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ మహిళలు విద్య ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్



టోప్పో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లికె.వీరబ్రహ్మాచారిలు మాట్లాడుతూ సమాజం, కుటుంబం నిజమైన అభివద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు, కత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు, వేడుకలకు హాజరైన డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి, డిఎవో విజయనిర్మల, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, షీ టీమ్స్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద, సిడబ్ల్యుసి మెంబర్ పి.అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి, తదితరులు మహిళా సాధికారత అభివద్ధిపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థులకు ఉపకరణాలు అందజేత

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొల్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గ్రామ వాసి డాక్టర్ బట్టు సారయ్య మండల విద్యా అధికారి రవికుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు ఉపకారణాలను శుక్రవారం అందజేశారు తను చదువు కున్న పాఠశాల అభివద్ధి కొరకు,తన పూర్వ పాఠశాల విద్యార్థులకు తన వంతు కర్తవ్యంగా తన సిల్వర్ జూబ్లీ వివాహ మహెూత్సవ సందర్భంగా 6000 రూపాయల విలువ గల పరీక్ష పాడ్స్, కంపాక్షులు పెట్టెలు, స్కేల్స్, పెన్స్, పెన్సిల్స్, నోట్ బుక్స్, 50 మంది విద్యార్థులకు అందచేయడం జరిగింది ఇక ముందు కూడా పిల్లలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని తెలిపారు. వారి ఉదారతకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు, ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఫరూక్ విద్యా కమిటీ చైర్మన్ రేణుక, సీఆర్పీలు సరేష్, జితేందర్ అంగోత్ ధర్మ, బంజారాతండా ప్రధానోపాధ్యాయులు బాల్య ,సోమ్లా తండా ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయ బృందం కుమారస్వామి, మధుకర్ కోటేశ్వరరావు, రాంచందర్ , నెహ్రూ గ్రామస్తులు, మంగ మహేందర్, బట్టు సురేందర్ వీరన్న పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా..

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ఆకట్టుకున్నారు. ఎంఈవో గా చిలుక తిలక్, ప్రధానోపాధ్యాయులుగా



ఉడుగుల ప్రణీత తో పాటుగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అలరించారు. ఈ సందర్భంగా ఎంఈవో బుధారపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమాండ్ల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకత వెలికితయడానికి ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిరాజు, ప్రదీప్, సురేష్, అంబభవాని, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇన్స్పైర్ మానక్-2025లో మెరిసిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ మహబూబాబాద్

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇన్స్పైర్ మానక్అవార్డ్స్- 2025లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు శుక్రవారం పాఠశాలలో ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఎనిమిదో తరగతి చదువుతున్న దావూద్ బస్సు లోకేషన్ అనౌన్స్మెంట్ సిస్టం అనే ప్రాజెక్టులో, పదవ తరగతి చదువుతున్న నాయిని సాయి శ్రీ బేబీ మానిటరింగ్ సిస్టం యూజింగ్ రాజ్బెర్రీ అనే ప్రాజెక్టులో ఇద్దరు విద్యార్థులు తలా 10000 రూపాయల నగదు బహుమతిని మరియు ప్రశంస పత్రాన్ని పొందారన తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు జాతీయస్థాయిలో సెలెక్ట్ అవడం ఒక ఉదాహరణ అని చాలా సంతోషం వ్యక్తం చేశారు. తరగతి నాలుగు గోడల మధ్య విద్య బోధనలు మాత్రమే కాకుండా వారి సర్వతో ముఖాభివద్ధికి అనుగుణంగా విద్యాబోధన జరుగుతుందని ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపడం ద్వారా మాత్రమే ఇటువంటి విజయాలకు కారణం అవుతాయని, దానికి ఉపాధ్యాయ బందం ఎంతో అంకితభావంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య డీజీఎం చేతన్ మాథుర్ , కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్ రీఛార్జ్ లక్ష్మీనారాయణ, ఏవో సుధాకర్, యాకన్న ఉపాధ్యాయుని బందం పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



ఆరబెట్టిన మొక్కజొన్నలనే మార్కెట్ యార్డ్ లోకి తీసుకురావాలి

సరుకులు చెత్తాచెదారం లేకుండా తీసుకురావాలి

నవతెలంగాణ కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని ఈనామ్ జాతీయ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ అధికారి అమరలింగేశ్వర ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ కే చంద్రం వ్యవసాయ మార్కెట్ సరుకులు తీసుకువచ్చే రైతులకు తెలిపే సూచన ఏమనగా ఆరబెట్టిన మొక్కలను మాత్రమే మార్కెట్ యార్డులో పోయాలి చెత్తాచెదారం లేకుండా సరుకులు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు అంతేకాకుండా మార్కెట్లో ఉండే మార్కెట్ సిబ్బందికి ఇబ్బంది కలగకుండా రైతు సోదరులు గత రెండు రోజుల వరకు మిర్చి అధికంగా వచ్చినందున మరో రెండు రోజుల వరకు మిర్చి ని మార్కెట్ కు తీసుకురావద్దని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై మురళీధర్రాజ్ మార్కెట్ డైరెక్టర్ వసంతరావు పాల్గొన్నారు



మహిళలకు ఘన సన్మానం

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు సమక్షంలో పాఠశాలలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు లేనిదే మనుగడ లేదని, ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబాన్ని చదివించినట్టు అవుతుందని, మహిళల పాత్ర కుటుంబం నుండి మొదలెడితే సమాజం వరకు అద్వితీయమని కొనియాడారు. వారి యొక్క సేవలను గుర్తించి, ప్రతి సంవత్సరం మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటామని చెప్పారు. సమావేశంలో సన్మాన గ్రహీతలు స్వప్న, శౌరి, జహేదా బేగం, అనిత, రాజకుమారి, సుధ, మంజుశ్రీ, భువనేశ్వరి, మంగమ్మ, లక్ష్మమ్మలు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధనా చారి దేవుల, శ్రీశైలం, ప్రకాష్, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, సురేష్, బాబురావు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

-మండల విద్యాధికారిని గాదె అనితా దేవికి సన్మానం

మరిపెడ మండల విద్యాశాఖ అధికారిని గాదె అనితాదేవి మరిపెడ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రీఫైనల్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. వార్షిక పరీక్షల విధానంలో సీటింగ్ అరేంజ్మెంట్ లో విద్యార్థులు చాలా చక్కగా రాస్తున్నారని పాఠశాలను మరియు విద్యార్థులను ప్రశంసించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలను సందర్శించిన ఎంఈఓను ఉపాధ్యాయ బందం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ అనంతరావు, ఉపాధ్యాయులు జనార్ధన చారి, రామ్మోహన్ రావు ఉన్నారు.



పురోహితుని ఇల్లు నిర్మాణం కోసం పూజ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పురోహితుని కోసం ఇల్లు నిర్మాణం కోసం గురువారం పూజా కార్యక్రమం నిర్వహించారు మాజీ ఎంపీ మాలోతు కవిత 10 లక్షల నిధులతో గ్రామస్తులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి సహకారంతో నిర్మాణం కోసం పూజా కార్యక్రమం నిర్వహించారు గ్రామస్తులంతా కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ నలమాస యాకయ్య, మాజీ సర్పంచ్ తులసిరామ్ నాయక్, భూక్య వెంకన్న, భీమగాని యాదగిరి, ముత్యం సుధాకర్, దార్ల రాములు కుడికాల గోపాల్ పాల్గొన్నారు

ఆ ఇద్దరు పోలీసులు సస్పెండ్

నవతెలంగాణ మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజా రామ్ మరియు కానిస్టేబుల్ సుధాకర్ ను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తూ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర పోలీస్ స్టేషన్ పైన విశ్రాంతి గదిలో ఇద్దరు బయట వ్యక్తులతో కలిసి మద్యం సేవించారని సిబ్బందిపై ఆరోపణతో ఫోటో సోషల్ మీడియా లో వైరల్ కాగా ఇట్టి ఘటనపై విచారణ జరిపి హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్ పై మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ రిపోర్ట్ పంపగా ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవ తెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బయ్యారం సిపిఎస్ నందు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఐదవ తరగతి బాల బాలికలే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి చక్కని ప్రతిభ కనబరిచారు. చక్కటి ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థుల చేత సాంస్కతిక కార్యక్రమాలు, నత్య ప్రదర్శనలు చేయించారు. విద్యార్థుల నత్య ప్రదర్శనలతో పాఠశాల ఆవరణ మొత్తం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంధ్యారాణి, బద్రు నాయక్, రూప్లా నాయక్, సునీల్, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నవ తెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి మాట్లాడుతూ..ఈనాటి మహిళలే రేపటి ప్రగతి బాటలు వేసే యోధురాలు అని, అలాగే లింగ సమానత్వం గురించి అవగాహన కల్పించారు. మహిళా సాధికారతకు మద్దతు ఇస్తూ, దీనిని ప్రతి సంవత్సరం వేడుకలు చేస్తున్నారని, ప్రపంచ వ్యాప్తంగా మహిళల హక్కులు, సామాజిక, ఆర్థిక, సాంస్కతిక, రాజకీయ సహకారాల పై అవగాహన కల్పించడమే దీని లక్ష్యమని ఆయన అన్నారు. ఈ ప్రపంచ కార్యాచరణ దినోత్సవాన్ని గుర్తించడానికి అనేక మార్గాలు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు అరుణ, శోభ కుమారి, నజీమా, విజయాలకు పూల మాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షం, ధనుంజయ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రామేశ్వరరావు, దస్తగిరి, రవీందర్, సుధాకర్, కొలిపాక శ్రీనివాస్, శ్రీరామ్, స్నేహ, అఖిల, రోజా తదితరులు పాల్గొన్నారు.

సృష్టికి మూలం స్త్రీ

నవతెలంగాణ మహబూబాబాద్

సృష్టికి మూలం స్త్రీ అని, ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడే దేవతలు పూజలు అందుకుంటారని మహబుబాబాద్ కేంద్రీయ విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపల్ ముఖేష్‌కుమార్ అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. స్త్రీ వివిధ రూపాలలో ఉంటూ, కుటుంబ బాధ్యతే కాకుండా, సమాజం పట్ల కూడా ఎంతో బాధ్యతగా ఉంటూ, నేడు విద్యావంతులై పురుషులతో పాటు సమానంగా అన్ని అవకాశాలల్లో పోటీ పడుతున్నారని అన్నారు. స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అయినప్పటికీ కూడా ఇంకా వివక్షత అక్కడక్కడ కనిపించడం విచారకరమని అన్నారు. మానవతా విలువలు అలవర్చుకోని, వాటిని ఆచరించినప్పుడే స్త్రీలపై జరుగుతున్న వివిధ రకాల అఘాయిత్యాలు నివారించవచ్చునని తెలిపినారు. స్త్రీలకు ఉన్నటువంటి చట్టాల పైన ఇంకా లోతైన అవగాహన కల్పించవలసినటువంటి అవసరం ఉన్నదని తెలిపినారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు మరియు ఇతర సిబ్బందికి మెమెంటోలను అందించి సత్కరించినారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం వద్ద ప్రతిష్టమైన భద్రత

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రం వద్ద ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు గురువారం మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు పరీక్ష కేంద్రం వద్ద ప్రతిష్టమైన ఏర్పాట్లు ఉన్నట్టు పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని లక్ష్మతండాకు చెందిన బానోతు నరేష్ (24), లంబాడి విద్యార్థికు సంవత్సరం బైక్ ప్రమాదం కాగా అతని నడుముకు బలమైన గాయం కాగా చికిత్స పొంది ప్రస్తుతం బాగానే ఉన్నాడు. కానీ నడుము గాయం కారణంగా తనకు ప్రభుత్వ ఉద్యోగం వస్తుందో రాదో అని బాధపడుతు గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేనిది చూసి గడ్డి మందు తాగగా, అది చూసి ఫిర్యాది వెంటనే హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స చేయిస్తూ ఉండగా, నిన్న రాత్రి 11.20 గంటల సమయంలో మృతుడు చనిపోయాడు అని మృతుని తండ్రి బానోతు చిన్న ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ పెద్దవంగర

మండల పరిధిలోని పెద్దవంగర, చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్, చిట్యాల ప్రధానోపాధ్యాయుడు అర్రోజు విజయ్ కుమార్, టీపీయూఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలందరూ పురుషులతో పోటీపడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలు ఒకవైపు కుటుంబం మరోవైపు ఉద్యోగ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు.

ప్రమాదవశాత్తు జామాయిల్ తోట దగ్ధం

మంటలు అర్పిన ఫైర్ సిబ్బంది



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం గ్రామానికి చెందిన బంక శ్రీనివాస్,రమేష్ అనే రైతులకు సంబంధించిన జామాయిల్ తోట ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైన సంఘటన శుక్రవారం రాత్రి.చోటుచేసుకుంది.స్థానికుల,బాధిత రైతుల పూర్తి కథనం ప్రకారం... శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు జామాయిల్ తోటలో నుంచి భారీగా పొగ చుట్టిముట్టి, మంటలు చెలరేగాయని తెలిపారు.వెంటనే భూపాలపల్లి అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పుతున్నట్లుగా తెలిపారు. అగ్ని ప్రమాదంలో 10 గుంటలు జమాయిల్ తోట,డ్రిప్ నాలుగు పైపులు,తోట చుట్టూ వేసిన కట్టెల కంచె అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు. ఆర్థికంగా బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కేటీపీపీ చిమ్మి నుండి బయటకు వస్తున్న బూడిద

బూడిద మయంగా మారిన చెల్పూర్, దుబ్బపల్లి గ్రామం పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడుతున్న బూడిదతో గ్రామాలు అతలాంకుతలం అవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం మూలంగా చిమ్మి నుండి బూడిద బయటికి రావడంతో ఊరంతా బూడిద మయంగా మారింది. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మొదటి దశ 500 రెండో దశ 600 మెగావాట్ల ప్లాంట్ లో రెండు చిమ్మిలు ఏర్పాటు చేశారు. ఆ చిమ్మిల నుండి పొగ బయటకు వస్తుంది. దీంతోపాటు బూడిద కూడా బయటకు వచ్చి రెండు గ్రామాలు చేల్పూర్. దుబ్బపల్లి గ్రామాలలో బూడిదతో కమ్మేస్తుండడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. గత కొన్ని రోజుల నుండి దుబ్బపల్లి గ్రామస్తులు బూడిద మూలంగా అనారోగ్య పాలై మత్యువాత కూడా పడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా మా ప్రాణాలను కాపాడండి అంటూ జన్కో ముందు ధర్నాలు కూడా చేశారు. ధర్నాలు చేసిన అనంతరం ఏదో ఒక హామీ ఇచ్చి ధర్నాను విరమించిన అనంతరం అధికారులు చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దుబ్బపల్లి గ్రామాన్ని తరలించి పునరావాస ప్యాకేజీ అందించేందుకు ఒక ప్రణాళికను కూడా తయారు చేశారు. కానీ సంవత్సరాలా కొద్ది అది అలాగే కొనసాగుతుంది. దుబ్బపల్లి గ్రామస్తులకు పునరావాస ప్యాకేజీ కింద సింగరేణి 1000 క్వార్టర్స్ ఎదురుగా భూమిని కేటాయించి ప్లాట్లను కూడా పెట్టారు. కానీ గ్రామాన్ని తరలించేందుకు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల అలసత్వమా పాలకుల నిర్లక్ష్యము అర్థం కాని పరిస్థితి. గత రెండు రోజులుగా రెండు చిమ్మి ల నుండి బూడిద విపరీతంగా బయటకు వస్తుంది. దీంతో చుట్టుపక్కల గ్రామాలు మొత్తం బూడిదమయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిమ్మి నుండి వస్తున్న బూడిదను అరికట్టాలని లేకుంటే దుబ్బ పల్లి గ్రామాన్ని తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తాడ్వాయి అడవుల్లో చెలరేగిన మంటలు



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ బీరెల్లి-బయ్యారం రోడ్డులో గుట్ట మూల నుండి తాడ్వాయి వరకు, ఇటు బంజర ఎల్లాపూర్ వరకు శుక్రవారం మిట్ట మధ్యాహ్నం నుండి మంటలు చెల్లరేవుతున్నాయి. అటవీ సిబ్బంది చూసుకుంటూ ప్రయాణిస్తున్నారు. కానీ, పట్టించుకోవడం లేదు. మంటలు చెలివేగి చెట్లు తగలబడడంతో పెద్దపెద్ద మంటలు లేస్తున్నాయి. దీంతో ఆదివాసి గ్రామాల ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. గత వారం రోజుల క్రితం ఒడ్డు గూడెం గ్రామానికి చెందిన ఆదివాసి రైతు నాలుగు ఎకరాల మామిడి తోట ఖాళీ దగ్ధమైపోయింది. నిన్న గురువారం కొడిశల గ్రామంలో మంటలు కాలుకుంటూ వచ్చాయి. ఆదివాసులు అందరూ ఏకమై మంటలను ఆర్పేశారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం రాగానే అడవులు కాలడం ఒక ఆనవాయితీగా మారింది. ఫారెస్ట్ శాఖకు తెలిసిన తెలియనట్టుగానే ఉంటుంది. అడవులు కాలకుండా అటవీ శాఖ తీసుకునే చర్యలు విజయవంతంగా పని చేయడం లేదు. ఉత్తుత్తగా నామినల్ ఫారెస్ట్ అధికారులు చర్యలు చేపట్టి గాలికి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతా అధికారులు స్పందించి ఏజెన్సీలోని దట్టమైన అభయారణ్య అడవులను కాలకుంట చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించే ఫారెస్ట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ ప్రేమికులు కోరుతున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ పూర్తి చేయు అంశంపై మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యక్తిగత ఇంటి స్థలాలు, లే అవుట్ల క్రమబద్ధీకరణకు జిల్లా వ్యాప్తంగా 8312 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తు దారునికి క్రమబద్ధీకరణ సమాచారం ఇవ్వాలని, సోమవారం మున్సిపాలిటీతో పాటు అన్ని మండలాల్లో దరఖాస్తుదారులతో సమావేశం నిర్వహించి క్రమబద్ధీకరణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరులోగా ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాయితీ ఈ నెలాఖరు వరకు మాత్రమే వర్తిస్తుందని దరఖాస్తు దారులు ఈ వన్ టై రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్, పంచాయతి కార్యాలయాల్లో దరఖాస్తుదారుల సౌకార్యార్థం హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోజువారీగా దరఖాస్తులు క్రమబద్ధీకరణను సమీక్షించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు అధికంగా ఉన్న మండలాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగమల్ల శంకర్ పై సస్పెండ్ ఎత్తివేయాలి

ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు. పీక కిరణ్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

అకారణంగా సస్పెండ్ గురి అయిన,,పెద్దపల్లి జిల్లా నిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్‌గా, విధులు నిర్వహిస్తున్న లింగంపల్లి శంకర్ పై సస్పెండ్ ఎత్తివేసి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్, జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాటారంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నిట్టూరు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో, స్కూల్ అసిస్టెంట్‌గా, విధులు నిర్వహిస్తున్న,లింగమల్ల శంకర్, తన భార్య జ్యోతి,అదే గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఉపాధ్యాయులు ఎస్ రోషన్ కుమార్, ఆర్ ,వినోద్, కే సమ్మయ్య ద్వారా వేధింపులకు అవమానాలకు అవహేళనకు, గురవుతున్న తరుణంలో పెద్దపెల్లి పోలీస్ స్టేషన్లో, ముగ్గురు ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వారిపై దళిత మహిళ ఉపాధ్యాయురాలని వేధింపులకు గురి చేస్తున్నందుకు, పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయిందన్నారు. అది మనసులో పెట్టుకొని ఉపాధ్యాయురాలు జ్యోతి భర్త లింగమల్ల శంకర్ కు ఎలాంటి సంబంధం లేకపోయినా కుట్రపూరితంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు రోషన్ కుమార్, వినోద్ సమ్మయ్యలు, లింగమల్ల శంకర్ అనే ఉపాధ్యాయుడు, పాఠశాలలో గుడ్ మార్నింగ్ బదులు జై భీమ్ అనిపిస్తున్నాడని సంబంధంలేని విషయాన్ని రాద్ధాంతం చేశారని ఆరోపించారు. లింగమల్ల శంకర్ తన సతీమణి బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి సామాజిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల పుస్తకాలను ఉచితంగా అందజేయడం తప్పాని ప్రశ్నించారు. వారు ఎలాంటి తప్పు నేరం చేయలేదన్నారు,, సదరు ముగ్గురు ఉపాధ్యాయులు కౌంటర్ కేసు నమోదు చేయించాలని కుట్రపూరిత ఆలోచనతో లింగమల్ల శంకర్ కుల మతపరమైన ప్రస్తావన తీసుకొస్తున్నాడని తప్పుడు సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కు, డీఈఓ కు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల చేత ఇప్పించారన్నారు, లింగమల్ల శంకర్ పై సస్పెండ్ ను ఎత్తి వేయించి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని, ముగ్గురు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని కోరారు పవిత్రమైన, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



మహిళలు ఉన్నత శిఖరాలకు ఎదుగాలి

జిల్లా సంక్షేమ అధికారిని కూచన శిరీష

నవతెలంగాణ- ములుగు

మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదుగాలని, సమాజాభివద్ధిలో మహిళల పత్ర కీలకంగా కావాలనీ జిల్లా సంక్షేమ అధికారిని కూచన శిరీష అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగా లని ఆమె కోరారు. మహిళల వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి పౌష్టికాహారం తీసుకోవాలని, మెడిటేషన్, వ్యాయామం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలన్నారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగడం కోసం, ఇతర అంశాల్లో తమ వంతు పాత్రను పోషిస్తూ నిర్ణయాధికారము, భాగస్వామ్యము కలిగి ఉండాలని కోరారు. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లాలోని మహిళా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

గుప్త నిధులు తవ్వకాలకు యత్నం కేసు నమోదు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలం ఎనకపల్లి గ్రామ శివారులో కొంతమంది అనుమానితులు కొన్ని పరికరాలతో గుప్త నిధుల కోసం తవ్వటానికి ప్రయత్నిస్తున్నారని మహదేవపూర్ పోలీసులకు గ్రామస్తుల ద్వారా సమాచారం. వెంటనే మహదేవపూర్ పోలీసులు అక్కడికి చేరుకోగా, అక్కడ ఐదుగురు వ్యక్తులు, ఇంజాపూర్ వెంకటరమణ, ప్రసాద్ గ్రామం అదిలాబాద్ టౌన్ జనగాం జిల్లా, చిల్పూర్ మండల్, శ్రీపతి పల్లి కి చెందిన పల్లపు నరసింహ చౌదర్పల్లి భువనగిరి జిల్లా కు చెందిన షేక్ షరీఫ్ ఉద్దీన్, చందుర్తి, మండల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన రియాజ్ వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన పిల్లి అశోక్ కుమార్‌గా గుర్తించారు. డిజిటల్ మెటల్ డిటెక్టర్ పరికరాలు, తవ్వటకు ఉపయోగించే పరికరాలతో కారులో వచ్చినట్లు తెలిసింది. వారికి ఎన్కపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య అక్కడ గుప్త నిధులు గురించి తెలిపారు. కాగా వారు తవ్వకాల్ని ప్రారంభించారు. సమ్మయ్య పరారీలో ఉన్నాడు. వెంటనే మాదేవపూర్ పోలీసు వారి సామాన్లను, కారును స్వాధీనం చేసుకుని అయిదుగురు వ్యక్తులను శుక్రవారం పట్టుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కే పవన్‌కుమార్ తెలిపారు.

కోటగుళ్ళ గణపేశ్వరునికి పట్టు వస్త్రాల బహూకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు గణపురం మండల కేంద్రానికి చెందిన పింగిళి రమేష్ చందర్ రెడ్డి సూర్య మ్మ దంపతుల కుమారుడు, కోడలుసాదన్ రెడ్డి దీప్తి దంపతులు ఆలయానికి సంవత్సరానికి సరిపడా పట్టు వస్త్రాలను శుక్రవారం బహూకరించారు. గత నాలుగు సంవత్సరాలుగా స్వామివారికి అలంకరించే పట్టు వస్త్రాలను వారు బహుకరిస్తున్నారు. అందులో భాగంగా రూ.16వేల విలువైన పట్టు వస్త్రాలను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి ప్రతి సంవత్సరం పట్టు వస్త్రాలను అందజేస్తున్న పింగిళి రమేష్ చందర్ రెడ్డి సూర్య మ్మ, సాదన్ రెడ్డి దీప్తి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.



ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలతో పాటుగా అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఉద్యమకారుల బంధువుగా మారాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అయుబుద్దిన్ అన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. 250 గజాల ఇంటి స్థలం 25 వేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మేసినేని వెంకటేశ్వరరావు, పేరాల కేశవరావు, కొరిపెల్లి ప్రశాంత్ రావు, మేసినేని గోపాల్ రావు, ఠాకూర్ రమేష్ సింగ్, కొరిపెల్లి రామకష్ణ, మేసినేని దేవేందర్, కొరిపెల్లి కష్ణారావు, పిడుగు సమ్మయ్య పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాల్ పోస్టర్

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని పలు ప్రధాన కూడళ్లలో మావోయిస్టులకు వ్యతిరేకంగా గురువారం రాత్రి తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో వాల్ పోస్టర్లు వెలిశాయి. ఈ వాల్ పోస్టర్లలో మావోయిస్టులు వద్దు అభివద్ధి అనే నినాదంతో పాటు శాంతియుతమైన జీవితం మానవ హక్కుని అని తెలియజే శారు. అంతేకాకుండా అనుమానితుల సమాచారం పోలీసులకు ఇచ్చి వారికి సహకరిద్దామని ఈ వాల్ పోస్టర్లను వేశారు. వాల్ పోస్టర్లు వేసిన వారు ఎవరనేది తెలియడం లేదు ఈ పోస్ట్ ఈ వాల్ పోస్టర్లను ఎవరు వేశారు అనే విషయాన్ని తెలుసుకునేందుకు పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టంగా అమలు చేయాలి

మహిళల్లో చైతన్యం రావాలి : ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిప్రేమలత.



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

అంగన్వాడీ టీచర్లు పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టంగా అమలు చేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ ప్రేమలత అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో శుక్రవారం ఐసీడీఎస్ ఏటూరునాగారం ప్రాజెక్టు ఆధ్వర్యంలోనీ అంగన్వాడీ టీచర్లకుప్రాజెక్టు సమావేశం జరిగింది.మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలకు చెందిన వివిధ సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా సెక్టార్ల వారీగా ఆయా సూపర్వైజర్లతో సిడిపిఓ సమీక్ష నిర్వహించారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు విధుల్లో ఉన్నప్పుడు తప్పకుండా యూనిఫాం ధరించాలని సూచించారు. అలాగే పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన అభ్యసన కిట్ లను ఉపయోగించి పిల్లలకు బోధన చేయాలన్నారు. అంగన్వాడీ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, టి హెచ్ ఆర్, ప్రీస్కూల్ పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా లబ్ధిదారులకు అందించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి వచ్చిన సిబ్బందితో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. సందర్భంగా సిడిపిఓమాట్లాడుతూ మహిళల్లో చైతన్య వచ్చినప్పుడే మహిళా దినోత్సవానికి పూర్తి సాధికారత చేకూరుతుందన్నారు. సమాజంలో వెనుకబాటుకు గురైన వర్గాలను గుర్తించి సమానత్వం వైపు నడిపించాలన్నారు.అనంతరం స్థానిక వైద్యాధికారిణి సుమలత, జి సి డి వో రమాదేవి లు మహిళల ఎదుగుదలపై వివరించారు. ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్వైజర్లు పుష్పవతి, ఆఫ్రిన్, శ్రీవిద్య, వెన్నెల, కమల, విజయలక్ష్మి, విజయ కుమారి, చంద్రకళ, ఆఫీస్ సిబ్బంది మీర్జా బేగ్, ఇమ్రాన్, వెంకటరావు, పోషన్ అభియాన్ సిబ్బంది ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్స్పైర్ అవార్డుకు సెయింట్ ఆంథోనీస్ విద్యార్థిని అక్షయనాయక్ ఎంపిక



నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థిని ధరావత్ అక్షయ నాయక్ ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన పోటీలో అడ్జస్టబుల్ చైర్ విత్ అంబ్రెల్లా ఫర్ ఫార్మర్స్ అనే కాన్సెప్ట్ కు ఇన్స్పైర్ అవార్డు స్కీం 2024 – 25 కు ఎంపికైన సెయింట్ ఆంథోనీస్ 9వ తరగతికి చెందిన ధరావత్ అక్షయ నాయక్ ను పాఠశాల కరస్పాండెంట్ యారవ కవితా రెడ్డి, హెడ్మాస్టర్ కందాల రమేష్, పాఠశాల డైరెక్టర్స్ బొల్లం రవి, సానికొమ్ము వెంకటప్పారెడ్డి, ఏళ్ల మధుసూదన్ లు, సైన్స్ టీచర్స్ లు ఘంగా అభినందించారు.

దనసరి సూర్య, భానోత్ రవిచందర్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ- ములుగు

ములుగు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడేపు రాకేష్ కూతురు 21 వ రోజు(పురుడు) కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ శుక్రవారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేపాల్ రావు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవ్ సింగ్,యూత్ నాయకులు నాంపల్లి సుమన్,తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

వెంకటపూర్ మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన దుడపాక నవీన్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం, ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ఎస్సీ కాలనీకి చెందిన బలుగూరి విజయ సూరయ్య దంపతుల కుమారుడు వివాహ రిసెప్షన్ కి యువజన రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర్య హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి ,ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు,ములుగు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోడ సతీష్,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి కొగిల రాంబాబు,సుమన్,సమ్మయ్య,క్రాంతి ,మహేందర్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు అడ్డంకులను తొలగించాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏటూరు నాగారంఅభివద్ధి కోసం క్రాస్ రోడ్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని నేషనల్ హైవే అధికారులు అడ్డుకున్నారని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు శుక్రవారం మండల కేంద్రానికిచెందిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేంద్ర హెూం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ ని కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. పార్టీలకు అతీతంగా విగ్రహ నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు కావాలని కొంతమంది నిర్మాణాన్ని అడ్డుకున్నట్లు తెలిసిందన్నారు ఈ విషయంపై స్పందించి విగ్రహ నిర్మాణానికి సహకరించాలని అందరూ మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

ఈనెల 9న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశాన్ని విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి

నవతెలంగాణ- ములుగు

ఈనెల 9 జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10:00 గంటలకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశం నిర్వహించడం జరుగుతుందని సమావేశానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆమె కోరారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ , గ్రామీణాభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ లు హాజరు అవుతారని అన్నారు. ములుగు జిల్లాలోని అన్ని మండలాల నాయకులు, నాయకురాల్లు, మహిళా నాయకులు, అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని ఆమె కోరారు.

బాధిత కుటుంబానికి రిటైర్డ్ ఉద్యోగుల పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పుప్పాల రామారావు కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తు మతి మతిచెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి, అసోసియేషన్ సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు కంపాటి కష్ణమూర్తి, గౌరవ అధ్యక్షుడు ఏణవంక నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మార్త వెంకట రమణయ్య, కోశాధికారి మామిండ్ల చంద్రమౌళి, కార్యదర్శి జూనుతుల రవీందర్ రెడ్డి, బోనాల శంకర్, జంగిలి సుధాకర్ రావు, రేగూరి లక్ష్మారెడ్డి, మచ్చిక లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు శుక్రవారం కాసి%శీ%దేవిపేట గ్రామంలో ఇటీవల మతి చెందిన ఓదెల సాంబయ్య కుటుంబాన్ని కాసి%శీ%దేవి పేట (మాజీ సర్పంచ్) కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్ పరామర్శించి 50 కేజీల బియ్యం, 2500 రూపాయలు నగదు ఆర్థిక సహాయంగా అందించి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్నిండ్ల ప్రదీప్, మద్దెల రితీష్ కుమార్, మర్రి సంపత్, ముస్కుల భరత్, రాజు, గుండాల వేణు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిని గొడ్డలితో హత్య చేసిన తనయుడు




నవతెలంగాణ-ఎల్కతుర్తి
తల్లిని దారుణంగా గొడ్డలితో నరికిచంపిన సంఘటన మండలంలోని వీర నాయకుడు గ్రామంలో శుక్రవారం రాత్రి 8.30 గంటలకు చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్ఐ అక్కినేపల్లి ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన చదిరం రేవతి (40)కూలి పని చేసుకుంటూ జీవిస్తుంది. భర్త కుమారస్వామి గతంలోనే చనిపోయాడు. రేవతి కుమారుడు చదిరం అజయ్ (22) గొడ్డలితో నరికి చంపాడు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితున్ని అదుపులోకి తీసుకునీ విచారిస్తున్నట్లు సిఐ పులి రమేష్ తెలిపారు.

అంతర్జాతీయ ఆంగ్ల విభాగం సదస్సు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ లో ఆంగ్ల విభాగం తరపున రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసినట్లు కళాశాల ఆంగ్ల విభాగం కన్వీనర్ రామ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం మీడియా సమాజ శాస్త్రాల వంటి రంగాలతో ఆంగ్లం ఎలా కలిసిపోతుంది అలాగే ఆంగ్లభాష సాహిత్యం సామాజిక మార్పుకు ఎలా దోహదపడుతుందని అంశంపై అంతర్జాతీయ స్థాయి నిపుణులు ఆంగ్లభాష వేత్తలు విద్యావేత్తలు ప్రారంభ సమావేశం రోజు చర్చలు జరిపారు.

పద్మశాలీ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-శాయంపేట
మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో శుక్రవారం పద్మశాలి కులబాంధులందరి సమక్షంలో పద్మశాలి కుల గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాయంపేట గ్రామ అధ్యక్షునిగా బాసాని ప్రకాష్, ఉపాధ్యక్షులుగా మామిడి మారుతి, తుమ్మ ప్రభాకర్, ప్రధానకార్యదర్శిగా మంత్రి రమేష్‌బాబు, సహాయ కార్యదర్శులుగా బాసాని నవీన్, బత్తుల రాజేష్, కోశాధికారిగా గొట్టిముక్కుల రమేష్, కార్యవర్గ సభ్యులుగా కడారి చంద్రమౌళి, బత్తుల శ్రీధర్, మార్త రాజు, కందగట్ల గోపాల్, పసునూటి తిరుపతి, దిండిగాల రమేష్, చల్లా శ్రీనివాస్, బాసని శ్రీనివాస్, దుబాసి రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాజేష్ శర్మకు అభినందనలు

నవతెలంగాణ-శాయంపేట
మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్గా పని చేస్తున్న రాజేషశర్మ గత నెలలో జరిగిన అంతర్జాతీయ కవిత పోటీలలో పాల్గొనగ శుక్రవారం ఎక్సెన్స్ సరిఫికెట్ పొందాడు. ఈ సందర్భంగ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనం వెంకటేశ్వరరావు రాజేష్ శర్మకు సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మెంబర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కోగిల అరవింద్ రైలు నుంచి జారీ పడి కాళ్లు చేతులు పోగోట్టుకొని చికిత్స పొందుతు మతి చెందాడు శుక్రవారం సామాజిక సేవకుడు అమ్మ అశోక్ అరవింద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం అశోక్ మాట్లాడుతూ అరవింద్ కుటుంబ పరిస్థితిని చూసి కేటీఆర్ తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాకు రూ.50వేల ఆర్థిక సహాయం పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోగిల రవి శంకర్, గోపాల్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని శాయంపేట, కొప్పుల గ్రామాలలోకి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సబ్ స్టేషన్ల మరమ్మత్తుల నిమిత్తం నేడు ఉదయం 8గంటల నుండి 12 గంటలకు విద్యుత్కు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ చందూలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఎర్రబెల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-వేలేరు
మండలంలోని ఎంపీపీఎస్ ఎర్రబెల్లి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో హెచ్‌ఎంలుగా విద్యార్థి భుక్యా అభిషేక్, ఎంఈఓ గా విద్యార్థి బేల హర్షవర్ధన్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు బి. స్రవంతి, కె అవంతిక, జె శ్రీవర్షిణి, బి రాధిక, జి .మేఘన, ఉమేష్, కిరణ్ బాయ్, పిఇటిగా కోల రిషివర్ధన్ వ్యవహరించారు. మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్‌ఎం గణప తి నాయక్ మహిళా ఉపాధ్యాయులు ఎం.రాధిక, రమాదేవి, జ్యోతి, సంగీత, శ్రీదేవి, అంగన్వాడి టీచర్ కరుణ, స్కావెంజర్, మధ్యాహ్నం భోజన కార్మికులను సన్మానించారు.

పద్మశాలీ మహాసభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ధర్మసాగర్
మార్చి 9వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న 17వ అఖిల భారత పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలని అఖిల భారత పద్మశాలీ సంఘం హనుమకొండ జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీరాముల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో పద్మశాలి మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ధర్మసాగర్ పద్మశాలి సంఘ నాయకులు గుర్రపు లక్ష్మీనారాయణ,మండల వెంకటేశ్వర్లు ,సదానందం, యువజన నాయకులు గుర్రపు రాజేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దామెర
దామెర మండల పరిధిలోని దుర్గంపేట గ్రామనికి చెందిన ముత్యాల.గణేష్ ఇటీవల అనారోగ్యం తో మతి చెందగా గ్రామంలోని గౌడ సంఘం యూత్ సభ్యులు వారి కుటుంబన్ని పరామర్శించి తమవంతు సహాయంగా 60.500 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చీకటి రాజకీయలతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
ఇటీవల జరిగిన టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం బీజేపీ, బిఆర్ఎస్ చీకటి రాజకీయలతోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి వీరమాల్ల రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఎక్కడా చెక్కు చెదరలేదుగత పదేళ్ళలో బీఆర్ఎస్ చేసిన అడ్డగోలు అవినీతి తో కేసీఆర్ కుటుంబం అనేక కేసులలో ఉందని, బీఆర్ఎస్, బీజేపీ లు వారి లాభాల కోసం పని చేస్తున్నాయి.గత పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచే ఈ ఒప్పందాలు అమలు అవుతున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ పూర్తిగా లోపాయకారి ఒప్పందం తో బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే బీజేపీ 8 సీట్లు గెలిచిందని అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ 22 మంది ఆ ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఉన్న కూడా పోటీకి దూరంగా ఉండి బీజేపీని గెలిపించింది. ఇది తాత్కాలిక విజయమే ఈ ఎన్నికలకు రాబోయే ఎన్నికలకు ఏమి సంబంధం ఉండదన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి
మండలంలోని దామెర గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నియోజక వర్గ కార్యదర్శి సాతురి రాజమౌళి, సాతుహూరి చంద్రమౌళి తల్లి పాపమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా వా కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులు పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెప్యాల ప్రకాష్, కండె సుధాకర్, తొందూరి ఎల్లన్న, మ్యాక రమేష్, చింతకింద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు మాతృవియోగం

నవతెలంగాణ-పాలకుర్తి
మండలంలోని తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్‌కు మాతృవియో గం కలిగింది. శ్రీనివాస్ మాతమూర్తి పోగు గోపమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మతి చెందడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు ఫోన్లో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ను పరామర్శించారు.

ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలి

నవతెలంగాణ-పరకాల



ఎస్సీలను ఏ బీసీలుగా వర్గీకరించడం ద్వారా మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందని, తక్షణమే ఏబిసిడిలుగా వర్గీకరించి చట్టం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి షేక్ శంకర్‌మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కామరెడ్డి పల్లి గ్రామంలో మాదిగలు డప్పు కళాకారులు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఏక శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ద్వారానే ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఏబీబీసీలుగా వర్గీకరించడం ద్వారా 57 కులాలకు విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో అవకాశాలు కోల్పోతారన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు హనుమకొండ విజయ్ మాదిగ,కొయ్యడ అఖిల్,తిక్క రాజు,నాగెల్లి రఘు,కొయ్యడ జశ్వంత్,కొయ్యడ కొమరయ్య, కొయ్యడ రాజేష్,శ్రీపతి శివాజీ, తిక్క యశ్వంత్ మాదిగలు కామారెడ్డి పల్లె గ్రామ మాదిగ కుల పెద్దలు పాల్గొన్నారు.

పాలకుర్తి మాజీ సర్పంచ్ రామచంద్రం అస్తమయం




- రామచంద్రానికి కన్నీటి వీడుకోలు
- రామచంద్రం అంటేనే యతిరాజారావుకు వణుకు
- పాలకుర్తి పట్టణ అభివద్ధిలో ప్రత్యేక ముద్ర
- పలువురు ప్రముఖుల సంతాపం

నవతెలంగాణ-పాలకుర్తి
తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ మనవడు, పాలకుర్తి గ్రామ పురోగతిలో కీలకంగా పని చేసిన, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం శుక్రవారం తెల్లవారు జామున మరణించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పాలకుర్తి లో గల తన స్వగహంలో విశ్రాంతి పొందుతున్న రామచంద్రం ఇంట్లోనే కన్నుమూశారు. ఐలమ్మ మనుమడు, మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం 1953లో జన్మించాడు. పాలకుర్తి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివిన రామచంద్రం చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని చాటేందుకు సిపిఐలో చేరారు. 1975లో సిపిఐతోనే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. యువజన విభాగంలో పని చేస్తూ, మూడు సంవత్సరాల తర్వాత సిపిఎం పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరారు. 1981 నుండి 2001 వరకు 20 సంవత్సరాలు సర్పంచుగా పాలకుర్తి గ్రామ ప్రజలకు ఎనలేని సేవలందించారు. రామచంద్రం రాజకీయ జీవితం పోరాటాలతోనే గడిచింది. యతి రాజారావు ఎమ్మెల్యేగా ఉండటంతో రాజకీయంగా యతి రాజారావును ఎదిరిస్తూనే గ్రామాభివృద్ధిలో సహాయ సహకారాలు తీసుకున్నాడు. యతి రాజారావు పాలకుర్తికి రావాలంటేనే భారీ బందోబస్తుతో పాలకుర్తిలో అడుగు పెట్టేవారు. 1997-98 ప్రాంతంలో పాలకుర్తి తహసిల్దార్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన టిడిపి బహిరంగసభలో అప్పటి కలెక్టర్ ఆదిత్యనాథ్ రాజకీయపార్టీ వేదికపై పాల్గొనడంతో రామచంద్రంతో కలిసి సిపిఎం నాయకులు ప్రతిఘటించి కలెక్టర్‌ను పార్టీవేదిక నుండి కిందికి దింపిన ఘనత దక్కించుకున్నారు. 1998లో పేదలకు అండగా నిలిచిన రామచంద్రం పాలకుర్తిలో గల అంగడి ప్రాంతంలో గల ప్రభుత్వ భూమిలో ఎసిరెడ్డి నగర్ పేరుతో గుడిసెలను వేయించారు. మూడుపర్యాయాలు ఓటమెరుగని నాయకుడిగా పాలకుర్తి సర్పంచుగా విజయం సాధించిన రామచంద్రం రెండు పర్యాయాలు ఓటమిపాలు కావడంతో ఒకసారి సిపిఎం అభ్యర్థిగా జెడ్పిటిసిగా ఓడిపోయారు. 1995లో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా రామచంద్రానికి సిపిఎం అవకాశం ఇవ్వడంతో రామచంద్రం నిరాకరించారు.రామచంద్రం తన సర్పంచ్ పదవీ కాలంలో పాలకుర్తి గ్రామ పురోగతిలో కీలకంగా పని చేశారు. భవిష్యత్తులో ఎదిగే గ్రామం, పెరిగే జనాభా కనుగుణంగా ఎంతో ముందు చూపుతో పని చేశారు. గ్రామంలో విశాలమైన రోడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు, అప్పట్లోనే 100 ఫీట్ల రోడ్లను ఏర్పాటు చేసిన ఘనత రామచంద్రంకే దక్కుతుంది. రామచంద్రం ముందుచూపుతో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో అనేకమంది నిరాశ్రయులు కాకుండా కట్టడి చేసేందుకు దోహద పడింది. రాజీవ్ చౌరస్తా నుండి డాక్టర్ మంద బుచ్చిరెడ్డి ఆసుపత్రి, గ్రామపంచాయతీ నుండి స్టేషన్ ఘనపూర్ కు రోడ్డు మార్గం కోసం పాలకుర్తి గ్రామానికి చెందిన దేవేందర్రావు కుట్రలు చేసినప్పటికీ రామచంద్రం ధైర్యసహసాలతో రాజీవ్ చౌరస్తా నుండి పంచ గుల్ల వరకు రోడ్డు నిర్మాణానికి నడుం బిగించి ప్రజల సహకారంతో సాధించుకున్నారు.

గ్రామ సర్పంచ్ గా 20 ఏండ్ల ప్రస్థానంలో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాలకుర్తి ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డులు పొందింది. సిపిఎం సర్పంచ్ గా ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాన పార్టీలకు దీటుగా పని చేసిన ఆయన గ్రామానికి ఈ అవార్డులు రావడం విశేషం.

యువ నాయకునిగా పని చేస్తూన్న సమయంలోనే రామచంద్రం, ఉప సర్పంచ్ అవిరినేని సోమేశ్వరరావు వంటి వారితో కలిసి చేసిన ఉద్యమాల్లో భాగంగా అనేక సార్లు జైలుకు వెళ్లారు. రైతులు, కూలీల కోసం పోరాడే క్రమంలో ఆయనపై రాజకీయక కేసులు కూడా అయ్యాయి. కేసులను రామచంద్రం ధైర్యంగా ఎదుర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి అయిలమ్మ మనవడిగా ఐలమ్మ విగ్రహాన్ని మొదట పాలకుర్తిలో ఏర్పాటు చేశారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటవడం, వాటిలో చాలావాటిని రామచంద్రం చేతే ఆవిష్కరించడం జరిగాయి. ఐలమ్మ విగ్రహాల ఏర్పాటుతో రామచంద్రం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చారు. ఐలమ్మ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని, ఐలమ్మ వారసురాల్లో ఒకరికి మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం ఇస్తామని ప్రకటించారు. మాజీ సీఎం సీఎం కెసిఆర్ సైతం రామచంద్రం కుటుంబాన్ని పిలిపించుకుని అభినందించి, సత్కరించి, తగిన గుర్తింపునిస్తామని ప్రకటించారు.

పాలకుర్తి మాజీ సర్పంచ్ రామచంద్ర మతి చెందడంతో ప్రభుత్వ పరంగా దహన సంస్కారాల నిమిత్తం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న లు రామచంద్రం కుటుంబానికి 10వేలు సహాయాన్ని రామచంద్రం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఆర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రం మతి పట్ల పలువురి సంతాపం

సుదీర్ఘ రాజకీయ నాయకుడు, ఐలమ్మ మనవడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం శుక్రవారం రాత్రి మతి చెందడంతో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫోన్లో రామచంద్రం కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రామచంద్రం పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి రామచంద్రం కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా లతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ లతోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, రజక వత్తిదారుల సంఘం నాయకులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

కార్మికుల బోనస్ పీఎఫ్ కొరకు కార్మిక సంఘాల ధర్నా



నవతెలంగాణ-నక్కలగుట్ట
శ్రీరస్తు వెండి మాల్, కళ్యాణ లక్ష్మి షాపింగ్ మాల్ హన్మకొండ వ్యాపార సంస్థలో చాలా సంవత్సరాల నుండి సుమారుగా 100 మంది వివిధ కేటగిరీలో పనిచేస్తున్న కార్మికులకు రావలసిన లేబర్ చట్టప్రకారం సర్వీసు, బోనస్, బకాయి పీఎఫ్ జమ, ఇతర లావాదేవీలు చెల్లించాలని, మాల్ యజమాన్యం వెంటనే చెల్లించాలని శుక్రవారం శ్రీరస్తు వెడ్డింగ్ మాల్ , కళ్యాణ లక్ష్మి షాపింగ్ మాల్, ముందు 2,వ రోజు కార్మికులు ధర్నాకార్యక్రమం నిర్వహించారు. ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరయ్యిన ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ షాపింగ్ మాల్ యాజమాన్యం వారు కార్మికులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా 2024 అక్టోబర్ నుండి షాపింగ్ మాల్ ను మూసి వేయడం కార్మికులు పని చేసిన కాలంలో రావలసిన లేబర్ చట్ట ప్రకారం లావాదేవీలు యజమాన్యం వారు కార్మికులకు చెల్లించకుండా చట్టాన్ని తుంగలో తొక్కడమే అవుతుందన్నారు. కార్మికులందరూ యజమాన్యం వారిని అనేకసార్లు వారికి రావలసిన లావాదేవీలు అడిగినప్పుడు వేరే షాపింగ్ మాల్ వారికి ఇస్తున్నామంటూ కాలయాపన చేస్తూ గత 5, నెలలు గా కాలయాపన చేయడం వలన కార్మికులు వేరేచోట పని దొరకక కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా మాల్ యాజమాన్యం వారు స్పందించి వెంటనే కార్మికులకు రావలసిన లావదేవులన్నీయు చెల్లించాలని, అదేవిధంగా గత 2 సంవత్సరాల నుండి కార్మికుల పిఎఫ్ కు సంబంధించిన ఖాతాలో యజమాన్యం వారు జమ చేయలేదని వెంటనే బకాయి పీఎఫ్ జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని రాజకీయ పార్టీలను, కార్మిక సంఘాలను ఐక్యం చేసి భవిష్యత్తులో మరింత ఆందోళన,పోరాటాలు చేయడానికి సిద్ధమనిఅన్నారు. ఈ ధర్నా కార్యక్రమం లో టి వెంకటేశ్వర్లు, ఎస్.వెంకట్ నారాయణ, జనగాని నాగరాజు, యం.రమేశ్, గాండ్ల జయ, గూడూరు రాధిక, బి రమాదేవి, లావణ్య,ఎండి.ఎజాస్, ఎం.సందీప్, ఎం.మహేష్, బి.నవీన్, ఎండి.అమిద్ ఆలీ, జి.రాజేష్ ఖన్నా, కొండి సురేష్, ఎన్. ప్రవీణ్, సిహెచ్.రమేష్, బి.మహేందర్, కే.యాదగిరి, జి. సదానందం, పనిచేసిన కార్మికులు పాల్గొన్నారు.

స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం కుట్రలను ప్రతిఘటించండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని, ఇది భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలోని విద్యారంగం పట్ల వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయడమేనని పిడిఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పథ్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా తెలిపారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం హనంకొండ ప్రెస్ మీట్ నిర్వహించి, కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, నాయకులు పి.అనూష, కేయూ అధ్యక్షులు బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, జిల్లా నాయకులు గణేష్, యాదగిరి పాల్గొన్నారు.

ఇటికాలపల్లి స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట
మండలంలోని ఎంపీపీఎస్ ఇటికాలపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీఈవోగా జే యశ్వంత్, హెచ్‌ఎం గా డి నవ్య వ్యవహరించారు. ప్రథమ బహుమతి శిరీన్ , ద్వితీయ బహుమతి రెహాన గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో ఇర్రి వెంకట్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సతీష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు,రాధ, విజయలక్ష్మి మడూరి వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ-వేలేరు
మధురమైన పాటలగళం, తన కలంనుండి జాలువారిన రచన, పలు సంస్థల నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, తన బోధనతో పద్య, గద్య రచనలో మెలకువలు నేర్పుతూ ఎంతోమంది విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందిస్తున్న జెడ్పిహెచ్ఎస్ వేలేరు తెలుగు ఉపాధ్యాయురాలు పోతుల ఉమాదేవితో అంతర్జాతీయమహిళాదినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ

నవ తెలంగాణ : నమస్కారం మేడం.అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

ఉపాధ్యాయురాలు : నమస్కారం..థాంక్యూ

నవ తెలంగాణ : మీ ఊరు, కుటుంబం గురించి ?

ఉపాధ్యాయురాలు : నా పేరు పోతుల ఉమాదేవి ప్రస్తుత వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట మా స్వగ్రామం. మా వారు శ్రీ పిన్నింటి రాజిరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులు. పిల్లలు బాబు అఖిల్ రెడ్డి, పాప శ్రీజారెడ్డి, హనుమకొండలో ఉంటున్నాం. నేను పుట్టింది సుప్రసిద్ధ సాహితీవర్యులు ఒద్దిరాజు సోదరులు జన్మించిన పుణ్యభూమి, వాలీబాల్ క్రీడకు మారుపేరుగా నిలిచిన ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి గ్రామం, మండలం. మాబాపు కీర్తిశేషులు పోతుల అప్పారెడ్డి. పంచాయతీరాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా పనిచేశారు. అమ్మ రాములమ్మ గహిణి. నాకు ఇద్దరు సోదరులు.

నవ తెలంగాణ : విద్యార్హత, విద్యాభ్యాసం, గురించి వివరిస్తారా ?

ఉపాధ్యాయురాలు : విద్యాభ్యాసం విషయానికి వస్తే మా బాపు ఉద్యోగం వల్ల అనేకానేక పాఠశాలల్లో చదువు కొనసాగింది. నేను డిగ్రీ చివరి సంవత్సరంలో ఉండగా నన్ను ప్రాణంగా చూసుకునే మా బాపు నాకు శాశ్వతంగా దూరమయ్యారు. భగవంతుడు పొరపాటు చేశాను అనుకున్నాడేమో అర్థం చేసుకునే భర్తని ఇచ్చాడు. మా బాపులేని చింతలో ఉండగా నా దిగులును తుడిచేయడానికి, నాలోని భాషాభిమానం చూసి నన్ను మావారు ఎం.ఏ. తెలుగు చేయించి తదనంతరం వారి విశేష సహకారం వల్ల నేను తెలుగు భాషోపాధ్యాయురాలినయ్యాను.

నవ తెలంగాణ : మీ సాహితీ ప్రస్తానం వివరిస్తారా ?

ఉపాధ్యాయురాలు : ఇక నా సాహితీ ప్రస్థానం మా బాపు పాటతోనే మొదలైంది అనవచ్చు. మా బాపు, మా అన్నయ్యలు పాటలు పాడేవారు వారితో శతి కలుపుతూ పాటలతోటలో ఊయలూగుతూ పాటల్లోని రాగాన్నీ, భావాన్నీ, సాహిత్యాన్నీ ఆస్వాదించాను. అలాగే బతుకమ్మ పాటలు, భక్తి పాటలు పాడుతుంటే పాటపై మమకారం పెరిగింది.

నవతెలంగాణ : మీ వృత్తి, ప్రవృత్తి గురించి వివరిస్తారా ?

ఉపాధ్యాయురాలు : వత్తిలో భాగంగా విద్యార్థులకు కవితలు రాయడంలో మెళకువలు నేర్పడము. భాషాభిమానిగా... నా కర్తవ్యంగా... నా విధిగా... దేశభక్తి నైతికవిలువలు పెంచే దిశగా...విద్యార్థులచే ఏకపాత్రలు నాటికలు వేయించడం.. పాటలు, పద్యాలు నేర్పించడం కథలు చదివించడము రాయించడం... వివిధ పోటీల నిర్వహణ... సాంస్కృతిక కార్యక్రమాలు చేయించడం. వృత్తి, ప్రవృత్తి రెండు ఒకదానికొకటి పెనవేసుకునే అదష్టం అందరికి రాదు. కానీ నా వత్తి వల్ల పిల్లలకు భాష నేర్పుతూ వారికోసం సందర్భానుసారం పాటలు రాసి పాడించడం, కవితలు కథలురాసి చదివించడం, పాఠశాలలో అనేక దినోత్సవాలు, జయంతులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రధాన పాత్ర పోషిస్తూ విద్యార్థులతో మమేకమై నాకు తెలియకుండానే చాలా సాహిత్యాన్ని రచించి ప్రవత్తిలో కూడా రాణించాను. ముందు తరాలకు కవులను అందజేసే బాధ్యత నాపై ఉందని భావించి విద్యార్థులచే కవితలు ,అనేక ప్రక్రియల్లో రచనలు చేయించి నా సంపాదకత్వంలో ఒక పుస్తకాన్ని (చెన్నూరు బాల కవితాహారం) ముద్రించి జనగామ జిల్లా విద్యాశాఖాధికారి చేతులమీదుగా ఆవిష్కరింపజేశాను.

నవతెలంగాణ : ఎంత కాలం నుండి రచనలు చేస్తున్నారు?

ఉపాధ్యాయురాలు : చిన్నప్పటి నుండీ....కానీ వాటిని నిక్షిప్తపరచుకోవడము మాత్రం 2009 నుండి.

నవ తెలంగాణ : పొందిన పురస్కారాలు?

ఉపాధ్యాయురాలు : 2017 రోటరీ క్లబ్ తరపున ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక,2018లో జోనల్ స్థాయిలో లయన్స్ క్లబ్ వారి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2019లో టిపస్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2019లో పాఠశాల తరపున స్వీయరచనతో బతుకమ్మ పాటను వీడియోగా తీశాం. (తంగెళ్ళు పూశాయి రారండి), 2021లో రోటరీ క్లబ్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారం డిఈఓ నారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకున్నాను.

నవతెలంగాణ : మీరు పొందిన సాహితీ పురస్కారాలు?

ఉపాధ్యాయురాలు : ఉపాసం వారి ఉగాది పురస్కారం, తెలుగు రచయితల సంగం వారిచే పలు అవార్డులు వారి మహిళా దినోత్సవ పురస్కారం, కవితా దినోత్సవ పురస్కారం, కాళోజి కవిసమ్మేళన పురస్కారం,యాదాద్రి శిల్ప కళా వైభవ పురస్కారం, మనుమసిద్ధి కవన వేదికకు (నెల్లూరు) వరంగల్ అర్బన్ జిల్లాకు స్టీరింగ్ సభ్యురాలుగా ఎటపికై బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

నవతెలంగాణ : మీ దగ్గర విధ్యాభ్యాసంపొందిన విద్యార్థుల ప్రతిభకు కొన్ని మచ్చుకు వివరించండి?

ఉపాధ్యాయురాలు : 2017లో వల్లంపట్ల ఆర్ట్స్ అకాడమీ వారు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన వేమన పద్యాల రాత పోటీలో అప్పుడు నేను పనిచేస్తున్న పాఠశాల (చెన్నూరు) విద్యార్థులకు ప్రథమ ద్వితీయ రెండు బహుమతులు గెలుచుకున్న సందర్భంగా గైడ్ టీచర్‌గా ...ప్రముఖ కవి అంపశయ్య నవీన్, డిఈఓ నారాయణరెడ్డి, కేయూ డీన్, హనుమకొండ ఆర్ట్స్ కళాశాల ప్రధానాచార్యులు బన్న అయిలయ్య చేతుల మీదుగా పురస్కారం విద్యార్థులకు నగదు బహుమతి లభించడం.2021లో విద్యార్థులచే సరళ శతకం రాయించి నేను సంపాదకత్వం వహించిన " చెన్నూరు బాల కవితా హారం" పుస్తక ముద్రణం.

నవతెలంగాణ : ప్రస్తుతం పనిచేస్తున్న పాటశాలలో మీ దగ్గర విధ్యాభ్యాసంపొందిన విద్యార్థుల ప్రతిభకు కొన్ని వివరించండి?

ఉపాధ్యాయురాలు: నేను ప్రస్తుతం పనిచేస్తున్న జెడ్పిహెచెస్ వేలేరు విద్యార్థులకు, 2024 లో మణిపూసలు మాత్రా ఛందస్సులో రచన చేయడం నేర్పడం వల్ల 10తరగతి విద్యార్థి సోషల్ ఫోరం (ఎన్నికల అవగాహన అంశం) వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహించిన జిల్లాస్థాయి కవితా రచన పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి కలెక్టర్ గారి చేతుల మీదుగా రూ 5 వేలు నగదు పురస్కారం ప్రశంసా పత్రం అందుకున్నారు.

నవ తెలంగాణ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మీరిచ్చే సందేశం? ఒక శీర్షిక ?

ఉపాధ్యాయురాలు : మహిళలు ముఖ్యంగా చదువుద్వారా విజ్ఞానవంతులైతే ప్రతిరంగంలో రాణించగలుగుతారు. సమాజంలో ప్రతిఒక్కరు బాలికల విద్యకోసం కృషిచేస్తే తద్వారా మంచి మహిళలు తయారై మంచి సమాజం నిర్మితమవుతుంది. అది దేశానికి మంచిది.

శీర్షిక...

ఒక్క మగువ... పాత్రలెన్నో
ఆ కాటుక కళ్ళు తెరిచి చూడకుంటే ఉదయముండదు ఏ వాకిలికి
ఆ గాజుల చేయి సడిచేయకపోతే
ఏ ఇంట పురుడోసుకోదు వంటగిన్నె
ఆ మువ్వల పాదం నడయాడకపోతే దీపపువెలుగుండదు ఏగూడుకి
చిన్ననాట అమ్మకు ఆసరయ్యే మూడో హస్తం
నాన్న శ్రమచుక్కను తుడిచే మమతల వస్త్రం
అన్న పరీక్షకు దీవెనలిచ్చే చెల్లెమ్మ
తమ్ముని పొరపాట్లను సరిదిద్దే అక్కమ్మ
మెట్టినింటి బాధ్యతల్లో తలమునకలైనా
పుట్టింటి కుశలాన్ని ఆలోచించే ఆడబిడ్డ
ఇల్లాలుగా ఉద్యోగినిగా ఇంటిని వత్తిని చక్కబెట్టే సవ్యసాచి
ఏకకాలంలో బిడ్డలను పెద్దలను మెప్పిస్తూ సేవచేసే
అనురాగమయి
ఒక్కమగువ ఇన్ని పాత్రల్లో ఒదిగిపోతూ రాణిస్తుందంటే...
ఆమె సృష్టికే కానుక



- పోతుల ఉమాదేవి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
16
జనగామ
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-పరకాల



పురుషులతోపాటు మహిళలు నేడు అని రంగాల్లో రాణిస్తున్నారు. ఆటంకాలను అధిగమించి విజయం దిశగా సాగుతున్నారు. తమ సత్తా చాటుతూ సమాజంలో గౌరవ మర్యాదలు పొందుతున్నారు. మహిళల పట్ల ఉండే కుటుంబ అనిచివేత, సామాజిక, ఆర్థిక ఒత్తిళ్లు, జెండర్ వివక్ష అన్నింటిని అధిగమిస్తూ మేము ఎవరికీ తీసి పోమంటూ ఉన్నత శిఖరాల వైపు దూసుకెళుతున్న తీరు ఆదర్శనీయం.అలా రాణిస్తున్న వారిలో హనుమకొండ జిల్లా పరకాల సిడిపిఓ కందుల స్వాతిది ప్రత్యేక స్థానం. అత్యంత పేద కుటుంబంలో పుట్టినస్వాతి. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివి. తల్లిదండ్రులు, సోదరుని సహకారంతో తన ఎన్నుకున్న లక్ష్యాన్ని విజయవంతంగా చేరుకున్నారు. ఆమె పడిన శ్రమ. చేసిన కృషి. పట్టుదల ఆమె మాటల్లోనే...

నవతెలంగాణ రిపోర్టర్ : నమస్తే మేడమ్....

సీడీపీవో : నమస్తే నండి.

రిపోర్టర్ : మీ కుటుంబ నేపథ్యం ?

మాది కరీంనగర్ జిల్లా హుజురాబాద్ టౌన్, తల్లిదండ్రులు కందుల కళావతి సారయ్య.. వారికి నేను మా అన్నయ్య వినోద్ కుమార్ ఇరువురం సంతానం. మా తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన వారు. మాకున్న ఒక్క ఎకరం భూమిలో వ్యవసాయం చేస్తూ మిగతా సమయాల్లో కూలీ పనులకు వెలుతూ అన్నయ్యనీ నన్ను కష్టపడిచదివించారు.ప్రస్తుతం మా బ్రదర్ సాఫ్ట్వేర్ జాబ్ చేస్తున్నారు. నేను సిడిపిఓగా మీ ముందు ఇలా.

రిపోర్టర్ : చదువు, బాల్యం ఎలా గడిచాయి...?

సీడీపీవో :బాల్యం చాలా హాపీ.పేద కుటుంబమే ఐనా అమ్మ, నాన్న మమ్మల్ని ఏలోటు లేకుండా పెంచారు. మాకు కూడ చదువు మినహా ఏ గొంతెమ్మ కోరికలు ఉండేవి కావు. చదువు విషయానికి వస్తే విద్యాభ్యాసం ఫస్ట్ క్లాస్ నుండి పదవ తరగతి వరకు కాకతీయ హైస్కూల్ హుజురాబాద్, అదే గ్రామంలో ఇంటర్ కాకతీయ జూనియర్ కళాశాలలో పూర్తి చేసాను. తరువాత హైదరాబాద్లో డిగ్రీ (బిఎస్సి..హెూం సైన్స్ అండ్ న్యూట్రిషన్) పూర్తి చేసాను.

రిపోర్టర్ : మీ మోటీవ్ ఎంటీ...?

సీడీపీవో : మాది పేద కుటుంబం. ఎలాగైనా కష్టపడి చదివి ఉద్యోగం సాధించాలన్నదే నా లక్ష్యం. నన్ను ఎప్పుడు అన్నయ్య గైడ్ చేస్తూ ఉండేవాడు. కొన్ని సందర్భాల్లో హాస్టల్లో ఇబ్బందులు పడుతూ నేను హైదరాబాదులో ఉండలేను అన్నప్పుడు అన్నయ్య నన్ను మోటివి చేసేవాడు. నీకంటూ ఒక స్థానం, గౌరవం కావాలనుకుంటే కష్టపడాల్సిందే అంటూ చెప్పేవాడు. తను చెప్పినప్పుడు నాలో ఏదో ఫీలింగ్ అలా అన్నయ్య నన్ను ఎప్పుడు ప్రోత్సహిస్తూ ముందుకు నడిపాడు. అమ్మానాన్న, అన్నయ్య నన్ను ఎప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహించి ముందుకు నడిపారు.అందుకే ఈ స్థానం దక్కింది.

రిపోర్టర్ : కుటుంబ పరంగా కానీ, వత్తిపరంగా కానీ మీకు ఏదైనా జెండర్ వివక్షత...?

సీడీపీవో : నేను కుటుంబంలో కానీ వత్తిపరంగా కానీ ఎలాంటి వివక్షత ఎదుర్కోలేదు, నా తల్లిదండ్రులు చదివే సమయంలో కావచ్చు, ఇప్పటివరకు నా పట్ల జెండర్ పరమైన ఎలాంటి ఆంక్షలు రెస్ట్రిక్షన్స్ లేకుండానే పెంచారు.నేను వత్తిలో స్థిరపడ్డాకే పెళ్లి చేసుకున్నాను.మా వారు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఉద్యోగం చేస్తున్నారు. పేరు అరుణ్ కుమార్ అత్త గారింటి వైపు నుంచి కూడా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా హాపీగా ఉన్నాను.

మహిళల అభివృద్ధి లక్ష్యంగా సెర్ఫ్ కృషి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా, మహిళలను మహారాణులుగా చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుజీవం చేస్తూ, సంఘాలకు ఆర్థిక చేయూతనిచ్చి పూర్వవైభవం తేవాలన్న లక్ష్యంతో మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించింది. జనగామ జిల్లాలో 46 గ్రామైక్యసంఘాలు, 1,28, 115 మంది సభ్యులతో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పశు ఆధారిత జీవనోపాదుల విభాగం ద్వారా 42 మంది మహిళలకు 1 కోటి 67 లక్షల రూపాయలతో పాడి పశువులను, 492 మంది మహిళలకు 51 లక్షలు వెచ్చించి పెరటి కోళ్లను, అదేవిధంగా మండలానికి ఒకటి చొప్పున ఇప్పటివరకు 8 పెరడి కోళ్ల పిల్లల పెంపక కేంద్రాలను, 34 లక్షల రూపాయల రూపాలు అందించి మహిళలకు జీవనోపాధి కల్పించారు. మొబైల్ రిటైల్ దుకాణం, చేపల ఔట్లెట్ కోసం 10 లక్షల రూపాయలతో నెలకొల్పారు. అదేవిధంగా 1 లక్ష 95 వేల రూపాయలతో మిల్క్ పార్లర్ యూనిట్ మంజూరుకి సంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపించారు. అదేవిధంగా వ్యవసాయతర జీవనోపాదుల విభాగం ద్వారా స్వయం సహాయ సంఘాల సభ్యులను వ్యాపారవేత్తలుగా తీర్చేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టి 5530 మంది సభ్యులకు 142 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయంతో వ్యాపారాలు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.అదేవిధంగా జనగామ జిల్లాలో 2024-25 వానాకాలం (ఖరీఫ్) సీజన్లో స్వయం సహాయక సంఘాల ద్వారా 99 ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించి,45,857 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని111 కోట్ల 62 లక్షలుతో కొనుగోలు చేశారు. అలాగే జిల్లాలో ప్రతినెల 77,524 మందికి 19కోట్ల24 లక్షలఆసరా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. 2023-24 సంవత్సరములో స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 37.37 కోట్ల నిధులను సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటివరకు 756 మహిళా సంఘాలకు 27.24 కోట్లను అందించారు.

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,27, 485 మంది సభ్యులతో 11,229 స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో జనగామ జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ రాష్ట్రంలోనే ముందంజలో ఉందని డిపిఎం వరలక్ష్మి తెలిపారు.

పోలీసుస్టేషన్లో మద్యం సేవించిన కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-పెద్దవంగర

పోలీస్ స్టేషన్ విశ్రాంతి గదిలో మద్యం సేవించిన ఇద్దరు కానిస్టేబుళ్ల పై సస్పెన్షన్ వేటు పడింది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ రాజారామ్, కానిస్టేబుల్ సుధాకర్ మద్యం సేవించిన ఫోటోలు గురువారం సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ విచారణ చేపట్టి, నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం లోని మరిపెడ, ఉల్లేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ అంత రాయం ఉదయం 9గంటల నుండి ఉదయం 10:30 గంటలవరకు ఉంటుందని మరిపెడ విద్యుత్ శాఖ ఏఈ పావని తెలిపారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ మరిపెడ,ఉల్లేపల్లి సబ్ స్టేషన్ లలో మరమ్మతులు చేపట్టన్నునారని తెలిపారు. సరఫరా లో అంతరాయం ఉంటుందని కావున ఆయా గ్రామాల లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

మహిళా...బ్రతుకులు మారలే...

- పెరుగుతున్న వివక్షతన
- అధికమవుతున్న దాడులు హత్యలు అత్యాచారాలు
- జయహెూ మహిళా....మగవారికి దీటుగా ఫలితాలు
- అయినా పాతుకుపోయిన వివక్షత
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం







నవతెలంగాణ-జనగామ

అన్యోన్యతకు ఆత్మీయల కలబోతకు ఆమె ఆకాన్, బెషజాలకు తావులేని మమ కారం. కష్టసుకాలకు ఒకేరకంగా స్పందించే స్థితి ప్రజ్ఞత స్త్రీమూర్తికే సొంతమైన ఆభరణాలు. తల్లిగా, చెల్లిగా, సహధర్మచారిగా మగువ పోషించే ప్రతి పాత్ర అనిర్వచనీయం ఆదునీక ప్రపంచంలోను నేనేమీ తీసిపోలేదు అన్నట్లుగా అన్ని రంగాలలో దూసుకుపోతున్నారు. ఒకవైపు కుటుంబ భాద్యతలు నిర్వహిస్తూనే మరోవైపూ ఉద్యోగం చేసే మహిళలే అనుకుంటే అంతరించి పోతున్న కళలలో, ఆటలు, పాటలతో భిన్నరంగాలను సృజిస్తున్నారు. మహిళలాదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

మహిళల హక్కుల కోసం స్త్రీలంతా ఏకమై వందెళ్ల క్రితం జరగిన పోరాటం సాక్షిగా నేడు మహిళా దినోత్సవాన్ని నిర్వహిచుకుంటున్నాం. ఆనాటి మహిళలు రగిల్చిన స్ఫూర్తి ఎందరో మహిళల్లో దైర్యాన్ని నింపింది.వందేళ్ల క్రితమే మహిళలు అనుకున్నది సాదించుకున్నారు. నేటి స్త్రీ విద్యా ఉద్యోగ. పరిశోదన ఒటేమిటి అన్ని రంగాలలో మందు వరుసలో ఉన్నారు. అన్నింటిలో సత్తా చాటి తమ అవునిత్యాని నిలుపుకుంటుంది. అయినాసమాజంలో సమాన గౌరవాన్ని, గుర్తింపును పొందలేక పోతున్నారు. పూర్వకాలంలో స్త్రీలు వంటగదికే పరిమితం అయ్యేవారు. బాల్యవివాహాలు, సతీసహగమనం వంటి ఆచారాలతో మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. రాజారాంమోహన్ రాయ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, విరేశలింఘం పంతులు తిదతరు మహానీయులు స్త్రీ అభ్యునతికి పాల్పడ్డారు. అంతేందుకు మొన్నటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచిత ఉద్యమాన్ని చూపించిన మల్లు స్వరాజ్యం ఇప్పటి తరానికి ఆదర్శప్రాయమే. అంతరిక్షం వరకు దూసుకపోయి తమ జీవితాన్ని జాతికి అంకితం చేసిన కల్పనచావ్లా, ఏ మూలలో చూసిన ఇలా ఏందరో మహిళలు తమ ఔనాత్యాన్ని చాటుతున్నారు. కానీ స్త్రీలు ఇంచ అభివృద్ది ప్రగతి సాదించినప్పటికిని వారికి గౌరవం, ప్రత్యేక గుర్తింపు శూన్యం. ఇది ఇలా ఉంటే సమాజంలో రోజురోజుకుమహిళల పట్ల అన్యాయాలు, అక్రమాలు, ఆసిసడ్ దాడులు, అత్యాచారాలు, గృహహింస, కట్న పిచాచి, భ్రూణ హత్యల పేరిటా వారికి అభద్రత ఎదురవుతూనే ఉంది. విచిత్రం ఏమిటంటే రాజకీయాలలో, వ్యాపార రంగాలలో, ఇంటాబయిటా ఆమే శక్తిశామర్ధ్యాలు గుర్తించినట్లుగానే ఉంటుంది. నిజానికి స్త్రీని తనకు అనువుగా వినియోగించుకోవడం తప్ప ఆమెకు సమాన హెూదా ఇవ్వడం కాదు.

ఇన్ని ఇబ్బందుల్లో స్త్రీ తను సమాజంలో వ్యక్తిగా నిలబడటానకి చేస్తున్న ప్రయత్నాలన్ని బూడిదిలో పోసిన పన్నీరుగా అవుతుంది. సాంస్కృతి, సాంప్రదాయాల పేరిట మహిళను చట్రల్లో పట్టి బందిస్తున్నారు. నిజానికి మహిళలకు పురుషాదిఖ్య సమాజంలో రోజురోజుకు నమ్మకాలు పోతున్నాయి.

చారిత్రక నేపద్యం

మహిళా దినోత్సవానికి రోమాంచితమూ, ఉత్తేజబారితమూ అయిన నేపద్యం ఉంది 1857లో అమెరికాలోని న్యూయార్క్లో వస్త్ర పరిశ్రమల్లో పనిచేసి మహిళలు పని గంటల కుదింపు, యాజమాన్యం వేదింపులకు స్వస్తి కనీసవేతనం అమలు ఒటు హక్కు కొరకు ఉద్యమించారు. మార్చి8న ర్యాలి నిర్వహిస్తుండగా పోలిసులు జరిపిన కాల్పుల్లో 16-20 ఏళ్ళ మద్య గల వయస్సు గల 140 మంది యువతులు ప్రాణాలు కోల్పోయారు. తర్వాత కాలంలో క్లారా జట్కిన్, రోజాలగ్జెంబర్గ్, అలెగ్జాండర్ కొల్లాంతాయ్, కృపస్కయం వంటి సామాజిక వెత్తలు ప్రపంచ స్థాయిలో సదస్సును ఏర్పాటు చేసి మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో జరుపుకోవాలని ప్రతిపాదించారు. కాగా ఇప్పటి మహిళా కార్మికులు తమ కనీస హక్కులు కోసం పోరాడాల్సిన అగత్యం తప్పడం లేదు. ఆ క్రమంలో వారుయ ప్రభుత్వాల అనచివేతను చరిచుస్తున్నారు.

మహిళలపై దాడులు ...

సమాజంలో రోజురోజుకు మహిళలపై దీడులు పెరుగుతున్నాయి. ప్రేమపేరిట మోసాలు, ఆసిడ్ దాడులు, వరకట్న వేదింపులు, ఉరితాళ్ల, అత్యలు, బలవంతపుచావులు అదికమవుతున్నాయి. మహిళ రోడ్డెక్కితె చాలు వెకిలి చేష్టలతో ఇబ్బందులకు గురిచేస్తారు. పిచ్చికుక్కలాగా వెంటపడి వేటాడి పాచవికంగా చేర్చి చంపుతున్నారు.

ప్రభుత్వ అణిచివేత ....

చట్టపరమైన హక్కులు, ఎన్నికల హమీల అమలు కోసం మహిళలు ఉద్యమాల బాట పడుతుంటే ప్రభుత్వం దాడులకు దిగుతుంది. అంగన్వాడీలు, ఆశావర్కర్లు, మద్యాహ్న బోజన పథకం నిర్వహించే కార్మికులు, రెండవ ఎఎన్ఎంలు ఒకరేమిటి అనేక మంది వివిద రంగాలలో పనిచేస్తున మహిళా కార్మికులు తమ హక్కులకోసం రోడ్డునెక్కి పోరాటాలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం పోలీసులను పెటించి లాఠీలతో కొట్టిస్తుంది.తెలంగాణ ప్రభుత్వ పాలనలో అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళలు ఆశా వర్కర్లు తమ హక్కుల కోసం ఆందోళన చేస్తుంటే పోలిసులు లాఠీలతో విరుచుపడ్డారు. దురుచుగా ప్రవర్తిస్తూ చితకబాదిస్తున్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సమామ పనికి సమాన వేతనం అనే స్ఫూర్తితో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ప్రారంభమయింది. కానీ నేటికి ఆవిదానం చాలా రంగాలలో అమలు కావడం లేదు. భవన నిర్మాణ వ్యసాయ రంగంతో పాటు వలు సంస్థలలోను వివక్షత కొనసాగుతుంది. పురుషులతో సమానంగా స్త్రీలు పనిచేసినా వేతనాలు మాత్రం అసమానంగా ఉంటాయి. లింగ వివిక్షత ఇంకా కొనసాగుతునే ఉంది. పేద ప్రజలకు ఏచ్చే దిన్ ఆయేగా అంటూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ద్వంద వైఖరి ప్రదర్శిస్తుంది. కులం, మతం, దైవత్వం పేరుతో మహిళలను ఇంటికే పరిమితం చేసేంన్రదకు ప్రయత్నిస్తోంది.

చట్టసభల్లో రిజర్వేషన్లతోనే మహిళా సాధికారత....

చట్టసభల్లో రిజర్వేషన్ల అమలుతోనే మహిళా సాదికారత సాద్యమవుతుతందని ఎక్కువ శాతం మంది మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అప్పుడే తమకు సమన్యాయం సాద్యమవుతుంది, చట్టాలు సక్రమంగా అమలు అవుతాయనే ఆశతో మహిళలు ఉన్నారు. చట్టాలు చేసే స్థానంలో దాడులకు పాల్పడే పురుషులు ఉండి స్త్రీలకు సమాన చోటు దక్కనంత వరకు సమాజంలో తమకు న్యాయం జరుగుతుందనే ఆశ తమకు లేదని బలంగా నమ్ముతున్నారు. అఘత్యాలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న మృగలను కఠినంగా శిక్షించాలంటే మహిళలు రాజ్యాధికారంలో సగబాగం అయితే తప్ప సమానత సాద్యం కాదంటున్నారు.

మహిళా అభల కాదు సభల : ఫ్లోరెన్సీ, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిని, జనగామ

మహిళా అభల కాదు సభల. గతంతో పోలిస్తె ఈ తరం మహిళలు అన్నిరంగాల్లోనూ దూసుకపోతున్నారు.పురుషులపైన ఆధారపడకుండా స్వయంశక్తిని సాధించుకొవాలి. ఎవరికోసమో ఎదిరిచూడకుండా తమ కుటుంబ సంబందమైన అవసరాల తీర్చుకోవటానికి కృషిచేయాలి. వ్యసాయ రంగం నుండి మొదలు కోని అంతరిక్షం వరకు మహిళలు సాదించిన ఘనత అమోఘం. ఎందులోను తీసి పడేయడానికి వీలు లేకుండా మహిళలు ప్రతి పనిని ఓర్పుతో, విజయవంతంగా పూర్తి చేస్తారు. మహిళలపై వివక్షత పోవల్సిన అవసరం ఉంది. రాబోయే తరంకు మహిళలు ఆదర్శంగా ఉంటారు.

అన్ని రంగాలలో మహిళలు ప్రధానం : డి.రమాదేవి, ఐసీడీసీ జనగామ జిల్లా



మహిళలు అన్ని రంగాలలో ప్రదాన పాత్ర పోషిస్తారు. ఒక రంగంలో కాదు అన్ని రంగాలో ఓర్పుతో, నిజాయితీగా, నిబద్దతతో పనిచేసి విజయం సాదిస్తారు. ప్రతి విజయం వెనుకాల తప్పకుండా స్త్రీ మూర్తి ఉంటుంది. చట్టాలు కొంత వరకు రక్షణ కల్పించినా, వారి వారి వ్యక్తిగత ప్రజ్ఞతో సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెలుతున్నారు.. పురుషాదిఖ్యత సమాజంలో మహిళలు జాగ్రత్తగా ఉంటూ పట్టుదలతో ముందుకు వెల్లాలి.

స్త్రీకి సమాన ప్రాతినిధ్యం అవసరం : పోకల జమున, జనగామ మున్సిపల్ మాజీ చైర్పర్సన్



స్త్రీలకు అన్ని రంగాలలో ప్రాతినిథ్యం అవసరం. విద్యా, ఉద్యోగాల, ఆర్దిగ రంగాలతో పాటుగా రాజకీయ రంగాలలోకుడ మహిళలు రావాలి. చట్టా సభల్లో మహిళలకు సమాన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది. అదైర్యం చేందకుండా ముందుకు వెల్లి విజయలాను సాదించాలి. ముందుగా స్త్రీ తమ తోటి స్రీలను గౌరవించడం నేర్చుకోవాలి.

సక్రమంగా అమలుకానీ కార్మిక చట్టాలు : ఇర్రి అహాల్య, ఆద్వా జిల్లా కార్యదర్శి



ప్రభుత్వ విధానాల కారణంగా ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. సమస్యల నుంచి బయట పడెందుకు మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ పోషనకోసం చిన్నపాటి ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాక వారు బిక్కు బిక్కు మని పనిచేయాల్సి వస్తుంది. ఇప్పటికైనా స్త్రీలకు ఈ దుస్థితి తోలగించాలి. మహిళల హక్కుల దినంగా పాటించాలి. ఆనాటి హక్కుల పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోని నేడు సమాజంలో స్త్రీకి జరుగుతున్న అన్యాయాలు, అసమానతలపై పై ఉద్యమించాల్సిన అవసరంఉంది. మహిళా దినోత్సవం అంటే సంబరాలు చేసుకోవడం కాదు, మహిళా హక్కుల కోసం పోరాడి సాదించుకున్న రోజు కాబట్టి దీనిని హక్కుల దినంగా పాటించాలి. కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని ప్రోత్సహిస్తూ మహీళలను అభివృద్దిలో వెనుకకు నెట్టివేస్తుంది. ఈ విషప్రచారానికి వ్యతిరేకంగా మహిళలు ఐఖ్యమై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనాఉంది.మహిళా సాధికారత సాదించాల్సిన అవసరం ఉంది. సమాజంలో యువతులు, మహిళల వేదింపులు ఎక్కువయ్యాయి, ఆదునిక యుగంలో మహిళలకు రక్షణ మృగం అయింది.



ఆర్థిక రంగాల్లో రాణిస్తున్న అతివలు

స్వయం ఉపాధి కల్పనలో ఆదర్శం - చైతన్యానికి మహిళలు మరో స్ఫూర్తి







నవతెలంగాణ-పాలకుర్తి

స్వయం ఉపాధి కోసం మహిళలు కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఆర్థిక రంగాలలో అతివలు రాణిస్తున్నారు. మారుతున్న పోటీ ప్రపంచంలో నూతన ఒరవడిని సష్టించేందుకు మహిళలు నూతన పద్ధతిని అవలంబిస్తున్నారు. కంప్యూటర్ ఎంబ్రాయిడర్ తో పాటు మగ్గం, సోలార్ లైట్ల ఏర్పాటు, ఎరువుల అమ్మకాలు, క్యాంటీన్సు, చేతి వత్తుల పనులపై మహిళలు ప్రత్యేక దష్టి పెట్టడంతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. కంప్యూటర్ ఎంబ్రాయిడరీ కేంద్రాలను ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కల్పనతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. స్వయం ఉపాధి రంగాల్లో చైతన్యానికి మహిళలు మరో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మండల సమైక్య గ్రామైక్య సంఘాల సహకారంతో ప్రభుత్వ ప్రోత్సాహంతో విద్యుత్ ఉత్పత్తికి సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు, మహిళల ఆర్థిక స్వావలంబనకు క్యాంటీన్ల ఏర్పాటు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఏర్పాటు, మగ్గం ఏర్పాటు, రైతుల అవసరాలకు ఎరువుల విక్రయాలకు ఎరువుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంలో మహిళలు తమకు తామే సాటిగా నిలుస్తున్నారు. స్వయం ఉపాధి రంగాల్లో ప్రతిభను కనబరుస్తున్న మహిళలు మహారాణులుగా సమాజానికే ఆదర్శంగా ఉన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ కేంద్రాలతో పాటు మగ్గం కేంద్రాలను నిర్వహించడం మహిళా సమాజానికి ఆదర్శం.

మహిళల అభ్యున్నతికి చేయూత : పిట్టల నరేందర్, ఏపీఎం



మహిళల అభ్యున్నతికి చేయూతనందించేందుకు చర్యలు చేపట్టాం. మహిళలను ఆర్థికంగా అభివద్ధి చేసేందుకు సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు, ఎంబ్రాయిడింగ్ ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం,క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నాం. ఎరువులదుకాణాల నిర్వహణకుప్రత్యేకదృష్టి పెట్టాం.

కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ తో మహిళలకు ఉపాధి : ఎంబ్రాయిడింగ్ నిర్వాహకురాలు వంగ దివ్య



కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ నిర్వహణతో ఆరుగురి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ప్రభుత్వ ప్రో త్సాహం లేకుండానే నూతన టెక్నాలజీతో విలువైన యంత్ర పరికరాలతో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాం. ఆసక్తి గల మహిళలకు ప్రభుత్వం ప్రోత్సాహకా లను అందించాలి. స్వయంఉపాధిలో మహిళలను భాగస్వా ములను చేయాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానాలు కాకుండా స్వయం ఉపాధికల్పనపై దృష్టిపెట్టాలి. మహిళల అభ్యున్నతికి కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆర్థిక అభివద్ధికి తోడ్పాటు అందించాలి.

కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి : మామిండ్ల శిరీష



మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గత ప్రభుత్వం ఉచిత కుట్టు శిక్షణ ఏర్పాటు చేసి కుట్టుమిషన్లను అందజేసింది. కుట్టు శిక్షణ పొందిన మహిళలను గుర్తించి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలి. పాఠశాలలకు అందించే దుస్తులకు ఒక్కో జతకు వంద రూపాయలు ఇవ్వాలి. చదువుకొని ఉన్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయ పనులకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఉచిత శిక్షణ కోసం ప్రోత్సహించిన ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక దష్టి పెట్టినప్పుడే మహిళల ఆర్థిక అభివద్ధికి స్ఫూర్తినిస్తుంది.

మహిళా శక్తితో సాధికారతవైపు అడుగులు

నవతెలంగాణ-ధర్మసాగర్

నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అని రంగాలలో దూసుకుపోతున్నారు. ఉద్యోగాలు చేయడం గొప్పగా భావిస్తున్న సమయంలో మహిళా సంఘాల సభ్యులే వారే యజమానులుగా మారి, పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారు. మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ... పురుషులకు దీటుగా అన్ని రంగాలలో రాణిస్తూనే మహిళ లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళా శక్తి పథకాలతో ప్రభుత్వ ప్రోత్సాహంతో మరింత మెరుగైన ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారు. కుటీర పరిశ్రమల నుంచి వ్యవసాయ పాడి ఆధునిక, సాంకేతిక ఉపాధి వైపు మల్లుతున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు కేవలం పొదుపు చేసుకోవడం రుణాలు తీసుకోవడంతోనే సరి పెట్టుకోకుండా తన కాళ్ళపై తాను నిలబడేందుకు ఉపాధిబాటలు వేసుకునే అందుకు ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ద్వారా మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి అవకాశాలను కల్పిస్తుంది.

సంక్షేమ పథకాల్లో ప్రథమస్థానం : అనిత, ఏపిఎం



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం సుభిక్షంగా ఉండడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని, అందులో ముఖ్యంగా మహిళ పెద్దపీట వేయడం జరిగిం దని, సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రథమ స్థానం ఇచ్చా రని, ఆడపిల్ల పుడితే నే కుటుంబానికి భారం అని తలంచే, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సాధికారత సాధించుకోవడం కోసం కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ వంటి పథకాలతో మహిళలను ఆదుకోవడం చాలా సం తోషకరంగా ఉందని, రైతు బీమా, ఎరువులు, సబ్సిడీ రుణాలను అందించడం కూడా నా అదృష్టంగా భావిస్తూ ఉన్నాను.మహిళలు పురుషుల కంటే చాలా మేధా శక్తి గలవారు. వారి శక్తి వారికి తెలియదు.

వారు చేసే ప్రతి పనిలో తమదైన శైలిలో ప్రయత్నించి చూస్తే సాధించలేనిది ఏదీ ఉండదని ,లక్ష్యం సాధన లో ఎన్నుకొనే లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని వాటిని సాధించడానికి విధివిధానాలను బాయపడకుండా, ముందుకు సాగినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటారు. అందరూ కలెక్టర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు, కావాలని అనుకుంటారు. అది బాల్యం వరకే కానీ నేడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ప్రకారం మహిళలు చదువుకుంటే కుటుంబం బాగుంటుంది.స్వశక్తితో ముందుకు సాగితేనే అన్ని రంగాల్లో ముందుంటారు.

మహిళలు సాధించలేనిది ఏదీ లేదు : కవిత, సీసీ



మహిళలు పట్టుదలతో ఉంటే, సాధించలేనిది ఏదీ లేదని సీసీ కవిత అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఉద్దేశించి వారు మాట్లాడారు. మహిళా తల్లిగా లాలిస్తుంది,చెల్లిగా తోడుంటూ, భార్యగా బాగోగులను చూసుకుంటూ, భర్తకు పని చేస్తుంది. అన్ని తానే అయి కుటుంబ భారాన్ని మోస్తూ, సర్వస్వాన్ని త్యాగం చేస్తూ, జీవన గమనాన్ని మహిళా సాగిస్తూ ఉంటుందని అన్నారు. ఇదంతా మహిళలు అన్ని రంగాలలో రాణించాలంటే పట్టు దలతో ముందుకు సాగినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. ఇం తటి అవకాశాలను కల్పించిన నా భర్తకు నా కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా రు ణపడి ఉంటానని తెలియజేశారు. మహిళలు ఇతరులను గౌ రవిస్తూ గౌరవింపబడాలి,మహిళలు తన కుటుంబ భారాన్ని మోసే భర్తకు కిరీ టం గానూ ఇతరులకు సుమాతకగా నిలిచి జీవితం సాగించినప్పుడే మహిళ సాధి కారత సాధ్యమవుతుందని అది కేవలం ఒక మహిళకు మాత్రమే సాధ్యమన్నారు.

నవ సమాజ నిర్మాణంలో మహిళలే కీలకం : పోట్ల సునీత మండల సమైక్య అధ్యక్షురాలు



నేటి సమాజంలో నవీన పోకడాల వల్ల యువత పెడదారి పట్టకుండా మహిళల పాత్ర ప్రముఖునైందని అ న్నారు. కుటుంబం బాగుండాలంటే ఇంటి యజమాను రా లు మహిళ బాగుండాలి. మహిళా చదువుకున్నప్పుడే అన్ని రంగాల్లో అన్నివిషయాలలో ముందుండి రాణించగలుగు తున్నారు. తన ధృఢంగా లేనప్పుడు బలహీనురాలుగా బలపడమే కాకుండా ఆర్థికంగా సామాజికంగా న్యాయపరంగా అనేక ఇబ్బందులు ఇరుకు ఇబ్బందులు ఇక్కట్లు ఎదుర్కోవాల్సివస్తది. ఇలాంటి సంఘటనలు తావు లేకుండా మహి ళలందరూ ధైర్యంతో తను ఉన్నతంగా ఆలోచించి ముందుకు సాగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు.

సైబర్ నేరాలపై అవగాహ కలిగి ఉండాలి : కుడికాల రమాదేవి, సిసి



మహిళలు నేటి సమాజంలో సాంకేతిక ప్రమాణాలపై అవగాహన కలిగి ఉండాలని సిసి కుడికాల రమాదేవి అన్నారు. ఈ రోజుల్లో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో వాటిపైన మహిళలు దృష్టి సారించి, ఏది కరెక్ట్ ఏది? కరెక్ట్ కాదు అనేది నిర్ధారించుకునే సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఎంతో పరిజ్ఞానం ఎన్నఎంతో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఈ సైబర్ నేరాల్లలో చిక్కుకోవడం మనం చూస్తూ ఉన్నాం. ఇందుకు మహిళా గ్రూపు సంఘాలు అక్షరాస్యత కలిగి ఉండాలనేది కొన్ని సంవత్సరాల నుండి 100శాతం అక్షరాస్యతను కలిగి ఉన్నప్పుడే మహిళ సాధికారత సాధ్యపడుతుందని అన్నారు.